


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com
సంపుటి 10 | సంచిక 272
మంగళవారం | 1 ఆగస్టు 2017 | హైదరాబాద్
| పేజీలు 12+8 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, శుక్ల, తిథి : నవమి ఉ. 12.39 నక్షత్రం : విశాఖ మ. 2.06, వర్జ్యం సా. 6.30 నుంచి 8.16 వరకు
రాహుకాలం: మ. 3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.17 నుంచి 9.08 వరకు తిరిగి రా. 11.00 నుంచి 11.45 వరకు సూర్యోదయం: ఉ. 5.59 గం; సూర్యాస్తమయం: సా. 6.46 గం.



అక్టోబరు నుంచి రంగంలోకి

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నానని ప్రకటించిన పవన్ కల్యాణ్

- రాజకీయ లబ్ధికోసం పని చేస్తే మేలు జరగదు
- కిడ్నీ సమస్య అంతమే ప్రధాన లక్ష్యం
- చంద్రబాబుతో చర్చించాను
- పాదయాత్ర చేసేందుకు నేను సిద్ధమే
- జనసేన అధ్యక్షుడు పవ న్‌కళ్యాణ్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : దశాబ్దాలుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో ఉన్న కిడ్నీ సమస్యను మీడియా ముందుకు తీసుకొచ్చిందని, తన బాధ్యతగా అక్కడ పర్యటించి బాధితుల ఆవేదనను ప్రపంచానికి తెలియజెప్పానని జనసేన అధినేత, ప్రముఖ సినీనటుడు పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ పార్టీ అధికారికంగా నిర్వహించిన తొలి మీడియా సమావేశం ఇదేనన్నారు. అక్టోబర్ మాసం తరువాత నుంచి తాను ప్రత్యేక రాజకీయాలపై దృష్టి సారిస్తారని ప్రకటించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియ్జేయ్యగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే ఈ భేటీలో ఎక్కువ సేపు ఉద్దానం సమస్యపైనే మాట్లాడినట్టు చెప్పారు. మనుషులు ప్రాణాలు మిగతా 6లో



పాదయాత్రకు సిద్ధమే

- అభిమానులు సహకరించాలి
- దుర్వినియోగం కారాదన్నదే కోరిక
- అభిమానులతో పవన్ కల్యాణ్

వివరాలు లోపలి పేజీల్లో

వెంకయ్యకు మద్దతు ఇవ్వం



- తేల్చి చెప్పిన జనతాదళ్ (యు)
- బీజేపీకి షాకిచ్చిన నితీష్
- ముందే నిర్ణయించుకున్నామని వెల్లడి

నేను బీజేపీ అధ్యక్షుడినే



- కేంద్ర మంత్రి ఆలోచన లేదు
- పార్లమెంటుకు వచ్చినా పార్టీకి జాతీయ అధ్యక్షుడినే: అమిత్ షా

ఇదా బంగారు తెలంగాణ?

- గుండె తరుక్కుపోతోంది
- నేను ఊహించిన తెలంగాణ ఇది కాదు
- దళితులు, ఆదివాసులపై అఘాయిత్యాలు
- నేరేళ్ల ఘటనపై న్యాయ విచారణ జరిపించాలి
- బాధితులకు ఆర్థిక సహాయం
- లోక్‌సభ, రాజ్యసభలో నేరేళ్ల అంశాన్ని లేవనెత్తుతాం
- ఇలా ఉంటుందని భావిస్తే తెలంగాణ వచ్చేది కాదు
- కేసీఆర్ పాలన అరాచకంగా సాగుతోంది
- పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమార్

రాజన్న సిరిసిల్ల జిల్లా నేరేళ్ల ఘటన బాధితులను పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమారి సోమ వారం పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బాధితులపై పోలీసుల చర్యలు అత్యంత హేయమైనవని, దళితులను, పేదవారిని కాపాడాల్సిన పోలీసులే వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం విచారకరమన్నారు. వారి పరిస్థితిని చూస్తుంటే గుండె తరుక్కుపో తుందని ఆవేదన వ్యక్తం చేశారు.





సూర్యప్రధానప్రతినిధి– కరీంనగర్: ఉజ్వల భవిష్య త్తుతో ప్రగతిని చూస్తామనుకున్న తెలంగాణలో జైలులో బాధితులను చూడాల్సి వచ్చిందని, మేము ఊహించిన తెలంగాణ ఇది కాదని గద్గద స్వరంతో అన్నారు. బడుగు, బలహీన వర్గాలకోసం ప్రభుత్వం పని చేస్తుందని కలలు కన్నామని, మునుపెన్నడు లేని విధంగా దళితులపై, ఆదివాసీలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం, ఉన్నత చదువులు అందిస్తారనుకుంటే జైలుకు మిగతా 6లో

ఆదాయపు పన్ను చెల్లింపు గడువు పొడిగింపు

ఆఖరు తేదీ ఆగస్ట్ 5

- జూలై 31 నుంచి ఐదు రోజుల పొడిగింపు
- ఆధార్ అనుసంధానం నిబంధనతో సర్వర్లు క్రాష్
- తేదీని సవరించిన ఐటీ శాఖ



5లో

గ్యాస్ బండ భారం

నెలకు రూ.4 పెరగనున్న ధర



- వీలైనంత త్వరగా సబ్సిడీ భారాన్ని తగ్గించుకోవాలని చూస్తున్న కేంద్రం
- గత నెల వరకూ రూ. 2 చొప్పున పెరిగిన వంటగ్యాస్ ధర

5లో

ఎస్‌బీఐ దుర్వార్త

పొదుపు ఖాతాలపై వడ్డీ తగ్గింపు

- అర శాతం వడ్డీని తగ్గిస్తున్నట్టు ప్రకటించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- 90 శాతానికి పైగా కస్టమర్లపై భారం
- రూ. కోటికిపైగా పొదుపు చేస్తే 4 శాతం వడ్డీ



5లో

ఉత్తరాఖండ్‌లో డ్రాగన్ సైన్యం

- మళ్లీ హద్దులు దాటిన చైనా సైన్యం
- ఈ దఫా ఉత్తరాఖండ్‌లోకి చొరబాటు
- సమర్థవంతంగా తిప్పికొట్టిన భారత సైన్యం
- గతంలోనూ ఇదే తీరు
- భారీగా మోహరించిన ఇరు పక్షాలు

11లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

రేవంత్‌ను పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

టీడీపీ నేతల ఆరెస్టు - ఉద్రిక్తత



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రం నుంచి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలను తరిమికొట్టాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ తెలుగుదేశంపార్టీ నిర్వహించ తలపెట్టిన పాతయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి అబ్కారి భవన్‌ను మిగతా 6లో

మూడేళ్లలో గిరిజన రోడ్లు

ఎస్టీ ఆవాస ప్రాంతాలకు మూడేళ్లలో రోడ్లు

- ఈ ఏడాది నుంచే శ్రీకారం
- ఏడాది రూ. 250 కోట్లతో
- 432 గిరిజన ఆవాసాలకు రహదారులు
- ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని గిరిజన ఆవాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూపొందించిన మూడేళ్ల ప్రణాళికను ఈ ఏడాది నుంచే పకడ్బందీగా అమలు చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో.. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సీఎం స్పందించారు. ఈ మేరకు సీఎంవో ప్రత్యేక



కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఇతర అధికారులతో సీఎం మాట్లాడారు. ఉట్నూరు ప్రాంతంలోని గంగచింత–సోనాపూర్ రహదారిని వెంటనే నిర్మించాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మొదటి ఏడాది నిర్మించ తలపెట్టిన రహదారుల జాబితాలో దీనిని చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు. మిగతా ఎస్టీ ఆవాస ప్రాంతాల రోడ్ల విషయంలో కూడా పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు నిర్దేశించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, కమిషనర్ లక్ష్మణ్ లతో సీఎంవో ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి సమావేశం అయ్యారు. మొత్తం రాష్ట్రంలోని 1200 ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించే ప్రణాళికపై చర్చించారు. మొదటి ఏడాది 250 కోట్ల రూపాయలతో 432 ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. సుమారు 89 లక్షల రూపాయల వ్యయం అయ్యే గంగచింత– సోనాపూర్ రహదారిని మొదటి విడతలోనే నిర్మించనున్నారు.

అంతే ఇంతే!



అలా ఉంటే ఆల్‌రెడీ మన పార్టీకీ అంబాసడర్‌గా వున్నట్టేనా సార్!

సబబేనా సబర్వాల్?



- చిత్ర పరిశ్రమ వర్గాల వ్యాఖ్యలపై దుమారం
- సినీ పండితుల సీరియస్
- క్రమశిక్షణ శాఖలోనూ కలతలు
- పోలీస్ శాఖలో నార్త్, సౌత్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం
- ఏకంగా డిజి స్థాయిలో వర్గ విభేదాలు
- ఐక్యతకు ఆమడదూరంలో పోలీసు శాఖ





(హైదరాబాద్, న్యూస్‌నెట్‌వర్క్) : ఒకరిని వేలు పెట్టి చూపిస్తే మూడు వేళ్లు మనవైపే చూపిస్తాయి. ఐక్యతకు ఆమడ దూరంలో ఉన్న పోలీస్‌శాఖ అధికారులు ఇతరులను విమర్శించడం సబబుకాదు. దీర్ఘకాలంగా వర్గపోరుతో పోలీసుశాఖ సతమతమమౌతున్న విషయం తెలియంది కాదు. ఏకంగా డిజి స్థాయి అధికారులు బహిరంగంగా విమర్శలు చేసుకున్న సందర్భాలు అనేకం. అంతటితో ఆగక కోర్టులకెక్కి, పత్రికలకెక్కి కత్తులు నూరుకున్న విషయం విదితమే. అలాంటి పోలీసు శాఖకు చెందిన అకున్ సబర్వాల్ చిత్రపరిశ్రమలో రెండు వర్గాలున్నాయని, వాటి మధ్య వర్గవిభేదాలున్నాయని సెలవివ్వడం గురువింద..నీతిని గుర్తుచేస్తోంది

ఫ్రెండ్లీ పోలీస్ కేవలం మాటలకే పరిమితమా. ఫ్రెండ్లీ పోలీస్ పోలీసుశాఖకు వర్తించదా? అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలనే పోలీసుల అధికారుల మధ్యే వర్గ విభేదాలుండటం విచారకరం. చిత్ర పరిశ్రమకు సంబంధించి అకున్ అసందర్భ వ్యాఖ్యలు చేయడంపై సినీ వర్గాలు భగ్గుమంటున్నాయి. సినిమా రంగాన్ని తలదన్నే విధంగా పోలీసు శాఖలోనూ వర్గ విబేదాలున్నాయంటూ సినీ ప్రముఖులు మండిపడుతున్నారు. పోలీస్ శాఖలో గత 20 సంవత్సరాలుగా వర్గపోరుతో పాటు ఆధిపత్య పోరు సాగుతూనే ఉంది. పోలీస్ శాఖలో ఉన్నంత మిగతా 6లో

తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు పెడతాం : మంత్రి తలసాని

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నేతలు ఎస్సీలు, బీసీల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. దళితుల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. గత పాలకుల 60 ఏళ్ల పాలన, మా మూడేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రి సవాల్ విసిరారు. కాంగ్రెస్‌వి చిల్లర, అవకాశవాద రాజకీయాలు అని ధ్వజమెత్తారు. బీసీ నేత పీసీసీ అధ్యక్షుడు అయితే వెంటనే దించారని ఈ సందర్భంగా తలసాని గుర్తు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్కను పక్కకు పెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాజకీయాలు ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని, తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. కోదండరాం నిన్న గజ్వేల్‌కు వెళ్లారు.. తాము ఆపలేదని తలసాని గుర్తు చేశారు. ఇది ప్రజాస్వామ్యం.. ఎవరైనా ఎక్కడికైనా వెళ్లొచ్చున్నారు.



ఉప ఎన్నికల్లో మద్దతు ఎవరికో

- నంద్యాల ఉప ఎన్నికపై రెండు రోజుల్లో ప్రకటన అన్న పవన్
- వైసీపీ, టీడీపీ నేతల్లో పెరుగుతున్న టెన్షన్
- ప్రతిపక్షానికి దీటుగా ముందుకెళ్లాలన్న చంద్రబాబు
- వ్యూహ ప్రతివ్యూహాల్లో నిమగ్నమైన వైసీపీ నేతలు





అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికలపై జనసేన అధినేత పవన్ ఎట్టకేలకు స్పందించారు. నంద్యాలలో ప్రత్యేక పరిస్థితుల్లో ఉప ఎన్నిక జరుగుతోందని, ఈ ఎన్నికల్లో ఎవరికి మద్దతివ్వాలనే దానిపై మరో రెండు రోజుల్లో ప్రకటిస్తానని పవన్ చెప్పారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై సీఎం చంద్రబాబుతో చర్చించేందుకు సోమవారం సచివాలయానికి వచ్చిన పవన్ అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా సమస్యలతో పాటు, రాజకీయ అంశాలపైనా ప్రసంగించారు. రాష్ట్రంలో ఏ పార్టీ బలం ఆ పార్టీకి ఉందన్న పవన్ ఎవరి తోడ్పాటుతోనో ప్రభుత్వాలు ఏర్పడుతాయని తాను అనుకోనన్నారు. ఎవరి బలం ఏంటో ప్రజలు నిర్ణయిస్తారని చెప్పారు. ఇదే సమయంలో నేతల ఫిరాయింపులపై ప్రశ్నించగా స్పందించిన పవన్ ఫిరాయింపులు అన్ని పార్టీల్లోనూ జరుగుతున్నాయని, దొరికితేనే దొంగలని, దొరకకపోతే దొరలని వ్యాఖ్యానించారు. నంద్యాల ఎమ్మెల్యేగా ఉన్న టీడీపీ నేత భూమా నాగిరెడ్డి హఠాన్మరణంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. దీంతో ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ తరపున శిల్పా మోహన్ రెడ్డి పోటీకి దిగగా, అధికార పార్టీ తరపున భూమా నాగిరెడ్డి సోదరుడి కుమారుడు భూమా బ్రహ్మానంద రెడ్డి బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఇరు పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో పవన్ యనంద్యాల ఎన్నికలపై స్పందించడం ఇరు పార్టీల్లోనే కాక, రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. కాగా, నంద్యాల ఉప ఎన్నికల్లో పవన్ అధికార టీడీపీకే మద్దతు ఇస్తారని అధికారం పక్షం గట్టిగా విశ్వసిస్తోంది. మరి పవన్ మద్దతు ఎవరికి ఉంటుందనే దానిపై మరో రెండు రోజుల్లో క్లారిటీ రానుంది.

ప్రతిపక్ష వైసీపీ వ్యూహాలు బెడిసికొట్టాయా...

నంద్యాల పట్టణంలో రోడ్ల విస్తరణ అంశంపై శిల్పా మోహన్‌రెడ్డి ఎందుకు సైలెంట్ అయ్యారు? నంద్యాలలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అధికార, ప్రతిపక్షాలపై మండిపడటానికి కారణం ఏంటి? బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పోరాటం వల్ల ఉపఎన్నికల్లో ఏ పార్టీపై ప్రభావం పడే అవకాశం ఉంది? నంద్యాల పర్యటనలో టీడీపీ మంత్రులకు సీఎం చంద్రబాబు ఏ విధంగా క్లాస్ తీసుకున్నారు? నంద్యాల ఉపఎన్నికల్లో ప్రతిపక్ష నేతలు అనుకున్నది ఒకటైతే అక్కడ జరుగుతున్నది మరొకటి. నంద్యాల పోరులో అభ్యర్థి గెలవాలంటే రోడ్ల విస్తరణ అంశం కీలకంగా మారిన నేపథ్యంలో టీడీపీని డిఫెన్స్‌లో పడేయాలని వైసీపీ పథకం పన్నింది. కానీ పథకం పారలేదు. ఎందుకంటే భూమా నాగిరెడ్డి ప్రతిపాదనల్లో ఒకటైన రోడ్ల విస్తరణ పనులకు తెలుగుదేశం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా పనులను లాంఛనంగా మొదలుపెట్టింది కూడా. ప్రజలు సైతం స్వచ్ఛందంగా ముందుకొచ్చి రోడ్ల విస్తరణకు సహకరించారు. దీంతో ప్రతిపక్షం వేసిన ఎత్తులు చిత్తయ్యాయి. రెండేళ్ల క్రితం ప్రతిపక్ష ఎమ్మెల్యే హోదాలో భూమా నాగిరెడ్డి పట్టణంలోని బంగారు అంగళ్ల వీధిలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టిందుకు ప్రయత్నించారు. అప్పట్లో శిల్పా వర్గం, మున్సిపల్ అధికారులు కలసి ఆయనను అడ్డుకున్నారు. దీంతో భూమా అప్పటికి సైలెంట్ అయ్యారు. భూమా నాగిరెడ్డి వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చాక రోడ్ల విస్తరణతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు కొన్ని ప్రతిపాదనలుంచారు. ప్రభుత్వం కూడా రోడ్ల విస్తరణ పనులు చేపట్టేందుకు సుముఖత వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే భూమా నాగిరెడ్డి హఠాన్మరణానికి గురయ్యారు. అయితే భూమా ఆశయాల్లో కీలకమైన రోడ్ల విస్తరణ పనులను ప్రభుత్వం ప్రారంభించింది. భూమా ఆశయం నెరవేర్చడంతోపాటు నంద్యాలవాసుల కలను సాకారంచేసే దిశగా ముందుకు వెళ్తోంది. నంద్యాల అభివృద్ధి పనులు ఎన్నికల హామీలుగా మిగిలిపోతాయే తప్ప అవి ఎప్పటికీ పూర్తికావని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి పలుమార్లు ప్రభుత్వాన్ని విమర్శించారు. అయితే నంద్యాలలో భూమా నాగిరెడ్డి గతంలో ప్రతిపాదించినవే కాకుండా అదనంగా మరికొన్ని అభివృద్ధి పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయి. దీంతో శిల్పా వర్గీయుల్లో కంగారు మొదలైంది. మరోవైపు రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నంద్యాలలోనే మకాం వేశారు. రోడ్ల విస్తరణలో ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలంటూ వారి పక్షాన డిమాండ్ చేస్తున్నారు. రోడ్ల విస్తరణలో అధికార, ప్రతిపక్షాలు కుమ్మక్కయ్యాయని బైరెడ్డి విమర్శిస్తున్నారు. రోడ్ల విస్తరణ పనులపై ఒకవైపు తెలుగుదేశం నేతలు, మరోవైపు బైరెడ్డి చేస్తున్న విమర్శలపై ఏమి మాట్లాడినా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందన్న భావంతో శిల్పా మోహన్‌రెడ్డి మౌనం దాల్చారు. నష్టపరిహారం విషయంలో శిల్పా నోరు మెదపకపోవడంపై కొందరు బాధితులు గుర్రుగా ఉన్నారు. బాధితులకు నష్టపరిహారంలో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తామని టీడీపీ నేతలు ముందుకు వస్తున్నారు. ఫలితంగా శిల్పా మోహన్‌రెడ్డికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తన అభ్యర్థిని ఉపఎన్నికల్లో పోటీకి నిలబెట్టి, రోడ్ల విస్తరణ బాధితుల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేయడం వైసీపీకి మింగుడుపడటం లేదు.

వారి ఓట్లే ఎన్నికల్లో ఎంతో కీలకం...


నంద్యాల పట్టణంలోని మెజారిటీ ప్రజలు రోడ్ల విస్తరణకు మద్దతు తెలిపారు. వారి ఓట్లే ఉపఎన్నికల్లో కీలకం కానున్నాయి. రోడ్ల వెడల్పు విషయంలో అధికారపార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుంటే, ఆర్పీఎస్‌కు కొంతలో కొంత అనుకూలంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఆశలు గల్లంతేనంటూ ఆ పార్టీకే చెందిన కొందరు నేతలు చెవులు కొరుక్కుంటున్నారు. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే ఈ పార్టీలోనూ ఎన్నికల వేడి బాగానే ఉంది. నంద్యాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో, జరుగుతున్న పనులపై విస్తృతంగా ప్రచారం చేయడంలో విఫలమవుతున్నారని టీడీపీ మంత్రులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఇటీవల నంద్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా కొందరు మంత్రులతో విడివిడిగా సమావేశమై వారికి తనదైన శైలిలో చంద్రబాబు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది. నంద్యాలకు వచ్చామా.. వెళ్లామా అన్నట్లుగానే మీ వ్యవహారం ఉందని సీఎం గట్టిగా మందలించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీ ఆఫీసులో కూర్చొని ప్రెస్‌మీట్లు పెట్టి, నాలుగు ముక్కలు మాట్లాడితే సరిపోదని, గ్రౌండ్‌వర్క్ చేయాలని, మూడు నెలల్లో నంద్యాల అభివృద్ధి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్యాన్ని సాధించాలని ముఖ్యమంత్రి పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

కొత్త నేతలకు సహకారం ఇవ్వండి...

మంత్రి భూమా అఖిలప్రియ, తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి రాజకీయాలకు కొత్త అని, అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చారని, అలాంటి వారికి మీరు ఎలాంటి తోడ్పాటు అందించారంటూ నంద్యాలకు తరచూ వచ్చిపోతున్న మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించినట్లు సమాచారం. చంద్రబాబు నంద్యాల పర్యటన ముగించుకుని వెళ్లగానే తెలుగుదేశం మంత్రులు, ముఖ్యనేతలు జిల్లాస్థాయి టీడీపీ విస్తృత సమావేశం నిర్వహించారు. ప్రచారం పేరుతో కలసికట్టుగా ప్రజల వద్దకు వెళ్తున్నారని, పార్టీని సమష్టిగా ముందుకు తీసుకువెళ్తున్నారని, ఈ పరిణామాలను ప్రతిపక్ష వైసీపీ గమనిస్తోందని వ్యాఖ్యానించారు. నంద్యాలలో తమ వ్యూహాలు కొన్ని బెడిసికొట్టడంతో సరికొత్త వ్యూహాలు రచించడానికి వైసీపీ నేతలు సమాయత్తమైనట్లు సమాచారం. ఈ నెల 3వ తేదీన జగన్ నంద్యాల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఎన్నికల వేడి మరింత జోరందుకోనుంది.



వయో పరిమితిపై వదంతులను నమ్మవద్దు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్యోగుల వయోపరిమితి విషయంలో వస్తున్న వదంతులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాన్ని అప్రతి ష్టపా లు చేసేందుకు జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మ వద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తమది ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వమని తెలిపారు. పదవీ విరమణ వయోపరిమితి 58 నుంచి 60 సంవత్సరాలకు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని ఆయన గుర్తు చేశారు. 40 శాతం ఫిట్మెంట్, ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేశామని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమంలో భాగస్వామ్యమైన పరిస్థితులు మరిచిపోలేమని, వారికి ఎంత చేసినా సరిపోదని ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగుల సంక్షే మానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న తమ ప్రభుత్వం వారికి ఇబ్బందులు ఎలా కలగ చేస్తుందన్నారు. వయోపరిమితి విషయంలో ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వ లేదని, దీన్ని కొందరు పని కట్టుకుని దుష్ప్రచారం చేసి రాద్ధాంతం చేస్తున్నారని ముఖ్యమంత్రి తీవ్రంగా ఖండించారు.

మంచిపని ఎవరు చేసినా అభినందించాల్సిందే : కామినేని శ్రీనివాస్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలకు మంచి జరిగే పని ఎవరూ చేసినా అభినందించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం గన్నవరం విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు ఆయన ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పవన్, హార్వర్డ్ వర్సిటీ బృందం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారని తెలిపారు. ఉద్దానం సమస్యకు రాజకీయాలతో సంబంధం లేదని పేర్కొన్నారు. ఉద్దానం సమస్య పూర్తిస్థాయి పరిష్కారానికి సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు.

మెగా ఆక్వాఫుడ్ కేంద్రం పరిధిలోనిది కాదు : కేంద్రం స్పష్టీకరణ



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః తుందుర్రు మెగా ఆక్వాఫుడ్ పార్క్ కేంద్ర పర్యావరణ పరిధిలోకి రాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆక్వాఫుడ్ పార్క్‌పై సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణశాఖ మంత్రి హర్ష వర్ధన్ సమాధానం చెప్పారు. తుందుర్రులో నిర్మాణంలో ఉన్న మెగా ఆక్వాఫుడ్ ఫ్యాక్టరీ 100 ఎకరాల విస్తీర్ణానికి లోబడి ఏ, బీ క్యాటగిరీలో ఉందని, దీనికి సంబంధించిన పర్యావరణ అనుమతులు మంజూరు చేసే అధికారం రాష్ట్రంలోని పర్యావరణ నియంత్రణ బోర్డుకు మాత్రమే ఉందని వెల్లడించారు. మొగల్తూరులోని ఆనంద సీఫుడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలో విషవాయువుల కారణంగా అయిదుగురు కార్మికులు చనిపోయిన విషయం తమ దృష్టికి రాలేదని ఆయన స్పష్టం చేశారు.

కుల వృత్తులను ఆధునికీకరించి అభివృద్ధి చేస్తాం

- బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా రుణాలు, యంత్ర పరికరాలు
- ఆగస్టులో వృత్తిదారులకు అధునాతన పరికరాలను అందజేస్తాం
- నిధులకు సంబంధించిన అంశాల్లో ఆర్థిక శాఖ పూర్తి అండ
- రవీంద్రభారతిలో జరిగిన సభలో మంత్రులు ఈటెల, జోగు రామన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః దేశంలోనే మొట్టమొదటి సారిగా కుల వృత్తులను అభివృద్ధి చేసేందుకు బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా రుణాలను, పరికరాలను అందజేసే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో చేపట్టడం జరిగిందని, దీనిని సంబంధిత వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్ర భారతిలో రజకులకోసం నిర్వహించిన ఆధునిక వాషింగ్ యంత్రాల ప్రదర్శన, అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి ఈటెల మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పాత పద్దతులలోనే కుల వృత్తులను కొనసాగిస్తున్న వారికి అధునాతన పరికారాలు అందజేసి తద్వారా వృత్తిలో అధిక ఆదాయం చేకూర్చాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ఆగస్టు నెలలో ప్రారంభిస్తుందని, దీనిపై రజక సోదరులంతా ఆయా పరికరాల పనితీరుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కుల వృత్తులకు ఆధునాతన యంత్రపరికరాలను అందించాలని సీఎం కేసీఆర్ తీసుకున్న గొప్ప నిర్ణయం అని ఈటెల తెలిపారు. రజకులకు అందించే ఈ అధునాతన పరికరాల కొనుగోలుకైతేనేమీ, వ్యక్తిగత రుణాలు, ఇతరత్రా కుల వృత్తుల నిధులకు సంబంధించిన అంశాల్లో ఆర్థిక శాఖ పూర్తిగా అండగా ఉంటుందని మంత్రి ఈటెల స్పష్టం చేశారు. రాష్ట్ర బీసీ అభివృద్ధి శాఖ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 119 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. బీసీ కుటుంబాలు తమ పిల్లలను తప్పనిసరిగా ఈ పాఠశాలల్లో చేర్చి వారు ఉన్నత విద్యను అభ్యసించేందుకు తోడ్పడాలన్నారు. ఇదేకాకుండా జనాభాలో 80శాతం ఉన్న రజక, నాయిబ్రాహ్మణ, విశ్వకర్మ, చేనేత, గొల్ల కురుమ తదితర కులాల అభివృద్ధి, అభ్యున్నతికై ప్రత్యేకంగా కార్పొరేషన్ నెలకొల్పి దానికి వెయ్యి కోట్ల నిధులను కేటాయించామన్నారు. ముఖ్యంగా రజకులు పాత పద్దతిలో ట్టలు ఉతికే విధానానికి స్వస్తి చెప్పి, మోడ్రన్ మెకనైజ్డ్ లాండ్రీ ద్వారా దుస్తులను శుభ్రపరిచేందుకు రూపకల్పన చేసిందన్నారు. రజకలు టెక్నొక్రాట్స్‌గా మారేందుకు రూపొందించిన ఈ వేదికను సద్వినియగం చేసుకోవాలని, భవిష్యత్తులో పరిపాలనలో కూడా రజకులు భాగస్వాములు కావాలని మంత్రి జోగు రామన్న ఆకాంక్షించారు. గత ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయని ఆగ్రహం వెలిబుచ్చారు. 3732 మందికి యంత్రాలు ఉపయోగపడే విధంగా తొలిదశలో రూ. 120 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. మలిదశలో మరింత మందికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో బీసీల అభివృద్ధికి రూ. 59 కోట్లు కేటాయిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 250 కోట్లను కేటాయించిందని బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్.రాములు తెలిపారు. బీసీల సంక్షేమం పట్ల సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణ మోహన్, ఆంజనేయ గౌడ్, సభ్య కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ అడవుల కోసం 2709 ఎకరాల భూసేకరణ



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధిః సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం లో భాగంగా సేకరించిన అటవీ భూములకు గాను ప్రత్యామ్నాయంగా అడవుల పెంపకం కోసం 2709 ఎకరాలను యుద్ధ ప్రాతిపదికన సేకరించాలని మంత్రులు హరీశ్ రావు, తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ప్రాజెక్టులకు అవసమైన భూసేకరణ, ప్రత్యామ్నాయ అడవుల పెంపకం కోసం సేకరించవలసిన భూముల గురించి సచివాలయం లో సోమవారం నాడు మంత్రులు సమీక్షించారు. మొత్తం 2709 ఎకరాల భూమిని సేకరించవలసి ఉందన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని హరీశ్ రావు కోరారు. ఈ ప్రక్రియ కోసం 'ల్యాండ్ బ్యాంకు'ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలోని సీతారామ తో పాటు రోళ్ల వాగు, పాలెంవాగు మీడియం ప్రాజెక్టులు ఇంకా ఎలిమినేటిమాధవరెడ్డి ప్రాజెక్టు,దేవాదుల, కల్వకుర్తి,డిండి,తదితర ప్రాజెక్టులు, యింకా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులలో పెండింగులో ఉన్న భూసేకరణ కు ఆటవీఅనుమతుల సమస్యలపై మంత్రులు చర్చించినారు. ప్రత్యామ్నాయ అడవుల పెంపకం కోసం భూసేకరణ సమస్యలను,అటవీ శాఖ అనుమతి సమస్యలు సుదీర్ఘంగా చర్చించినారు. ఈ అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి హరీశ్ రావు కోరారు. ప్రభుత్వ స్పెషల్ సి.ఎస్.జోషి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, ఈ. ఎన్. సి.మురళీధరరావు, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఝా, ఆదనపు పి.సి.సి.ఎఫ్.శోభ, వివిధ ప్రాజెక్టుల సి.ఈ. లు పాల్గొన్నారు.

ఉపాధి కనీస వేతనం పెంపునకు కేంద్రం నో

విజయసాయిరెడ్డి ప్రశ్నకు బదులిచ్చిన కేంద్ర సహాయ మంత్రి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః ఉపాధి హామీ పథకంలో కనీస వేతన రేటును సవరించడానికి కేంద్ర ఆర్థిక శాఖ నిరాకరించినట్లు గ్రామీణశాఖ సహాయమంత్రి రామ్ కృపాల్ యాదవ్ వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఈ మేరకు ఆయన బదులిచ్చారు. ఉపాధి హామీ పథకం కింద చెల్లించే వేతనాలను సవరించాల్సిందిగా మహేంద్ర దేవ్ కమిటీ నివేదిక సమర్పించినట్లు తెలిపారు. వ్యవసాయ కూలీల కోసం ప్రత్యేకంగా అనుసరిస్తున్న వినియోగదారుల ధరల సూచీ ప్రాతిపదికగా ఇప్పటి వరకు కనీస వేతనాలను నిర్ణయించడం జరుగుతుండేదన్నారు. అయితే, ఈ ప్రాతిపదికను మార్చి గ్రామీణ వినియోగదారుల సూచీని ప్రాతిపదికగా ఇక మీదట ఉపాధి హామీ కూలీ వేతనాలను సవరించాలని మహేంద్ర దేవ్ కమిటీ సిఫార్సు చేసినట్లు మంత్రి తెలిపారు. అయితే, దీనిపై సమీక్ష చేసిన ఆర్థిక మంత్రిత్వశాఖ మహేంద్ర దేవ్ కమిటీ ప్రతిపాదనలతో ఏకీభవించలేదని అన్నారు. వేతన సవరణకు అంగీకరించలేదన్నారు.

పంటలు ఎండకుండా కాపాడండి

- 2018 నాటికి రాష్ట్రం ఓడీఎఫ్‌గా మారాలి
- పంటలు ఎండిపోకుండా కాపాడాలి
- నీళ్లు ఉన్నపుడు ప్రాధాన్యత తెలియాలి
- రెయిన్‌గన్స్‌పై అవగాహన కల్పించాలి
- టెలి కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అక్టోబరు 31కల్లా ఐదు జిల్లాలు ఓడీఎఫ్ (బహిరంగ విసర్జన రహితం) కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి సగం జిల్లాలు, 2018 డిసెంబర్ నాటికి ఆంధ్ర ప్రదేశ్ మొత్తం ఓడీఎఫ్ కావాలన్నారు. నీరు-ప్రగతి పురోగతిపై ముఖ్యమంత్రి సోమవారం సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రెయిన్‌గన్స్ ద్వారా తడులు ఇవ్వాలని, పంటలు ఎండిపోకుండా కాపాడాలని సీఎం సూచించారు. పంట సంజీవని, రెయిన్‌గన్స్ వినియోగంపై రైతుల్లో అవగాహన పెంచి, వారిలో ఆసక్తి పెంపొందించాలన్నారు. ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల్లో నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకుందని, జూరాలకు మాత్రం నీటి చేరిక ఆశించిన స్థాయిలో లేదన్నారు. ఎగువన వర్షాలు తగ్గడంతో శ్రీశైలం, సాగర్ జలాశయాలకు నీటి చేరిక లేదని తెలిపారు రూ.100కోట్లతో మొబైల్ లిఫ్ట్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నీళ్లు ఉన్నప్పుడు నీటి ప్రాధాన్యత తెలియదని అన్నారు. నీటి కొరత ఏర్పడినప్పుడే వాటి ప్రాముఖ్యత తెలుస్తుందని చెప్పారు. ఈ ఏడాది మొదట్లో వర్షాలు బాగా పడ్డాయన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాభావం వచ్చిందని వివరించారు. ప్రకృతి సహకారం లేకున్నా, ఎగువనుంచి నీరు రాకున్నా సమర్థ నీటినిర్వహణ ద్వారా సంక్షోభాన్ని ఎదుర్కోవాలని ఆయన సూచించారు. అదే నీరు-ప్రగతి పనుల లక్ష్యమని ఆయన అన్నారు. 3నెలల్లో ఎన్ని చెక్‌డ్యాంలు కట్టగలమో అన్నింటినీ నిర్మించాలని అన్నారు. పంటసంజీవని, రెయిన్ గన్స్‌పై రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. రెయిన్ గన్స్ ద్వారా పంటలు ఎండిపోకుండా కాపాడాలని తెలిపారు.

శిల్పా చక్రపాణిరెడ్డిని బుజ్జగిస్తున్న టీడీపీ అధిష్ఠానం

కర్నూలు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి టీడీపీని వీడి వైసీపీలో చేరుతున్నట్లు వస్తున్న ఊహాగానాల నేపథ్యం టీడీపీ అధిష్టానం రంగంలోకి దిగింది. శిల్పాను బుజ్జగించేందుకు ఆపార్టీ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అందులోభాగంగా చక్రపాణిరెడ్డిని మంత్రి కాల్వ శ్రీనివాసులు, సీఎం రమేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు కలిశారు. చక్రపాణిరెడ్డిని వీరు బుజ్జగిస్తున్నట్లు సమాచారం. శ్రీశైలం నియోజకవర్గంలోని సమస్యలపై శిల్పా చక్రపాణిరెడ్డితో చర్చించామని, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని కాల్వ శ్రీనివాసులు చెప్పారు. శిల్పా చక్రపాణిరెడ్డికి మండలి చైర్మన్ పదవి ఇచ్చే విషయంలో సీఎం చంద్రబాబుదే తుది నిర్ణయమని సీఎం రమేష్ స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల ఎన్నికల ప్రచారంలో భాగంగా శిల్పా మోహన్‌రెడ్డి, చక్రపాణిరెడ్డిని కలిశారు. వీరిద్దరూ స్వయాన సోదరులు కావడం విశేషం. ఈ భేటీ అనంతరం చక్రపాణిరెడ్డి టీడీపీని వీడుతున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి ఊతమిస్తూ ఆగస్టు 3వ తేదిన వైసీపీ అధినేత జగన్ సమక్షంలో చక్రపాణిరెడ్డి ఆ పార్టీలో చేరబోతున్నట్లు సంకేతాలు వెలువడ్డాయి. జిల్లాలో నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమాలకు టీడీపీ నేతలు చక్రపాణిరెడ్డి ఆహ్వానించకపోవడంతో అలకబూనిన ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ, కలెక్టరేట్ : మహబూబ్‌నగర్
రూఢీ ప్రకటన, ఫారం-VII

(చట్టం-30/2013లోని సెక్షన్ 19(1) మరియు రూల్ 25 సబ్ రూల్ (1) ప్రకారం)
నెం. బి1/452/17 తేది: 18.07.2017
గెజిట్ నెం. 53/2017 తేది: 20.07.2017

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ డివిజన్ మహబూబ్‌నగర్ మండలం ఎనుగొండ గ్రామంలో భూమి విస్తీర్ణం ఎ.12.33 గుంటలు మరియు 40904.91 చ.గజాలు భూమి [illegible] మహబూబ్‌నగర్-నల్లగొండ రోడ్డుపై కి.మీ. [illegible] మహబూబ్‌నగర్-రాయచూర్ రోడ్డుపై కి.మీ. [illegible] (ఎనుగొండ నుండి మహబూబ్‌నగర్ వరకు) బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం [illegible] మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ మండలం ఎనుగొండ గ్రామంలో ఎ.12.33 గుంటలు మరియు 40904.91 చ.గజాలు భూమి సేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయడమైనది. భూమికి సంబంధించిన అన్ని వివరాలు సవివరంగా [illegible].

గ్రామం: ఎనుగొండ మండలం: మహబూబ్‌నగర్ జిల్లా: మహబూబ్‌నగర్

1	2	3	4		5	6		7	8	9	10	11	12	13
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	పట్టాదారు పేరు / తండ్రి/ భర్త	సేకరించబడిన భూమి విస్తీర్ణం ఎ. గుం.	చ.గ.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]


మొత్తం: 12.33 40904.91

DIPR No.803/LA/PP/2017-18

బడుగులకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే లక్ష్యం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః బడుగులకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో వాటా సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అత్వాల్ అన్నారు. సోమవారం ఆయన హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో వివిధ బీసీ సంఘాల నేతలు గుజ్జ కృష్ణ, శివనాగేశ్వర్‌రావు, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ రమేష్, నీల వెంకటేశ్, నర్సింహాగౌడ్, రామకృష్ణ, రాజేందర్ తదితర నేతలు కేంద్రమంత్రితో భేటీ అయ్యారు.
ఈ సందర్భంగా బీసీ డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా కృష్ణయ్య కేంద్రమంత్రి, రిపబ్లిక్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాందాసు అత్వా లేను కోరారు.

సమీక్షించండి వివరించండి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టు పనులపై ఇక నుంచి అధికారులే సమీక్షలు నిర్వహించి, పురోగతిని ప్రతివారం తనకు వివరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సమీక్షలు మీరు నిర్వహిస్తే అవసరమయ్యే పరిష్కారాలను తాను సూచిస్తూ మార్గదర్శకత్వం చేస్తానని అన్నారు. ఫలితాలు సాధించేలా సమీక్షలు జరగాలనేది తన ఉద్దేశమని చెప్పారు. సమీక్ష సారాంశాన్ని వివరించడం ద్వారా తాను వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, సమయాన్ని ఆదా చేయడానికి దోహదపడుతుందని అన్నారు. పోలవరం సహా 28 ప్రాధాన్య ప్రాజెక్టుల నిర్మాణానికి తలెత్తే ఇబ్బందులను తొలగించి పనులు వేగంగా, సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సైతం అధికారులదేనని స్పష్టం చేశారు. పోలవరం, ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షించారు. పోలవరం పనులు సాగుతున్న తీరును వర్చువల్ ఇన్‌స్పెక్షన్ ద్వారా పరిశీలించారు. పోలవరం పనుల పురోగతిపై ముఖ్యమంత్రి వర్చువల్ ఇన్‌స్పెక్షన్ చేయడం ఇది 35వ సారి. గడిచిన వారం స్పిల్ చానల్, లెఫ్ట్ ఫ్లాంక్‌కు సంబంధించి 3.15 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వకం పనులు జరిగినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. 21,007 క్యూబిక్ మీటర్ల వరకు స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు, 2.20 మీటర్ల వరకు డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పాటు మూడు రేడియల్ గేట్ల ఫ్యాబ్రికేషన్ పనులు పూర్తయ్యాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం మొత్తం 1,055 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం పనులు చేయాల్సి వుండగా ఇప్పటివరకు 739 లక్షల క్యూబిక్ మీటర్ల తవ్వకం పూర్తయ్యింది. ఇంకా 316 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు పనులు పూర్తి కావాల్సివుంది. స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్ రెండింటికి కలిపి మొత్తం 16.04 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులకు గాను ఇప్పటివరకు 1.83 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తయ్యాయి. మరో 14.21 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు మిగిలి ఉన్నాయి. 685 మీటర్ల మేర నిర్మించాల్సి వున్న డయాఫ్రమ్ వాల్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఆదివారం నాటికి 555 మీటర్ల పనులు పూర్తికాగా, ఇంకా 130 మీటర్ల వరకు నిర్మాణం చేపట్టాల్సి వుంది.

ఆగస్టు రెండో వారంలో విస్తారంగా వానలు...

జులై 21 నుంచి 31 వరకు రాష్ట్రంలో 15 మి.మీ. వర్షపాతం నమోదైందని ముఖ్యమంత్రికి షార్ అధికారులు వివరించారు. రుతుపవనాలు బలహీనపడి వారం రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికి ఆగస్టు రెండోవారంలో రాష్ట్రమంతటా మళ్లీ వానలు కురుస్తాయని చెప్పారు. అటు ఆల్‌మట్టి ప్రాజెక్టుకు నిరంతరాయంగా ఇన్‌ఫ్లో వుండటంతో 99శాతం నిండిందని, నారాయణపూర్ ప్రాజెక్టు 97% నిండిం దని, ఈ వారంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులకు నీరు చేరుతుందని అంచనా వేస్తునట్టు తెలిపారు. అనంతపురంలోని 17 వర్షాభావ మండలాల్లో నీటి నిర్వహణకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కర్నూలుకు తాగు నీటి సరఫరా అంశపైనా చర్చించారు. తుంగభద్ర, సుంకేశుల నుంచి తక్షణం నీటి సరఫరా చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి : మంత్రి పరిటాల సునీత



అనంతపురం, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, సెర్ప్ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ నాయకులతో సమావేశమై బూత్ కమిటీల ఎంపికపై చర్చించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీల ఎంపిక ఎలా ఉండాలి, అవి ఎలా పనిచేయాలనే అంశాలను మంత్రి నాయకులకు వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 270 బూత్ లకు కన్వీనర్ మరియు సభ్యులను ఎన్నుకోవాలని మంత్రి సూచించారు. కమిటీల ఎంపికలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యమిస్తూ పార్టీ కోసం పనిచేసేవారిని భాగస్వాములను చేయాలన్నారు. ఓటర్ల జాబితా ప్రకారం ప్రతి పోలింగ్ బూత్ నుండి ఒక కన్వీనర్ ను, ప్రతి 100 మంది ఓటర్లకు ఒక సభ్యుని ఎన్నుకోవాలని తెలిపారు. రెండు రోజుల్లోగా ఈ కమిటీల ఎంపిక పూర్తి చేసి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఎన్నుకున్న ప్రతి సభ్యుని పార్టీ సభ్యత్వ నమోదు నెంబరు మరియు ఫోన్ నంబర్ ను తప్పకుండా ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని మంత్రి నాయకులకు సూచించారు. ముఖ్యమంత్రి పార్టీ అనుబంధ కమిటీల ఎంపికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టి కమిటీల ఎంపిక పూర్తి చేయాలన్నారు.

త్వరలో పరిటాల శ్రీరామ్ వివాహం

ఎంతో మంది పేదల పిల్లలను తన పిల్లలుగా భావించి దగ్గరుండి వివాహాలు జరిపించిన దివంగత పరిటాల రవీంద్ర కుమారుడు పరిటాల శ్రీరామ్ వివాహ మహోత్సవం అక్టోబర్ 1వ తేదీన వెంకటాపురంలో నిర్వహించనున్నట్లు మంత్రి పరిటాల సునీత వెల్లడించారు.

కేసుల ఉపసంహరణ రాజ్యాంగ విరుద్ధం : ఎమ్మెల్యే ఆళ్ల



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలపై నమోదైన కేసులను ఉపసంహరిస్తూ ప్రభుత్వం వివిధ తేదీల్లో జారీ చేసిన పలు జీవోలను సవాలు చేస్తూ ఉమ్మడి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. వీరిపై నమోదైన కేసులకు సంబంధించి పలు కోర్టుల్లో సాగుతున్న ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకోవాలని ఆయా కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆదేశిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించి, వాటిని కొట్టేయాలని కోరుతూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇందులో హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, పలు జిల్లాల కలెక్టర్‌లను ప్రతివాదులుగా పేర్కొన్నారు. వీరితో పాటు స్పీకర్ కోడెల శివప్రసాదరావు, ఉప ముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి, మంత్రులు సిద్దా రాఘవరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కింజరాపు అచ్చెన్నాయుడు, గంటా శ్రీనివాసరావు, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, టీవీ రామారావు, గొల్లపల్లి సూర్యారావు, దాట్ల సుబ్బరాజు, దాసరి బాలవర్ధన రావు, చింతమనేని ప్రభాకర్, ఎ.ఆనందరావు, ఎం.అశోక్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కరణం బలరాం, రెడ్డి సుబ్రహ్మణ్యంలతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు, కార్యకర్తలను కలిపి మొత్తం 274 మందిని వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చారు

మెట్రో, ఆర్డినరీ బస్సుల్లో చార్జీలు తగ్గింపు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ, విశాఖపట్నం నగరాల ప్రజలకు ఏపీఎస్‌ఆర్టీసీ శుభవార్త అందించింది. ఆయా నగరాల పరిధిలో సేవలందిస్తోన్న మెట్రో ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్డినరీ బస్సుల్లో కనీస ఛార్జీని రూ.7 నుంచి 5కు తగ్గించగా మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కనీస ఛార్జీ రూ.8 నుంచి 5కు తగ్గింది. ఏపీఎస్‌ఆర్టీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో రెండు నగరాల పరిదిలో తిరిగే ఆర్టీసీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుల్లో కనీస ఛార్జీలు రూ.5 కావడం విశేషం.

ప్రాజెక్టుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం సహా ఇతర ప్రాజెక్టుల పురోగతిపై సోమవారం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణానికి తలెత్తే ఇబ్బందులను తొలగించాలని, పనులు వేగంగా, సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జులై 21 నుంచి 31 వరకు ఏపీలో 15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైదని చంద్రబాబుకు షార్ అధికారులు వివరించారు. ఆగస్టు రెండోవారం నుంచి ఆశాజనకంగా వర్షాలు కురుస్తాయని షార్ అధికారులు చంద్రబాబుకు వివరించారు.

మిగులు విద్యుత్ దిశగా తెలంగాణ

ఎస్‌ఆర్‌పీసీ సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః విద్యుత్ సౌధలో దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ(ఎస్‌ఆర్‌పీసీ) సమావేశం జరిగింది. ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నా తక్షణం అందిపుచ్చుకునేలా సరళమైన పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. మిగులు, లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రాలకు ప్రయోజనం కలిగేలా ఒప్పందం ఉండాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి విధివిధానాలు రూపొందించేందుకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.
ఈ సందర్భంగా ఎస్‌ఆర్‌పీసీ చైర్మన్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ చొరవతోనే తెలంగాణలో విద్యుత్ రంగం ప్రగతి సాధించిందని స్పష్టం చేశారు. మిగులు విద్యుత్ దిశగా తెలంగాణ అడుగులు వేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. గతంలో విద్యుత్ సరిగా లేక వ్యవసాయ, గృహ, పరిశ్రమలు ఇబ్బంది పడ్డాయన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయితీరాజ్ శాఖా విభాగము
చిట్ టెండర్ ప్రకటన

టెండర్ నోటీసు నెం. DB/AEE1/03/2017-18, తేది: 25-07-2017

జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీర్, గద్వాల డివిజన్ పరిధిలో CBF నిధుల క్రింద మంజూరు కాబడిన 129 పనులకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 1 టెండర్ షెడ్యూల్స్ కొరకు దరఖాస్తు చివరి తేది: 07-08-2017 సా॥ 5.00 గం॥ల వరకు. 2. టెండర్ షెడ్యూల్స్ పొందుటకు చివరి తేది: 10-08-2017 ఉ॥ 10.30 గం॥ల నుండి. 3. సీల్డ్ టెండర్లు సమర్పించు తేది: 11-08-2017 సా॥ 3.00 గం॥ల వరకు. 4. సీల్డ్ టెండర్లు తెరచు తేది: 11-08-2017 సా॥ 3.30 గం॥ల వరకు. ఇతర వివరాల కొరకు కార్యాలయము యందు పనివేళలలో సంప్రదించవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, P.I.U
డివిజన్, గద్వాల, జోగుళాంబ గద్వాల జిల్లా

DIPR.RO.No.1247/CL/Advt/1/1/2017-18, Dt : 31-07-2017


బడుగులకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే లక్ష్యం



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: బడుగులకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో వాటా సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అత్వాల్ అన్నారు. సోమవారం ఆయన హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో వివిధ బీసీ సంఘాల నేతలు గుజ్జ కృష్ణ, శివనాగేశ్వర్‌రావు, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ రమేష్, నీల వెంకటేశ్, నర్సింహగౌడ్, రామకృష్ణ, రాజేందర్ తదితర నేతలు కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీ డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా కృష్ణయ్య కేంద్రమంత్రి, రిపబ్లిక్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాందాసు అత్వాలేను కోరారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ పార్లమెంటులో బిసి బిల్లు పెట్టి, చట్ట సభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు సాధించడానికి పెద్ద ఎత్తున పోరాటం చేయాలని బీసీ నాయకులను కోరారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల గత 70ఏళ్లుగా అన్యాయం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఆయన పోరాటం ఫలితంగానే అనేక పథకాలు బడుగులకు దక్కాయని కేంద్రమంత్రి తెలిపారు. ఆగస్టు 5న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి మంత్రి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఇతర పార్టీలతో మాట్లాడి వారి సహకారంతో రాజకీయ రిజర్వేషన్లు సాధించే వరకు మద్దతు ఇస్తానని కేంద్రమంత్రి రాందాసు అత్వాల్ బీసీ నేతలకు హామీ ఇచ్చారు.

సమీక్షించండి వివరించండి

- అధికారులు పంథా మారిస్తేనే పనులు వేగవంతం
- వారికి మార్గదర్శకత్వం చేస్తా
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టు పనులపై ఇక నుంచి అధికారులే సమీక్షలు నిర్వహించి, పురోగతిని ప్రతివారం తనకు వివరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సమీక్షలు మీరు నిర్వహిస్తే అవసరమయ్యే పరిష్కారాలను తాను సూచిస్తూ మార్గదర్శకత్వం చేస్తానని అన్నారు. ఫలితాలు సాధించేలా సమీక్షలు జరగాలనేది తన ఉద్దేశమని చెప్పారు. సమీక్ష సారాంశాన్ని వివరించడం ద్వారా తాను వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, సమయాన్ని ఆదా చేయడానికి దోహదపడుతుందని అన్నారు. పోలవరం సహా 28 ప్రాధాన్య ప్రాజెక్టుల నిర్మాణానికి తలెత్తే ఇబ్బందులను తొలగించి పనులు వేగంగా, సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సైతం అధికారులదేనని స్పష్టం చేశారు. పోలవరం, ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షించారు. పోలవరం పనులు సాగుతున్న తీరును వర్చువల్ ఇన్‌స్పెక్షన్ ద్వారా పరిశీలించారు. పోలవరం పనుల పురోగతిపై ముఖ్యమంత్రి వర్చువల్ ఇన్‌స్పెక్షన్ చేయడం ఇది 35వ సారి. గడిచిన వారం స్పిల్ చానల్, లెఫ్ట్ ఫ్లాంక్‌కు సంబంధించి 3.15 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వకం పనులు జరిగినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. 21,007 క్యూబిక్ మీటర్ల వరకు స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు, 2.20 మీటర్ల వరకు డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పాటు మూడు రేడియల్ గేట్ల ఫ్యాబ్రికేషన్ పనులు పూర్తయ్యాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం మొత్తం 1,055 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం పనులు చేయాల్సి వుండగా ఇప్పటివరకు 739 లక్షల క్యూబిక్ మీటర్ల తవ్వకం పూర్తయ్యింది. ఇంకా 316 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు పనులు పూర్తి కావాల్సివుంది. స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్ రెండింటికి కలిపి మొత్తం 16.04 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులకు గాను ఇప్పటివరకు 1.83 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తయ్యాయి. మరో 14.21 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు మిగిలి ఉన్నాయి. 685 మీటర్ల మేర నిర్మించాల్సి వున్న డయాఫ్రమ్ వాల్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఆదివారం నాటికి 555 మీటర్ల పనులు పూర్తికాగా, ఇంకా 130 మీటర్ల వరకు నిర్మాణం చేపట్టాల్సి వుంది.

ఆగస్టు రెండో వారంలో విస్తారంగా వానలు...

జులై 21 నుంచి 31 వరకు రాష్ట్రంలో 15 మి.మీ. వర్షపాతం నమోదైందని ముఖ్యమంత్రికి షార్ అధికారులు వివరించారు. రుతుపవనాలు బలహీనపడి వారం రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికి ఆగస్టు రెండోవారంలో రాష్ట్రమంతటా మళ్లీ వానలు కురుస్తాయని చెప్పారు. అటు ఆల్మట్టి ప్రాజెక్టుకు నిరంతరాయంగా ఇన్‌ఫ్లో వుండటంతో 99శాతం నిండిందని, నారాయణపూర్ ప్రాజెక్టు 97% నిండిందని, ఈ వారంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులకు నీరు చేరుతుందని అంచనా వేస్తునట్టు తెలిపారు. అనంతపురంలోని 17 వర్షాభావ మండలాల్లో నీటి నిర్వహణకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కర్నూలుకు తాగు నీటి సరఫరా అంశపైనా చర్చించారు. తుంగభద్ర, సుంకేశుల నుంచి తక్షణం నీటి సరఫరా చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి : మంత్రి పరిటాల సునీత



అనంతపురం, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, సెర్ప్ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ నాయకులతో సమావేశమై బూత్ కమిటీల ఎంపికపై చర్చించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీల ఎంపిక ఎలా ఉండాలి, అవి ఎలా పనిచేయాలనే అంశాలను మంత్రి నాయకులకు వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 270 బూత్ లకు కన్వీనర్ మరియు సభ్యులను ఎన్నుకోవాలని మంత్రి సూచించారు. కమిటీల ఎంపికలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యమిస్తూ పార్టీ కోసం పనిచేసేవారిని భాగస్వాములను చేయాలన్నారు. ఓటర్ల జాబితా ప్రకారం ప్రతి పోలింగ్ బూత్ నుండి ఒక కన్వీనర్ ను, ప్రతి 100 మంది ఓటర్లకు ఒక సభ్యుని ఎన్నుకోవాలని తెలిపారు. రెండు రోజుల్లోగా ఈ కమిటీల ఎంపిక పూర్తి చేసి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఎన్నుకున్న ప్రతి సభ్యుని పార్టీ సభ్యత్వ నమోదు నెంబరు మరియు ఫోన్ నంబర్ ను తప్పకుండా ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని మంత్రి నాయకులకు సూచించారు. ముఖ్యమంత్రి పార్టీ అనుబంధ కమిటీల ఎంపికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టి కమిటీల ఎంపిక పూర్తి చేయాలన్నారు.

త్వరలో పరిటాల శ్రీరామ్ వివాహం

ఎంతో మంది పేదల పిల్లలను తన పిల్లలుగా భావించి దగ్గరుండి వివాహాలు జరిపించిన దివంగత పరిటాల రవీంద్ర కుమారుడు పరిటాల శ్రీరామ్ వివాహ మహోత్సవం అక్టోబర్ 1వ తేదీన వెంకటాపురంలో నిర్వహించనున్నట్లు మంత్రి పరిటాల సునీత వెల్లడించారు.

మా హీరో మీరే మీకు ఎవరు సాటి



- పార్టీపై పీకే పెత్తనం ఏమిటి ?
- కేంద్రంలో సోనియాగాంధీని ఎదిరించిన సాహసం మీది
- జగన్ వద్ద వైసీపీ నేతల మొర
- మాట వినకుంటే వినలేదంటారు వింటే వింటున్నా అంటారు
- ఇదేం వైఖరి?0 పార్టీ నేతల అసంతృప్తిపై జగన్ జవాబు
- పీకే కేవలం సలహాలు ఇస్తారు పార్టీపై పెత్తనం ఉండదు
- పార్టీ గెలిచేందుకు అందరం పని చేద్దాం
- నేను కేవలం సహాదారుడినే... పాటించడం పాటించకపోవడం మీ ఇష్టం
- వై.ఎస్.పేరే మీకు ప్రాణం బలం ప్రతి ఇంటిలో ఇప్పటికీ వై.ఎస్. పాలనను స్మరిస్తున్నారు
- వాటిని సరిగా ఉపయోగించుకొంటే మీదే అధికారం వైసీపీ నేతలకు పీకే సూచన
- వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో పీకే వ్యవహారంపై హాట్‌హాట్‌గా నడిచిన చర్చ

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: వచ్చే ఎన్నికల్లో వైసీపీని గట్టెక్కించేందుకు రాష్ట్రానికి వచ్చిన రాజకీయ సలహాదారు ప్రశాంత్ కిశోర్(పీకే) వ్యవహారం కాస్త ఆ పార్టీలో దూమారం రేపింది. సోమవారంనాడు హైదరాబాద్‌లోని రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో జరిగిన వైసీపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో ప్రశాంత్ కిశోర్ పెత్తనంపై పెద్ద ఎత్తున్న చర్చ జరిగింది. సమావేశంలో మచిలీపట్నం మాజీ ఎమ్మెల్యే పేర్ని నానితోపాటు కొందరు నేతలు పార్టీలో ప్రశాంత్ కిశోర్ పెత్తనం, జోక్యంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వద్ద మొరపెట్టుకొన్నట్లు సమాచారం. "మా పార్టీకి మీరే హీరో జగన్ అంటే పోరాట స్ఫూర్తి మీకు లేరు ఎవరు సాటి ఇది వాస్తవ పరిస్థితి అని పీకే రావడం వల్ల బయట దుష్ప్రచారం సాగుతోంది, కేంద్రంలో యూపిఏ అధికారంలోకి ఉన్నప్పుడు దాని ఛైర్‌పర్సన్ సోనియాగాంధీనే ఎదురించి పోరాడిన ధైర్యశాలి మీరు, ప్రజల్లో మీకు మంచి బలముంది, మన పార్టీకి మంచి సమర్థత ఉంది." అని పేర్నినానితోపాటు కొందరు నేతలు జగన్ వద్ద మొరపెట్టుకొన్నట్లు సమాచారం. మీరు లేనిదో పార్టీ లేదు అంతేకానీ ఇప్పుడు పీకే రావడంతో ఆయనే మన పార్టీ మొత్తాన్ని నడుపుతున్నారన్న భావన ప్రజల్లో కలుగుతోంది అని వారు చెప్పినట్లు సమాచారం. దీనిపై స్పందించిన జగన్ మీ వాదన సరికాదంటూ చెప్పారు. ఇన్నాళ్లు నేను ఎవరి మాట వినలేదని గబ్బుపట్టించారు, ఇప్పుడు వింటూంటే వింటున్నాడు వింటున్నాడు అని చెబుతున్నారు ఇదేమైనా న్యాయమా అని జగన్ వారిని ఉద్దేశించి చెప్పినట్లు తెలిసింది. పీకే విషయంలో మీలో నెలకొన్న భావన సరైంది కాదని, ఆయన కేవలం మన పార్టీకి సలహాలు ఇచ్చేవాడు మాత్రమేనని చెప్పినట్లు తెలిసింది. రేపు అధికారంలోకి వస్తే దాంట్లో కూర్చునేది మనమే గానీ ప్రశాంత్ కిశోర్ కాదు కదా...ఆయన అధికారంలో భాగస్వామ్యం అడగరుగా అని జగన్ చెప్పినట్లు సమాచారం. పార్టీ విజయం కోసం ఒక వ్యక్తి రాజకీయ సలహాలు ఇస్తే వాటిని పాటించడంలో తప్పేమిటీ అని కూడా జగన్ సూచించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా నరేంద్రమోడీ లాంటి వారికి కూడా ప్రశాంత్ కిశోర్ సలహాలు ఇచ్చారని అందులో తప్పేమీ లేదని పీకేను జగన్ వెనకేసుకొచ్చినట్లు తెలిసింది. మ పార్టీ బలోపేతం కోసం మనం పిలిస్తే ప్రశాంత్ కిశోర్ వచ్చాడే గానీ ఆయన స్వతహాగా వచ్చి ఏం చెప్పడంలేదు కదా అని జగన్ చెప్పినట్లు సమాచారం.

నేను సలహా ఇచ్చేవాడినే...పాటించడం పాటించకపోవడం మీ ఇష్టం...పీకే

ఈ వ్యవహారంపై సమావేశంలోనున్న ప్రశాంత్ కిశోర్ స్పందిస్తూ తన పాత్రపై పూర్తి వివరణ ఇచ్చినట్లు తెలిసింది. తాను కేవలం సలహా ఇచ్చే వాడినేని దానిని పాటించడం పాటించకపోవడం మీ ఇష్టమని వైసీపీ నేతలను ఉద్దేశించి అన్నట్లు సమాచారం. ఒక వ్యక్తి డబ్బు, ఇతర వనరులు పెట్టుకొని మంచి ఇల్లు కట్టుకోవాలి అనుకొన్నప్పుడు అతడు ఒక ఆర్కెటెక్, డిజైనర్‌ను సంప్రదిస్తాడని, డిజైనర్, ఆర్కెటెక్ సలహాలు పాటించి ఇల్లు కట్టుకొంటే డబ్బు వెచ్చినవాడిదే ఇల్లు అని పీకే పేర్కొన్నట్లు సమాచారం. అంత మాత్రానా సలమాలు, సూచనలు చేసిన ఆర్కెటెక్, డిజైనర్‌ది ఇల్లు సొంతం కాదు కదా అని పీకే ఉదాహరించినట్లు సమాచారం. ఈ తరహాలోనే మీ పార్టీ విజయం కోసం నా సలహాలు ఉంటాయని వాటిని పాటించడం, పాటించకపోవడం మీ ఇష్టమని పీకే స్పష్టంచేసినట్లు సమాచారం. గెలిస్తే మీరే అధికారంలో ఉంటారు అంతే కదా అన్నట్లు తెలిసింది.

మీ పార్టీకి వై.ఎస్. ప్రాణం...మూలం...? మంచి ఆదరణ ఉంది ప్రజల్లోకి దూసుకెళ్లండి–పీకే

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న గొప్ప బలం దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డియేనని ఆయనే మీకు ప్రాణం, మూలం అని వైసీపీ నేతలను ఉద్దేశించి ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. వై.ఎస్.అందించిన మంచి పాలనను ఇప్పటికీ ప్రతి ఇంట్లో స్మరించుకొంటూనే ఉన్నారని దానిని అనుకూలంగా మల్చుకొని పోతే వైసీపీ మరింత బలపడుతుందని పీకే ఆ పార్టీ నేతలకు స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది. వైసీపీ ఇచ్చే నవర్నాల పథకాలు, వై.ఎస్.పాలనను మరోసారి జనంలోకి తీసుకెళ్లే మీదే విజయం అని కూడా పీకే వారితో అన్నట్లు తెలుస్తోంది.

కేసుల ఉపసంహరణ రాజ్యాంగ విరుద్ధం : ఎమ్మెల్యే ఆళ్ల



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలపై నమోదైన కేసులను ఉపసంహరిస్తూ ప్రభుత్వం వివిధ తేదీల్లో జారీ చేసిన పలు జీవోలను సవాలు చేస్తూ ఉమ్మడి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. వీరిపై నమోదైన కేసులకు సంబంధించి పలు కోర్టుల్లో సాగుతున్న ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకోవాలని ఆయా కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆదేశిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించి, వాటిని కొట్టేయాలని కోరుతూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇందులో హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, పలు జిల్లాల కలెక్టర్‌లను ప్రతివాదులుగా పేర్కొన్నారు. వీరితో పాటు స్పీకర్ కోడెల శివప్రసాదరావు, ఉప ముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి, మంత్రులు సిద్దా రాఘవరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కింజరాపు అచ్చెన్నాయుడు, గంటా శ్రీనివాసరావు, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, టీవీ రామారావు, గొల్లపల్లి సూర్యారావు, దాట్ల సుబ్బరాజు, దాసరి బాలవర్ధన రావు, చింతమనేని ప్రభాకర్, ఎ.ఆనందరావు, ఎం.అశోక్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కరణం బలరాం, రెడ్డి సుబ్రహ్మణ్యంలతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు, కార్యకర్తలను కలిపి మొత్తం 274 మందిని వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చారు

మెట్రో, ఆర్డినరీ బస్సుల్లో చార్జీలు తగ్గింపు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ, విశాఖపట్నం నగరాల ప్రజలకు ఏపీఎస్‌ఆర్టీసీ శుభవార్త అందించింది. ఆయా నగరాల పరిధిలో సేవలందిస్తోన్న మెట్రో ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్డినరీ బస్సుల్లో కనీస ఛార్జీని రూ.7 నుంచి 5కు తగ్గించగా మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కనీస ఛార్జీ రూ.8 నుంచి 5కు తగ్గింది. ఏపీఎస్‌ఆర్టీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో రెండు నగరాల పరిదిలో తిరిగే ఆర్టీసీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుల్లో కనీస ఛార్జీలు రూ.5 కావడం విశేషం.

రోడ్డు రవాణా భద్రత కోసం ప్రత్యేక చర్యలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రోడ్డు రవాణా భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా ఒక నూతన విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనిలో ఆబ్కారీ, ఆర్ అండ్ బి, రవాణా, పోలీసు శాఖల అధికారులు ఉంటారని తెలిపారు. సోమవారం 4వ రాష్ట్ర రోడ్డు భద్రతా కౌన్సిల్ సమావేశం జరిగింది.

రాష్ట్రంలో 26వేల 837 కిలో మీటర్ల రోడ్లు ఉన్నాయని, అందులో 16 జాతీయ రహదారులు, 42 రాష్ట్ర రహదారులు, మిగిలనవి ప్రాంతీయ రోడ్లని మంత్రి తెలిపారు.

2016లో 22వేల 815 రోడ్డు ప్రమాదాలు జరిగా యని, 7వేల 227మంది మృత్యువాత పడగా 23 వేల మందికి గాయాలైనట్లు మంత్రి తెలిపారు. హైవేల మీద అనుమతులు లేని లిక్కర్ షాపులను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ప్రాజెక్టుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం సహా ఇతర ప్రాజెక్టుల పురోగతిపై సోమవారం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణానికి తలెత్తే ఇబ్బందులను తొలగించాలని, పనులు వేగంగా, సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జులై 21 నుంచి 31 వరకు ఏపీలో 15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైదని చంద్రబాబుకు షార్ అధికారులు వివరించారు. ఆగస్టు రెండోవారం నుంచి ఆశాజనకంగా వర్షాలు కురుస్తాయని షార్ అధికారులు చంద్రబాబుకు వివరించారు.

విజయవాడలో నిర్బంధ తనిఖీలు



విజయవాడ, సూర్య క్రైమ్ ప్రతినిధి : నేరాలను నియంత్రించేందుకు విజయవాడ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీపీ రామకృష్ణ నేతృత్వంలో శివారు ప్రాంతాల్లో పోలీసులు నిర్బంధ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జక్కంపూడిలోని వైఎస్‌ఆర్ కాలనీలో తనిఖీలు చేపట్టి అనుమానితుల్ని, పాత నేరస్థుల్ని అదుపులోకి తీసుకుని విచారించారు. భారీగా బలగాలు మోహరించి కాలనీలోని ఇళ్లల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. కాలనీలోకి వెళ్లే మార్గాలను మూసివేసి అనుమానితులను విచారించారు. ప్రతి ఇంటికి వెళ్లి నివాసితుల గుర్తింపుకార్డులు, వాహనాల ధృవపత్రాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ రామకృష్ణ తెలిపారు.

శిల్పా చక్రపాణితో వైసీపీ అభ్యర్థి భేటీ

వైసీపీలోకి శిల్పా చక్రపాణి రెడ్డి రానున్నారా ?



నంద్యాల, మేజర్‌న్యూస్‌: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మరోసారి రాజకీయ సమీకరణలు మారనున్నాయా...? టీడీపీని వీడి వైసీపీలో చేరి ఆ పార్టీ నంద్యాల ఉప ఎన్నికల అభ్యర్థిగా ఉన్న శిల్పా మోహన్‌రెడ్డి బాటలోనే ఆయన తమ్ముడు టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి నడవనున్నారా...? ప్రస్తుతం కర్నూలు రాజకీయాలలో సాగుతున్న చర్చ ఇది. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలోకి దిగిన శిల్పా మోహన్‌రెడ్డి సోమవారం తన సోదరుడు, టీడీపీ ఎమ్మెల్సీ అయిన శిల్పా చక్రపాణి రెడ్డిని కలిశారు. ఉప ఎన్నికల నేపథ్యంలో ధర్మం ప్రకారం తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అన్నాదమ్ములం ఇద్దరం చెరో పార్టీలో ఉండాల్సిన అవసరం ఏముందని కూడా సోదరుడిని అడిగినట్లు తెలిసింది. అనంతరం శిల్పా మోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తొలిసారి తన తమ్ముడు చక్రపాణిరెడ్డిని కలిసినట్లు తెలిపారు. అయితే, కొంత సమయం తీసుకొని ఆలోచించుకొని తన నిర్ణయం చెబుతానని బదులిచ్చినట్లు చెప్పారు. శిల్పా మోహన్‌రెడ్డి వైసీపీలో చేరిన తర్వాత ఆయన బాటలోనే టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి పయనిస్తారా అన్న ప్రచారం ఊపందుకొంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు కూడా శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొనలేదు. ఇప్పటికే శిల్పా చక్రపాణి రెడ్డి, భూమా అఖిల ప్రియల మధ్య అంతర్యుద్ధం జరుగుతోంది.

మిగులు విద్యుత్ దిశగా తెలంగాణ

ఎస్ఆర్‌పీసీ సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః విద్యుత్ సౌధలో దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ(ఎస్ఆర్‌పీసీ) సమావేశం జరిగింది. ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నా తక్షణం అందిపుచ్చుకునేలా సరళమైన పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. మిగులు, లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రాలకు ప్రయోజనం కలిగేలా ఒప్పందం ఉండాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి విధివిధానాలు రూపొందించేందుకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్ఆర్‌పీసీ చైర్మన్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ చొరవతోనే తెలంగాణలో విద్యుత్ రంగం ప్రగతి సాధించిందని స్పష్టం చేశారు. మిగులు విద్యుత్ దిశగా తెలంగాణ అడుగులు వేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. గతంలో విద్యుత్ సరిగా లేక వ్యవసాయ, గృహ, పరిశ్రమలు ఇబ్బంది పడ్డాయన్నారు.

ప్రముఖులను టార్గెట్ చేయడం భావ్యం కాదు : సినీ దర్శకుడు పీసీ ఆదిత్య

చీపురుపల్లి, సూర్య ప్రతినిధి : డ్రగ్స్ కేసులో సిట్ చేపడుతున్న విచారణ కేవలం సినీరంగానికే పరిమితం చేయడం సరికాదని సినీ దర్శకుడు పీ.సీ ఆదిత్య అన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో తన తదుపరి చిత్రానికి అనువైన ప్రదేశాలను చూసేందుకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. సిట్‌కు పట్టుబడ్డ కెల్విన్ చరవాణిలో 248 నంబర్లున్నాయని, అందులో 12మంది సినీ ప్రముఖులనే టార్గెట్ చేయడం భావ్యం కాదన్నారు. దీని మూలంగా సిట్ విచారణ ఎదుర్కొంటున్న వారి కుటుంబాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నాయన్నారు. తన తదుపరి చిత్రం మాదకద్రవ్యాలు, అశ్లీల దృశ్యాలకు యువత ఎలా బానిసలవుతున్నారో తెలిపే నేపథ్యంతో తెరకెక్కిస్తున్నట్లు ఆదిత్య చెప్పారు. ఆయన వెంట సహాయ దర్శకుడు శంకర్, సాంకేతిక బృందం ఉన్నారు.

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పద్మారావు తెలిపారు. సోమవారం కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయను మంత్రి పద్మారావు కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పేదలకు ఇళ్ల నిర్మాణ స్థలంపై దత్తాత్రేయతో చర్చించినట్లు తెలిపారు. లాలాపేట రైల్వే శాఖకు చెందిన 10 ఎకరాల స్థలాన్ని డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి ఇప్పించాల్సిందిగా దత్తాత్రేయని కోరినట్లు వెల్లడించారు. ఇండ్ల నిర్మాణానికి రైల్వే భూమిని ఇవ్వాలని రైల్వే మంత్రి సురేష్‌ప్రభును సీఎం కేసీఆర్ కోరినట్లు తెలిపారు. రైల్వే భూమిని ఇండ్ల నిర్మాణానికి ఇప్పించాలని దత్తాత్రేయను కోరానని పద్మారావు తెలిపారు. సురేష్ ప్రభును కలిసి రైల్వే భూమిపై చర్చిస్తానన్నారు. రైల్వే భూమి ఇచ్చినందుకు భూమికి భూమి లేదా డబ్బులైనా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆగస్టు 11న మరోసారి మంత్రి కేటీఆర్‌తో కలిసి సురేష్ ప్రభును కలువనున్నట్లు మంత్రి పద్మారావు తెలిపారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“అమెరికాను తోసిరాజని ప్రపంచంలో ఏకైక అగ్ర రాజ్యంగా భాసిల్లాలని ఆశిస్తున్న చైనా ఆగడాలకు అంతు లేకుండా పోతోంది. సరిహద్దుల ఉల్లం ఘనలను చైనా సైన్యం ఆపడం లేదు. చైనా సైన్యం మరొక సారి భారత సరి హద్దులను అతిక్రమించింది. సిక్కిం, భూటాన్, చైనాల సరిహద్దుల్లోని ట్రై జంక్షన్ డోక్లామ్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో మరొక సారి చైనా దళాలు భారత్‌లోకి దూసుకువచ్చాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా బారాహూతి ప్రాంతంలో జూలై 25న పది మంది చైనా సైనికులు అక్రమంగా ప్రవేశించారని సమాచారం. ఆ రోజు ఉదయం దాదాపు 9 గంటలకు 800 మీటర్ల నుంచి ఒక కిలో మీటర్ వరకు భారత భూభాగంలోకి చైనా సేనలు చొచ్చుకువచ్చారు. నెల రోజులకు పైగా డోక్లామ్‌లో ఉభయ దేశాల సేనలు భారీ ఎత్తున మోహరించిన సంగతి విదితమే. డోక్లామ్ నుంచి తమ సేనలను భారత్ ఉపసంహరించాలని చైనా కోరుతోంది. రెండు దేశాలు తమ సేనలను ఒకేసారి ఉపసంహరించాలని భారత్ వాదిస్తోంది.”

శృతి మించిన చైనా ఆగడాలు

అమెరికాను తోసిరాజని ప్రపంచంలో ఏకైక అగ్ర రాజ్యంగా భాసిల్లాలని ఆశిస్తున్న చైనా ఆగడాలకు అంతు లేకుండా పోతోంది. సరిహద్దుల ఉల్లం ఘనలను చైనా సైన్యం ఆపడం లేదు. చైనా సైన్యం మరొక సారి భారత సరి హద్దులను అతిక్రమించింది. సిక్కిం, భూటాన్, చైనాల సరిహద్దుల్లోని ట్రై జంక్షన్ డోక్లామ్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో మరొక సారి చైనా దళాలు భారత్‌లోకి దూసుకువచ్చాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా బారాహూతి ప్రాంతంలో జూలై 25న పది మంది చైనా సైనికులు అక్రమంగా ప్రవేశించారని సమాచారం. ఆ రోజు ఉదయం దాదాపు 9 గంటలకు 800 మీటర్ల నుంచి ఒక కిలో మీటర్ వరకు భారత భూభాగంలోకి చైనా సేనలు చొచ్చుకువచ్చారు. నెల రోజులకు పైగా డోక్లామ్‌లో ఉభయ దేశాల సేనలు భారీ ఎత్తున మోహరించిన సంగతి విదితమే. డోక్లామ్ నుంచి తమ సేనలను భారత్ ఉపసంహరించాలని చైనా కోరుతోంది. రెండు దేశాలు తమ సేనలను ఒకేసారి ఉపసంహరించాలని భారత్ వాదిస్తోంది. డోక్లామ్ సమస్య పరిష్కారం కాక ముందే చమోలీ జిల్లాలోకి చైనీయులు చొచ్చుకురావడంపై సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు భారత్‌లోకి రావడం తిరిగి వెళ్లడం తదితర చర్యలకు పూనుకోవడం ద్వారా చైనా మైండ్ గేమ్‌కు పాల్పడుతోందని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత జాతీయ భద్రత వ్యవహారాల సలహాదారు (ఎన్ఎస్ఎ) అజిత్ దోవల్ చైనా పర్యటనలో ఉండగా ఈ ఘటన సంభవించడం గమనార్హం. బ్రిక్స్ దేశాల ఎన్ఎస్ఎల సమావేశం కోసం దోవల్ చైనా వెళ్లారు. అక్కడ ఆయన చైనా ఎన్ ఎస్ఎతోను, అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తోను చర్చలు జరిపారు. ఆయన చైనా సేనల సరిహద్దు ఉల్లంఘన గురించి గట్టిగా చెప్పారో లేదో వివరాలు వెల్లడి కాలేదు. కాని చైనా తన దుందుడుకు ధోరణిని మాత్రం విడనాడడం లేదు. చైనా సేనలు గతంలోను ఇదే విధంగా ప్రవర్తించాయి. కొన్ని రోజుల క్రితం బారాహూతి ప్రాంతంలోకి చైనా సైన్యం రావడంతో స్థానిక జిల్లా యంత్రాంగం, ఐటిబిపి దళాలు రంగంలోకి దిగి వెళ్లిపోవలసిందిగా కోరాయి. కొన్ని రోజుల చర్చల అనంతరం చైనీయులు వెనక్కు వెళ్లిపోయారు. ఇటీవలే చైనా వైమానిక దళానికి చెందిన ఒక హెలి కాప్టర్ భారత గగనతలంలోకి వచ్చి చక్కర్లు కొట్టింది. కొంత సేపటికి అది వెళ్లిపోయింది. తాజా సంఘటనపై వ్యాఖ్యానించడానికి భారత సైన్యం నిరాకరించింది. సరి హద్దు గురించి వేర్వేరు భావనలు ఉన్న కారణంగానే చొరబాట్లు జరుగుతున్నా యని అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. కాశ్మీర్‌లోని లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు చైనా తో సుదీర్ఘమైన సరిహద్దు ఉంది. అందులో దాదాపు 350 కిలో మీటర్ల సరిహద్దు ఉత్తరాఖండ్, చైనా మధ్య ఉంది. అయితే, కేవలం సిక్కింలోనే రెండు దేశాలు సరిహద్దును అధికారికంగా గుర్తించాయి. బ్రిటిష్ పాలనలో చైనా, బ్రిటిష్ ఇండియా మధ్య మెక్‌మోహన్ రేఖను సరిహద్దుగా గుర్తించారు. 1950 తరువాత చైనా ఆ రేఖను గుర్తించడం లేదు. ఏకంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని ఎక్కువ భాగం తమదేనని చైనా వాదిస్తుండడం విశేషం. చైనా సరిహద్దుల్లో రోడ్ల నిర్మాణంతో పాటు సైనిక స్థావరాలను నెలకొల్పి అధునాతన ఆయుధాలను నిల్వ చేయాలని రక్షణ రంగ నిపుణులు సూచిస్తున్నారు. సిక్కింపై కన్ను వేసిన చైనా ఆ రాష్ట్రాన్ని ఎలా అయినా తన వశం చేసుకోవాలని సరిహద్దు విషయమై బెదరింపులకు దిగుతోంది. వాస్తవానికి నేపాల్, భూటాన్ వలె స్వతంత్ర దేశంగా ఉన్న సిక్కిం తమ ప్రజల అంగీకారంతో భారత్‌లో ఒక రాష్ట్రంగా మారినప్పుడు మన ప్రభుత్వం ఒత్తిడిపైనే ఆ మార్పు జరిగిందని చైనా ఆరోపించింది. అప్పటి నుంచి ఆ ప్రాంతంలో చైనా కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉన్నది. సిక్కిం సమీపంలోని భారత్, భూటాన్, టిబెట్ ప్రాంతాలకు ట్రై జంక్షన్‌గా ఉన్న డోక్లాం ప్రాంతంలో రెండు దేశాల బలగాలూ మోహరించి, యుద్ధ వాతావరణం ఏర్పడిన వేళ, చైనా ఎంతగా హెచ్చరిస్తు న్నా వెనుకంజ వేయ రాదని భారత్ భావిస్తోంది. ఇక్కడి నుంచి ప్రవహిస్తూ బ్రహ్మపుత్రలో కలిసే జల్ ధాకా, తోర్సా నదులపై హైడల్ ప్రాజెక్టులను, వాటిని కలిపేందుకు రహదారులను చైనా నిర్మించాలని భావిస్తున్న సంగతి విదితమే. ఈ ప్రాంతం తమదేనని కూడా ఆ దేశం వాదిస్తోంది. ఆ ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని చెబుతున్న ఇండియా అక్కడ జరుపుతున్న రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. భారత్– భూటాన్– టిబెట్ కూడలిలోని డోక్లామ్ ప్రాంతంలో భారత, చైనా సైనికుల మధ్య క్రితం వారం చివరి నుంచి కొనసాగుతున్న ఘర్షణ సడలే సూచనలు కనిపించడం లేదు. ఈ ప్రతిష్టంభనకు నెపాన్ని భారత సైనికులపైకి చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ నెట్టివేయడం వీటికి మరింత బలం చేకూరుస్తున్నది. అయితే, భారత విదే శాంగ మంత్రిత్వశాఖ ఈ అంశంపై ఇంత వరకు స్పందించలేదు. అంటే, రెండు దేశాల మధ్య మాటల యుద్ధాన్ని తీవ్రం చేయడం విదేశాంగ మంత్రిత్వ శాఖకు ఇష్టం లేకపోవచ్చు. చైనా ప్రభుత్వంతో చర్చలకు తెర వెనుక ప్రయత్నా లను మంత్రిత్వశాఖ కోరుకుంటున్నట్లున్నది. ఇది పరిణతితో కూడిన వైఖరి. అయితే, చైనా ప్రభుత్వం ఇటీవలి కాలంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆంగ్ల దినపత్రిక ‘గ్లోబల్ టైమ్స్’లో భారత వ్యతిరేక కథనాలు వచ్చేలా ప్రోత్సహిస్తోంది. ఆ పత్రిక భారత్‌పై దుష్ప్రచార వేదికగా మారిపోయింది. ఏమాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా దానిని మరింత పెంచి ఆ పత్రిక భారత వ్యతిరేకతను శ్రుతి మించేలా చేస్తోంది. భారత్ గతాన్ని (1962 చైనాతో యుద్ధం) మరచిపోకుండా మెదలాలని, వెంటనే సిక్కింలోని డాంగ్‌లాంగ్ ప్రాంతం నుంచి తన సైనికులను విరమించుకోవాలని చైనా హెచ్చరించింది. లేదంటే ఉభయ దేశాల మధ్య ఉన్న సరిహద్దు సమస్యల విషయంలో జరపవలసిన చర్చలపై ముందుకు వెళ్లే ప్రసక్తి లేదని చైనా స్పష్టం చేసింది. భారత సైనికులు సరిహద్దులు దాటి చైనా భూభాగంలోకి చొరబ డ్డారని చైనా ప్రభుత్వ అధికారి ఒకరు ఆరోపిస్తూ అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలను కూడా మీడియా సమక్షంలో ప్రదర్శించారు. ఈ ఫోటోలను తమ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచుతామని ఆయన చెప్పారు. తమ రోడ్డు నిర్మాణంపై భారత్ వైపు నుంచి నిరసనలు వ్యక్తం కాకపోయినప్పటికీ ఆ నిరసనలకు చైనీస్ పక్షం అభ్యంతరాలు లేవదీయడం హాస్యాస్పదం. భారత్ సరిహద్దు వద్ద తమ భూభాగంలో రోడ్లు, వంతెనలు నిర్మించవద్దని హెచ్చరిస్తూ చైనీయులు ప్రకటనలు గుప్పించని రోజు అంటూ ఉండడం లేదు. చైనా శక్తిమంతమైన దేశమనేది కాదనలేం. కాని తన భద్రతకు ఏదో ముప్పు వాటిల్లుతోంది అంటూ ఆ విధంగా వ్యవహరించడం మాత్రం సబబు కాదు. అయినా మీడియాలో ప్రచారం ద్వారా ఊదరగొట్టే బదులు రెండు దేశాల ప్రభుత్వాలు అత్యున్నత స్థాయిలో చర్చలకు మార్గాలను అన్వేషించడం మంచిది.

కోవింద్ స్ఫూర్తిగా ఒక దృశ్యం, వెయ్యి వాఖ్యలు



కంచర్ల శ్రీనివాస్

- దళితులలకు గర్వకారణం
- రాష్ట్రపతిగా కోవింద్‌కు దక్కిన గౌరవం
- ప్రతిచోటా కోవింద్ చర్చే
- దళితుడికి దక్కిన అత్యున్నత పదవి
- కులం ప్రధానం కాదు చదువే ప్రధానం

నూతన రాష్ట్రపతి రాం నాథ్ కోవింద్ కు కేసీఆర్ తన ఎంపీలతో కలిసి వంగి వంగి నమస్కరిస్తున్న దృశ్యం దేశ వ్యాప్త సాధారణ నిమ్న జనానికి ఆనందం కలిగించింది.. వార్తా పత్రికల్లో ప్రచురిత మైన ఈ చిత్రం పల్లెల్లో పామరులైన దళితులను సైతం ఆకర్షించింది.. వెయ్యి వాక్యాల సమమైన ఒక దృశ్యానికి చదువుతో పని లేదుకదా... చిత్రంలో భావం పెత్తం దారి పాలిత కులాలు పీడిత వర్గ ప్రతినిధికి నమస్కరించటమేనని వారి ఆనంద సంకేతం.. ఆ దృశ్యం పై టీ కొట్లు, పాన్ దుకాణాలు తదిర జనం చేరే ప్రతి చోటా చర్చ నీయాంశం అయ్యింది.. ముఖ్య మంత్రి కేసీఆర్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నూతన రాష్ట్రపతిని కలిసి మర్యాదపూర్వకంగా నమస్కరిస్తున్న దృశ్యం మీడియాలో ప్రచురితం కావటం ఈ చర్చకు దారితీసింది.. గ్రామంలో తాము నడిచి వెళుతుండగా అగ్ర కుల దొర తమకు నమస్కరించిన చందంగా ఊహించుకుంటున్నారు.. అత్యున్నత పదవిలో తమ ప్రతినిధి ఉండటం వల్ల ఇక కుల వివక్ష తగ్గుతుంది సమ దృష్టి అలవడుతుంది అని అభిప్రాయపడుతున్నారు..

అయితే దళిత మేధావులు విద్యావంతులు మాత్రం ఆ సీన్ కంత సీన్ లేదు అని కొట్టిపారేస్తున్నారు..ఆ చిత్రాన్ని ఒక సీఎం తన ఎంపీలతో కలిసి రాష్ట్రపతికి మర్యాదపూర్వక నమస్కారంగానే చూడాలి తప్ప ఒక దళితుడికి దొర నమస్కరించటంగా చూడకూడదని హితవు పలుకుతున్నారు.. దళిత అణగారిన కులాలు రాజ్యాధికారం దిశగా సాగిస్తున్న పోరాటానికి ఆ చిత్రం తాలూకు ఆనందం అవరోధం అవుతుందని చెపుతున్నారు..కెమెరా కంటి రెప్పపాటు దృశ్యాన్ని శాశ్వతంగా భావించటం తగదంటున్నారు..

దళిత మేధావుల ఖండన కొందరు అగ్ర కుల చదువరులకు అభ్యంతరంగా తోచింది. వివక్షను వ్యక్తి లేదా కొందరు వ్యక్తుల విచక్షణగానే భావించాలి తప్ప అగ్ర కులాలన్నింటికి గంప గుత్తగా ఆపాదించటం తగదని వాదిస్తున్నారు. దళితులను ఆదరించిన అగ్రవర్ణాల వారు సంఘశ్రేయస్సుకు కృషి సల్పిన, త్యాగం చూపిన అగ్ర వర్ణ సంస్కర్తలనూ విస్మరించొద్దంటున్నారు. ఎవరి వాదన ఎలా ఉన్నా వివక్షను అసమానతను అధిగమించే అస్త్రం విజ్ఞానమే అన్నది వాస్తవం. నాటి అంబేద్కర్ నుండి నేటి కోవిద్ వరకూ కులం అవరోధం కాకుండా మేధావులకు పట్టం కట్టింది కూడా మనదేశమే అన్న సత్యం అంగీకరించాలి. విద్య అవిద్యల మధ్య మొలిచిన శత్రురేఖ కులాల మధ్య అంతరంగా వేళ్ళూనుకుందనటంలో అతిశయోక్తి లేదు..చరిత్ర మను సంస్కృతి విష బోధన దుష్ఫలితంగా కొన్ని కులాల వారు చదువుకు దూరం అయ్యారు. ఈ పరిస్థితుల ఫలితంగా సామాజిక హెచ్చుతగ్గులు విస్తరించాయి..చదువు లేకపోవటమే వెనుకబాటుకు అసలుకారణం రోహిత్ వేముల విద్యాధికుడు దళిత మేధావి అయినప్పటికీ విశ్వవిద్యాలయంలో కుల వివక్ష ఎదురైన బాధాకర సంఘటన ఉంది అయితే చదువు నేర్చిన దళితులు సాధ్యమైనంత వరకు వివక్షను అధిగమించ గలుగుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర పతి విషయం తీసుకుంటే.. 71 ఏళ్ళ రాం నాథ్ కోవింద్ ఉన్నత విద్యావంతుడు .1945 అక్టోబర్ 1 న ఉత్తర్ ప్రదేశ్ లోని కాన్‌పూర్ జిల్లా పారౌంఖ్ గ్రామంలో దళితవర్గమైన కోలీ కుటుంబం లో జన్మించారు..కాన్ పూర్ విశ్వవిద్యాలయం నుండి బీకాం, ఎల్ ఎల్ బీ చదువు పూర్తి చేశారు అంతటితో సంతృప్తి చెందని ఆయన ఆ తరువాత సివిల్స్ ఉత్తీర్ణులయ్యారు..ఒక వైపు న్యాయ వాద లో కొనసాగుతూనే మరో వైపు తన వర్గ చైతన్యం కోసం పాటు పడ్డారు. జాతీయ కోలీసమాజ్ ప్రధాన కార్యదర్శిగా 1971 నుండి 75 వరకు పనిచేశారు. కోలీ కుటుంబాల్లో ఎందరో దళితులు జన్మించారు కానీ కోవింద్ మాత్రమే అసమానతను ఎందుకు అధిగమించగలిగాడు



కోవింద్ కు గల ఉన్నత విద్య, దానివల్ల అలవడిన మేధోశక్తి. విశేష ప్రతిభ కారణంగా ఆయన జాతీయ స్థయిలో గుర్తించ బడ్డాడు. రాజ్య సభ సభ్యుడిగా, లక్నో లోని అంబేద్కర్ విశ్వవిద్యాలయం బోర్డ్ సభ్యుడిగా, ఐఐ ఎం కలకత్తా పాలకమండలి సభ్యుడిగా పనిచేసే అవకాశం పొందారు. తనకు లభించిన పదవులతో దళిత గిరిజన బీసీ ల అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. 1997లో నాటి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రయోజనాలకు భంగకరంగా మరటంతో కోవింద్ పోరాటం సాగించారు. రాజ్యాంగ సవరణల ద్వారా ఆ ఉత్తర్వులు రద్దయ్యే వరకు ఉద్యమించారు. ఇప్పుడు ఈ విషయాలు ఎందుకంటే విద్య వివక్షతను దూరం చేస్తుంది. ఇప్పటికే విద్యావంతులైన దళిత మేధావులు తమ జాతిని విద్యా చైతన్యం దిశగా నడిపేందుకు కోవింద్ ఆదర్శంగా నిలుస్తారని... నిమ్న కులంలో పుట్టినా అగ్ర కులాల గౌరవాన్ని ఎలా పొందవచ్చో పైన ఉదహరించిన చిత్రం ప్రేరేపితంగా ఉంటుందని... దళితులు సైతం వివక్షను అదిగమించేందుకు తమకు తాముగా గౌరవం సాధించేందుకు అవసరమైన కృషి చేయటం.. దళిత కుల సంఘాలు అగ్ర కులాలను మను సంస్కృతిని నిందిస్తూ కాలం గడపకుండా తమ వారిలో విద్యా చైతన్యం అధికమయ్యేందుకు కృసి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ఎందుకంటే.. ఈ లౌకిక దేశంలో ఉండాల్సింది మనుషులు మాత్రమే మనువు, మను ప్రభోద కుల భేదాలు కాదు.

సర్కారు సదువు సాగేదెలా !

చింత ఎల్లస్వామి : 9908186025

- యూనివర్సిటీలలో అధ్యాపకుల కొరత
- మూసివేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు
- కళాశాలల్లో ఫీజుల పెంపుతో ఇబ్బంది
- ఉపాధ్యాయ పోస్టుల ఊసే లేదు
- ప్రైవేటీకరణ వైపుగా ప్రభుత్వ విద్య

తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది ఒకప్పుడు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన వ్యక్తులు ఎంతో మంది మెదావులుగా తయారయ్యారు. నేడు అలాంటి విద్యా సంస్థలు ప్రభుత్వ విధానాల ద్వారా నిర్వీర్యం అవుతున్నాయి. భవిష్యత్ లో విద్యా ప్రవేటికారణ అయ్యే ప్రమాదం ఉంది.


ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు నిర్లక్షానికి నికి గురయ్యాయి,పాఠశాల నుండి యూనివర్సిటీ ల వరకు ఇదే నిర్లక్షం కొనసాగుతున్నది. రాష్ట్రం ఏర్పాటు అయితే ఇక్కడి విద్యా వ్యవస్థ పటిష్టం అవుతుందని యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని ఆశించి ప్రజలు, యువత ఉద్యమం చేశారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడానికి విద్యా శాఖ లో ఏ ఒక్క చర్యను చేపట్టలేదు ఈ మూడేండ్ల పాలనలో ఏ ఒక్క నియామకం చేపట్టాక పోవటం దీనికి నిదర్శనం.

ముఖ్యంగాఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల చదవటం జరుగుతుంది ఈ పాఠశాల లా పరిస్థితి చాలా దారుణంగా ఉంది. పిల్లలు ఉన్న చోట ఉపాధ్యాయులు లేరు, ఉపాధ్యాయులు ఉన్న చోట పిల్లలు లేరు.ఒక ప్రక్క ఉపాధ్యాయుల ఖాళీల లేవు అంటూనే రెండేళ్ల నుండి విద్య వాలంటీర్లను నియమిస్తుంది గత మూడేండ్ల నుండి ఉపాధ్యాయుల నియామకం చెపాటు తమని దాదాపుగా 30 సార్లు మన విద్యాశాఖ మంత్రి చెప్పటం జరిగింది.

8300పోస్టులకు ప్రకటన ఇస్తామని చెప్పి ఇవాళ భర్తీ కష్టమేనని చెప్పటం నిరుద్యోగులను మోసం చేయటమే,ఇన్ని ఖాళీలు ఉన్నప్పుడు విద్య ఎలా అభి వృద్ధి చెందుతుందో ప్రభుత్వమే చెప్పాలి. విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచాలో ఆలోచించాల్సిన ప్రభుత్వం ఇప్పుడు ఎన్ని పాఠశాల ను మూసివేయాలో ఆలో చిస్తుంది. సుమారు 4600 పాఠశాలలను హేతుబద్దీకరణ పెరు తో పిల్లలు లేరన్న సాకుతో తన ఆర్థిక భారాన్ని తగించుకోవాలని చూస్తుంది. ఇది వెంటనే విరంచుకోవాలి నేడు ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉంటున్నారు ఈ పాఠశాలు తీసివేయటం ద్వారా బడి మానివేసే పిల్లల శాతం పెరుగుతుంది.ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్ని సమస్యను చూసిన తల్లిదండ్రులు అప్పులు చేసయినా ప్రేవేట్ పాఠశాలకు పంపిస్తున్నారు. పాఠశాల పర్యవేక్షణ కరువయ్యింది. రాష్ట్ర లో ఏ ఒక్క మండలానికి విధ్యాధికారి లేదు. మరి ప్రభుత్వ పాఠశాలలు ఎలా బలోపేతం అవుతాయో ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలి.పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాల లో చదువుకోవడం కోసం విద్యాహక్కు చట్టం కల్పిస్తే అది అమలుకు నోచుకోలేదు, మాధ్యమిక విద్యను కార్పొరేట్ శక్తులు శాశిస్తున్నాయ్ .విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలో చదవాలని ఉన్న అక్కడ ప్రభుత్వ కళాశాల పరిస్థితి బాగా లేక అప్పు చేసి ప్రేవేట్ కళాశాలో చదువు తున్నారు. దాదాపు 4500 లెక్చరర్ పోస్టులు ఖాళీలు ఉన్నా ఇంత వరకు నింపటం లేదు.ఈ ఏడాది నుండి ఇంటర్ ప్రవేశాలను ఆన్ లైన్ ద్వారా నింపుతామని చెప్పిన విద్యాశాఖ మంత్రి వారి కి తల్లొగిన ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం కూడా పాత విధానాన్ని కొనసాగిస్తున్నట్లుగా ప్రకటించారు. ఇంటర్ విద్యను మొత్తం రెండు మూడు విద్యా సంస్థలు శశిస్తున్నాయ్ ,అటు ప్రభుత్వం, అధికారులు కార్పొరేట్ యజమానులకు తొత్తుగా వ్యవరిస్తున్నారు.అధిక ఫీజు ను తట్టుకోలేక ఒత్తిడితో ఎంతో మంది విద్యార్థులు తమ తనువును చలించినరు.ఇంటర్ విద్య పటిష్టం అవ్వాలి అంటే ఇంటర్ ప్రవేశాలు ఈ ఏడాది నుంచి జరపాలి.ప్రభుత్వ కళాశాలలో మౌళిక సదుపాయాలు కల్పిచాలి ,ప్రేవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలను అభివృద్ధి చేయాలి.ఇందులో చదివే విద్యార్థులకు స్కాలర్ షిప్ ఎక్కువ ఇవ్వాలి.

గతఏడాది నుండి డిగ్రీ ప్రవేశాలు ఆన్ లైన్ ద్వార నింపటం జరుగుతుంది. ఇది మంచి మార్పు దీనితో ప్రక్షాళన ప్రారంభిం అయ్యింది అని అందరు ఆశించారు గత సంవత్సరం కొన్ని కళాశాలు ప్రభుత్వ నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయటం జరిగింది. అలాంటి వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు, గత సంవత్సరం విద్యార్థులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ ఏడాది కూడా అవ్వే సమస్యలు పునరావృతం అయ్యాయి.ఈ ఏడాది యజమాన్యాల ఒత్తిడి మేరకు ఫీజులు పెంచటం జరిగింది .ఇంత కరువు పరిస్థితుల్లో పెంచిన ఫీజులు ఎలా చెల్లిస్తారో ప్రభుత్వం ఆలోచించాల్సింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చాలా అధ్యాపకుల పోస్టులు ఖాళీలు ఉన్నాయి వాటిని ఇంతవరకు నింపలేదు.ఏ ఒక్క కళాశాలో సరిఅయిన సౌకర్యాలు లేవు మరి విద్యార్థులు ఎలా కళాశాలల్లో చేరుతారో ప్రభుత్వం ఆలోచించాలి.

తెలంగాణ లోని యూనివర్సిటీ ల పరిస్థితి చాలా దారుణం గా ఉంది. యూనివర్సిటీ లు ఇప్పుడు నిరుద్యోగులకు కేంద్రాలుగా మారాయి. రెండేండ్లుగా వీసి ని నియంచకుండా యూనివర్సిటీల పతనానికి నాంది పలికింది



యూనివర్సిటీల కు సరిపడా నిధులు ఇవ్వకుండా నూతన నియామకాలు లేకుండా అలసత్వాని చూపుతుంది. ఈ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం వస్తే ఓయూ హార్వర్డ్ యూనివర్సిటీ ల ,కేయూ కేంబ్రిడ్జీ యూనివర్సిటీలా మారుతుంది అని ఇక్కడి విద్యార్థులు ఆశించారు.కానీ వారి ఆశలు ఆడివాశలయ్యాయి. ముఖ్యంగా అన్ని యూనివర్సిటీ లు అధ్యాపకులు లేకుండా సతమతం అవుతున్నాయి .వందఏండ్లు పూర్తి చేసుకున్న ఓయూ లో 1564 మంది అధ్యాపకులు అవసరం ఉంటే ప్రస్తుతం585 మంది మాత్రమే ఉన్నారు.ఇక్కడ చదివిన విద్యార్ధి కేవలం పట్టా చేత పట్టుకొని పోతున్నరు తప్పితే ,ప్రతిభ చేత పట్టుకొని పోవటం లేదు. ఒకప్పుడు అగ్రగామిగా ఉన్న యూనివర్సిటీ ఇప్పుడు 23వ స్థానానికి దిగజారింది .ఇంకా మిగిలిన యూనివర్సిటీ ల పరిస్థితి గురించి చెప్పనక్కర లెదు. ప్రస్తుతం యూనివర్సిటీ ఖాళీల పైన స్పందించిన ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం ప్రారంభించడానికి ముందే భర్తీ చేయాలి లేకుంటే విద్యార్థులు చాలా నష్టపోయే ప్రమాదం ఉంది .ఇంకా నిధులు పెంచాలి ,నూతన భవనాలను నిర్మాణం చేయాలి.అప్పుడే అన్ని యూనివర్సిటీ లు అభివృద్ధి చెందుతాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంది ఈ పరిస్తితి చూడటానికి కాదు,ప్రభుత్వ పాఠశాలల పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముందుగా ఉపాధ్యాయ ఖాళీల ను భర్తీ చెయ్యాలి,పాఠశాల స్థాయినుంచి ప్రభుత్వ విద్యను పటిష్ఠం చేసుకుంటూ రావాలి ధనవంతులు ఎక్కడైనా చదువుతారు,పేద పిల్లలకు ప్రభుత్వ విద్యా సంస్థలు దిక్కు . అందుకు వాటిని బాగుచేసే దిశ గా ప్రభుత్వం అడుగులు వేయాలి.

సూర్యలేఖ

నీతి(శ్) వీర - నేతి బీర

బీహార్ లో మహాకూటమి కి మంగళం పాడి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, జేడీయూ నేత నితీశ్, కమలం నీడ చేరడం ఊహించిన పరిణామమే.గత కొన్ని నెలలుగా బీజేపీ తో ఆయన సఖ్యంగా మెలుగుతూ రావడం,తనకు మద్దతిచ్చి,కలిసి కాపురం చేస్తున్న లాలూ పార్టీతో ఎడమొహం పెడమొ హంగా ఉండడం లోక విదితమే.కమలం నీడ కోరుకోవడం ఆయన అవసరమే కావొచ్చు,రాజకీయంగా తప్పు కాకపోవచ్చు కానీ అందుకు చూపిన కారణాలు మాత్రం ఏమాత్రం నమ్మదగినవి కావు.లాలూ లాంతరు నిండా మసి మరకలే అన్నవి ఈ రోజు తెలిసిన నిజాలు కావు. గతంలో నితీశ్ అదే లాంతరు వెలుగులో ముఖ్యమంత్రి పీఠానికి దారి చూసుకొన్నారు. ఇప్పుడు తన స్వంత రాజకీయ వ్యూహానికి అను గుణంగా ఆలోచించినప్పుడు అవే మరకలు భరింపరానివిగా కనబడ్డమే వింత. ఏ క్షణం అయితే నేమి అవినీతి కి దూరంగా జరగడం అభినంద`నీయమే అయినా తన అవకాశవాదానికి నైతిక రంగు పులమడమే అభ్యంతరకరం. కేవలం అవకాశవాదం పునాదులపై ఏర్పడిన పొత్తులు ఇలానే ఉంటాయి. బీహారు మహాకూటమి ప్రయోగం ఇలా విఫల మవ్వడం ప్రతిపక్షాలకు ఒక గుణపాఠం. 'మోడీని, బీజేపీని ఆడిపోసు కొంటే చాలు, ఆటోమేటిక్ గా తమ బలం పెరుగుతుందన్న భ్రమల్ని పెద్ద పార్టీలు వదిలించుకోవాలి.బలమైన అధికార పక్షానికి దీటుగా బలమైన ప్రతిపక్షముంటేనే ప్రజాస్వామ్యానికి మంచిది.

–డా. డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపి,పార్వతీపురం.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 1

జననాలు

1921: దేవరకొండ బాలగంగాధర తిలక్, ఆధునిక తెలుగుకవి.

1933: డోమ్ డెలూయిస్, అమెరికన్ సినిమా నటుడు.

1935: ఏ.బి.కె. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు.

మరణాలు

1920: బాలగంగాధర తిలక్, భారత జాతీయోద్యమ నాయకుడు.

1936: వావిలికొలను సుబ్బారావు, ఆంధ్ర పండితులు, భక్తి సంజీవని మాసపత్రిక సంపాదకులు.

వావిలికొలను సుబ్బారావు


ఆంధ్ర వాల్మీకి వావిలికొలను సుబ్బారావు (జనవరి 23, 1863 – ఆగష్టు 1, 1936) వాసుదాసుగారు. గ్రాంథికవాది. కందుకూరి వీరేశలింగం పంతులు తర్వాత, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఆంధ్ర పండితులుగా 1904–1920 మధ్యకాలంలో పనిచేశారు. భక్తి సంజీవని మాసపత్రిక సంపాదకులు. ధర్మసమాజాన్ని స్థాపించారు. రామాయణము ఆంధ్రీకరించి ఆంధ్ర వాల్మీకి బిరుదు పొందారు. ఒంటిమిట్టలోని కోదండ రామాలయాన్ని పునరుద్ధరించడానికి ఒక కొబ్బరి చిప్పను బిక్షా పాత్రగా విరాళాలను పోగు చేశారు, టెంకాయ చిప్ప శతకాన్ని రచించారు. గిడుగు వారి వ్యావహారిక భాష వల్ల తెలుగు సాహిత్యానికి అపకారం జరుగుతుందని పండితుల్లో అలజడి బయలుదేరి మద్రాసులో జయంతి రామయ్య పంతులు అధ్యక్షతన ఆంధ్ర సాహిత్య పరిషత్తు ఏర్పడింది.

తిలక్



బాలగంగాధర తిలక్ /బలవంత్ గంగాధర్ తిలక్ (జూలై 23, 1856 – ఆగష్టు 1, 1920) ని భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు. ఆయనకు ముందు జాతీయోద్యమం లేదని కాదు. కానీ ఆయన జాతీయోద్యమాన్ని కొత్తదారులు పట్టించాడు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల్ని ఆ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో ఆయన పాత్ర అద్వితీయమైనది. అందుకే ఆయన్ను భారతదేశంలో బ్రిటిష్ ప్రభు త్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడుగా భావిస్తారు. ఈయనకు లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది. ఆయన పాశ్చాత్య విద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. అది భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చే విధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం ఆయనది.

ఏబికె ప్రసాద్



ఏ.బి.కె. ప్రసాద్ పూర్తి పేరు అన్నె భవానీ కోటేశ్వర ప్రసాద్. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు. ఈయన 1935, ఆగస్టు 1 వ తేదీన కృష్ణాజిల్లా ఉయ్యూరులో వుట్టారు. నాగపూర్‌లో ఎం.ఎ చదువుతూ అక్కడ తెలుగువారు జరుపుకునే సాంస్కృతిక కార్యక్రమా లను విశాలాంధ్ర పత్రికకు రిపోర్ట్ చేసే వారు. తొలి ఉద్యోగం విజయ వాడ (1958) విశాలాంధ్రలో సబ్‌ఎడిటర్. తెలుగు భాషకు ప్రాచీనహోదా దక్కించటంలో తెలుగు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా, ప్రముఖ పాత్రికేయులు ఏ.బి.కె.ప్రసాద్ చేసిన కృూషి ప్రశంసనీయం. కేంద్రంలో ఉన్న కమిటీకి నివేదికలు ఇవ్వడం, సచివాలయంలో సంప్రదింపులు జరపడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడితేవడంలో ఏ.బి.కె.ప్రసాద్ కీలక పాత్ర వహించారు. ప్రాచీన హోదాకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తూ, తెలుగు భాష ప్రాచుర్యానికి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ మధ్యనే తెలుగు భాషా పతాకాన్ని రూపకల్పన చేసి ఆవిష్కరింపజేశారు. సరిగ్గా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవానికి ఒకరోజు ముందు కేంద్ర ప్రభుత్వం పాచీన హోదా కల్పించడంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొంది.



పిల్లల చదువుకయ్యే ఖర్చు సగటున రూ. 12 లక్షలు

ముంబై: భారతీయులు తమ పిల్లల చదువు కోసం సగటున రూ.12.22లక్షలు ఖర్చు పెడుతున్నట్లు ఓ సర్వే ద్వారా తేలింది. ప్రాథమిక విద్య దగ్గర నుంచి డిగ్రీ స్థాయి వరకూ తమ పిల్లల చదువు కోసం సుమారు 18,909 డాలర్లు ఖర్చు చేస్తున్నారు. పాఠశాల, విశ్వవిద్యాలయం ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, రవాణా సదుపాయం, విద్యార్థుల వసతి కోసం అన్నింటినీ కలిపితే అంత ఖర్చు అవుతున్నట్లు హెచ్ఎస్‌బీసీ ఫైయర్ అండ్ ఫైయర్ పేరుతో నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. హాంకాంగ్‌లో తల్లిదండ్రులు 1,32,161 డాలర్లు ఖర్చు పెడుతుండగా, యూఏఈలో 99,378 డాలర్లు, సింగపూర్‌లో 70,939 డాలర్లు ఖర్చు పెడుతున్నారు. ఈ సర్వేను దాదావు 15 దేశాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరిపారు. ఆస్ట్రేలియా, కెనడా, చైనా, ఈజిప్టు, ఫ్రాన్స్, హాంకాంగ్, భారత్, ఇండోనేషియా, మలేషియా, మెక్సికో, సింగపూర్, తైవాన్, యూఏఈ, యూకే, అమెరికా దేశాల్లో ఈ సర్వే నిర్వహించారు. దాదావు 8,481 మంది తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించారు. 15 దేశాల సర్వేలో భారత్ 13వ స్థానంలో ఉండగా ఈజిప్టు(16,863 డాలర్లు), ఫ్రాన్స్(16,708 డాలర్లు) చివరి స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు ఎంతగానో ఆరాటపడుతున్నారు. అందుకోసం తల్లిదండ్రులు వాళ్ల వ్యక్తిగత, ఆర్థిక అవసరాలను కూడా వదులుకుంటున్నట్లు హెచ్ఎస్‌బీసీ సర్వేలో వెల్లడైంది. వందలో 94శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు పీజీ చేయాలని భావిస్తున్నారు.


బిజినెస్

31-7-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,187.25
గరిష్ఠం	32,494.61
కనిష్ఠం	31,321.63
ముగింపు	**32,514.94**
మార్పు (పా)	205.06
మార్పు (శా)	0.61

నిఫ్టీ	
ఆరంభం	10,034.70
గరిష్ఠం	10,085.90
కనిష్ఠం	10,016.95
ముగింపు	**10,077.10**
మార్పు (పా)	62.60
మార్పు (శా)	0.63

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,449.51	+57.56	+0.55
S&P BSE SENSEX Next 50	33,769.41	+205.48	+0.61
S&P BSE 100	10,432.76	+58.43	+0.56
S&P BSE MidCap	15,389.57	+60.01	+0.39

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
INFIBEAM	1415.40	+111.80	+8.58
SHREECEM	18638.55	+1158.05	+6.62
BALRAMCHIN	165.25	+10.15	+6.54
TORNTPHARM	1316.75	+70.05	+5.62
CUB	176.90	+9.30	+5.55

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VGUARD	177.50	-15.60	-8.08
ICIL	148.55	-8.10	-5.17
MARKSANS	42.55	-2.00	-4.49
ADVENZYMES	313.80	-14.15	-4.31
LICHSGFIN	691.50	-29.40	-4.08

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
ZEEL	541.50	116.84	2157666
YESBANK	1809.80	111.30	613286
SBIN	312.55	105.68	3417051
ICICIBANK	301.95	77.93	2571585
RELCAPITAL	722.70	63.08	869631

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.3580	యూరో	75.0607
యన్	58.0500	పౌండ్	83.8778



టాలీవుడ్ హీరోలు ప్రభాస్, రానాలతో అమెజాన్ ప్రైమ్ వీడియో లక్కీ కస్టమర్లు

సౌదీ అరేబియాకు మేం వెళ్లం బాబోయ్

భారత విమానయాన సిబ్బంది వేడుకోలు

న్యూఢిల్లీ: సౌదీ అరేబియా పేరు చెప్పగానే భారత విమాన సంస్థల్లో పనిచేసే సిబ్బంది వణికిపోతున్నారు. ఆ దేశానికి వెళ్లే విమానాల్లో పని చేయడానికి ససేమిరా అంటున్నారు. దీనంతటికీ కారణం అక్కడి నియమాలే! అక్కడికి వెళ్లగానే ఇతర దేశ విమాన సిబ్బంది పాస్‌పోర్టులను ఆ దేశ అధికారులు తీసుకుంటారు. వాళ్లు అక్కడి నుంచి వెళ్లే వరకు విమాన సిబ్బంది దగ్గర పాస్‌పోర్టు జిరాక్స్ కాపీ మాత్రమే ఉంటుంది. ఈ నియమం ఎప్పట్నుంచో ఉంది కానీ, ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనల వల్ల సౌదీ అరేబియా వెళ్లడానికి సిబ్బంది భయపడుతున్నారు.

జూలై 27, 2017న ఎయిరిండియా 931 విమానం సౌదీలోని జెడ్డా విమానాశ్రయంలో దిగింది. విశ్రాంతి తర్వాత ముగ్గురు సిబ్బంది భోజనం చేయడానికి బయటకు వెళ్లారు. అక్కడ వీరి కారును సౌదీ పోలీసులు ఆపి, పాస్‌పోర్టు అడిగారు. జిరాక్స్ కాపీ చూపించడంతో వారి ఫోన్లు లాక్కున్నారు. తర్వాత పోలీసు స్టేషన్కు తీసుకెళ్లి మూడు గంటల పాటు విచారించి వదిలేశారు. ఇదంతా ఒరిజినల్ పాస్‌పోర్టులు విమానాశ్రయం వారు తీసుకోవడం వల్లే జరిగిందని ఎయిరిండియా సౌదీ కార్యాలయంలో సిబ్బంది ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఈ సమస్య గురించి విమానయాన సంస్థలు భారత విదేశాంగ శాఖకు ఫిర్యాదు చేశాయి. అప్పుడు వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో ఈ విషయాన్ని కోర్టు వరకే తీసుకెళ్లే యోచనలో విమాన సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది.

గ్యాస్ బండ భారం

నెలకు రూ. 4 పెరగనున్న ధర



- వీలైనంత త్వరగా సబ్సిడీ భారాన్ని తగ్గించుకోవాలని చూస్తున్న కేంద్రం
- గత నెల వరకూ రూ. 2 చొప్పున పెరిగిన ధర
- సబ్సిడీ పోయే వరకూ పెరిగే ధరలు

న్యూఢిల్లీ: వంటగ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీని వీలైనంత త్వరగా తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం బాగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇక నుంచి సబ్సిడీపై ఇస్తున్న వంటగ్యాస్ ధరను ప్రతి నెలా రూ. 4 పెంచాలని ఇంధన సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని లోక్‌సభలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. 'గతేడాది చెప్పినట్లుగా 14.2 కేజీల సిలిండర్పై ప్రతి నెలా రూ. 2 కాకుండా రూ. 4 పెంచాలని ప్రభుత్వ రంగ ఇంధన సంస్థలను ఆదేశించాం. ఇలా చేస్తూ వచ్చే ఏడాది మార్చి నాటికి వంటగ్యాస్పై సబ్సిడీని పూర్తిగా తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాన్ తెలిపారు. గతంలో వస్తు సేవల పన్ను కాకుండా 14.2 కేజీల సిలిండర్పై ప్రతి నెలా రూ. 2 చొప్పున పెంచేవారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి ప్రతి నెలా రూ. 4 పెంచనున్నారు. వంటగ్యాస్పై సబ్సిడీ తొలగిపోయేంతవరకు ఇలా పెంచుతూనే ఉంటామని మంత్రి ప్రధాన్ చెప్పారు. ప్రస్తుతం సబ్సిడీ కింద సంవత్సరానికి 12 సిలిండర్లు ఇస్తున్నారు. ఇంకా ఎక్కువ కావాలంటే మార్కెట్ ధరకు సిలిండర్ కొనుక్కోవాల్సిందే!

ఎస్‌బీఐ దుర్వార్త

పొదుపు ఖాతాలపై వడ్డీ తగ్గింపు



- అర శాతం వడ్డీని తగ్గిస్తున్నట్లు ప్రకటించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- 90 శాతానికి పైగా కస్టమర్లపై భారం
- రూ. కోటికిపైగా పొదుపు చేస్తే 4 శాతం వడ్డీ

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. పొదుపు ఖాతాలపై 0.5శాతం వడ్డీరేట్లను తగ్గించింది. ఆర్‌బీఐ విధాన పరపతి సమీక్ష జరగనున్న నేపథ్యంలో ఎస్‌బీఐ ఈ ప్రకటన చేసింది. తాజా నిర్ణయం ప్రకారం.. పొదుపు ఖాతాల్లో రూ. కోటి కంటే తక్కువ బ్యాలెన్స్ ఉంటే వడ్డీరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.5శాతం ఇవ్వనుంది. నేటి నుంచి ఈ కొత్త వడ్డీరేట్లు అమల్లోకి రానున్నాయి.

పొదుపు ఖాతాలపై రెండంచెల వడ్డీరేట్ల విధానాన్ని బ్యాంకు ప్రవేశపెడుతోంది. ఖాతాలో రూ. కోటి కంటే ఎక్కువ బ్యాలెన్స్ ఉంటే గతంలో మాదిరిగానే ఏడాదికి 4శాతం వడ్డీరేటు ఉంటుంది. రూ. కోటి అంతకంటే తక్కువ ఉంటే మాత్రం 3.5శాతం వడ్డీరేటు ఉంటుంది. జులై 31 నుంచి ఈ వడ్డీరేట్లు అమలవుతాయి అని ఎస్బీఐ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ద్రవ్యోల్బణ రేటు తగ్గిపోవడం, ఇతరత్రా కారణాల వల్ల వడ్డీరేట్లు తగ్గించాల్సి వచ్చిందని ఎస్బీఐ తెలిపింది.

ఆదాయపు పన్ను చెల్లింపు గడువు పొడిగింపు

ఆఖరు తేదీ ఆగస్ట్ 5


- జూలై 31 నుంచి ఐదు రోజుల పొడిగింపు
- ఆధార్ అనుసంధానం నిబంధనతో సర్వర్లు క్రాష్
- తేదీని సవరించిన ఐటీ శాఖ
- పన్ను పరిధిలోని వారంతా దాఖలు చేయాల్సిందే
- లేకుంటే నోటీసులు

న్యూఢిల్లీ: 2016-17 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్ను చెల్లింపు గడువును పొడిగిస్తూ ఆదాయపు పన్ను శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పన్ను చెల్లింపులు చేసే వెబ్‌సైట్ మీద అధిక భారం పడుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ భారం తగ్గించడానికి జూలై 31గా ఉన్న చివరి తేదీని ఆరు రోజులు పెంచారు. అలాగే ఆదాయపు పన్ను రిటర్న్ సమర్పించడానికి పాన్‌కార్డు ఆధార్‌తో లింక్ చేయాలన్న నిబంధన ఉండటంతో గడువు తేదీ దగ్గర పడుతున్న కొద్దీ, సైట్పై భారం పెరుగుతున్నట్లు ఆదాయపు పన్ను శాఖ ప్రతినిధి చెప్పారు. మరో ఆరు రోజులు గడువు పెంచడం వల్ల చెల్లించాల్సిన వారు త్వరగా చెల్లించే సదుపాయం కలుగుతుందని వివరించారు. ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వాళ్లందరూ తప్పకుండా రిటర్నులు వేయాలని ఆదాయపు పన్ను శాఖ కోరింది. ఆదాయ వివరాలను ప్రకటించియనున్న వారి కష్టాలను దృష్టిలోఉంచుకొని ఈ వెసులుబాటు కల్పించినట్టు ట్విట్టర్ ద్వారా ఆదాయ పన్ను శాఖ ప్రకటించింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయ పన్ను రిటర్స్ దాఖలుకు తుది గడువు ఈ నెల 31 తో ముగియనున్న సంగతి తెలిసిందే. గడువు పొడిగింపు వార్తలను ఖండించిన ఆదాయ పన్ను శాఖ చివరికు దీన్ని ఆగస్టు 5 వరకు పొడిగిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. అలాగే ఎలక్ట్రానిక్ ఫార్మాట్ ద్వారా ఇప్పటికే 2 కోట్ల రిటర్న్స్ దాఖలయ్యాయని అధికారులు చెప్పారు.



ఆగస్టు 31లోగా ఆధార్ అనుసంధానం తప్పనిసరి: ఆదాయ పన్ను దాఖలు పై ఊరట నిచ్చినకేంద్ర ప్రభుత్వం మరో కీలక ఆదేశాలు కూడా జారీ చేసింది. ఆగస్టు 31వ తేదీలోవు ఆధార్ నెంబర్‌తో లింక్ చేయని పాన్‌కార్డులు చెల్లవని ఆర్థికమంత్రిత్వ శాఖ ట్విట్టర్ ద్వారా సోమవారం ప్రకటించింది. నిర్దేశిత గడువులోపల పాన్ కార్డును ఆధార్ తో లింక్ చేసుకోవాలని ఆర్థిక శాఖ సూచించింది. అంతేకాదు ఆగస్టు 31వ తేదీలోవు ఆధార్‌నెంబర్‌తో లింక్ చేయని ఐట రిటర్న్ కూడా చెల్లవని స్పష్టం చేసింది. కాగా 2017వరకు ఎవరైతే పాన్ కార్డు కలిగి ఉంటారో, వారంతా సెక్షన్ 139ఏఏ సబ్-సెక్షన్2 ప్రొవిజన్స్ కింద ఆధార్ నెంబర్ను పాన్ కార్డులకు లింక్ చేసుకోవాలని ఆదాయ పన్ను శాఖ ప్రకటించింది. మరోవైపు ఆదాయ పన్ను దాఖలుకు ఈ నెల 31 తో ముగియనున్న గడువును ఆగస్టు 5 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.

భీమ్ ద్వారా జరిగిన లావాదేవీలెన్నంటే?



న్యూఢిల్లీ: ప్రజలను డిజిటల్ చెల్లింవు వెవు ప్రోత్సహించేలా ప్రభుత్వం తీసుకొచ్చిన బీమ్ యాప్ ద్వారా రూ.1500 కోట్ల లావాదేవీలు జరిగినట్లు కేంద్ర ఐటీశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. మొత్తం 2 కోట్ల మంది బీమ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు పార్లమెంట్‌కు తెలిపారు. శూన్యగంటలో ఎస్పీ సభ్యురాలు జయా బచ్చన్ ఈ అంశాన్ని లేవనెత్తగా రవిశంకర్ ప్రసాద్ సమాధానమిచ్చారు. అంతేకాకుండా డిజిటల్ పేమెంట్స్ చెల్లింపులపై 2 కోట్లమందికి కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. బీమ్ యాప్‌ను 2 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. కేవలం ఈ యాప్ ద్వారా 50 లక్షల లావాదేవీలు జరగ్గా ఈ మొత్తం విలువ రూ.1500 కోట్లు అని తెలిపారు. ఈ సందర్భంగా జయా బచ్చన్ మాట్లాడుతూ.. పెద్దనోట్ల రద్దును ప్రణాళికారహితంగా ప్రకటించారని, ప్రజలు గందరగోళానికి గురయ్యారని ఆరోపించారు. ఆ సమయంలో 20 లక్షల పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) యంత్రాలు అవసరం కాగా, కేవలం 15.1 లక్షలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు.

కొత్త శిఖరాలకు స్టాక్ మార్కెట్లు



ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) మంగళవారం నుంచి నిర్వహించబోయే పరపతి విధాన సమీక్ష నేపథ్యంలో దేశీయ సూచీలు సోమవారం భారీ లాభాలను సొంతం చేసుకున్నాయి. ఆరంభ ట్రేడింగ్ నుంచే లాభాల దిశగా సాగిన సూచీలు.. సరికొత్త రికార్డులను లిఖించాయి.సెన్సెక్స్ 200 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 10,070 దాటి సరికొత్త జీవన కాల గరిష్ఠస్థాయిని చేరింది. పలు కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో గత వారాంతంలో 73 పాయింట్లు నష్టపోయి 32310 వద్ద స్థిరపడ్డ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్.. నేటి ఉదయం 40 పాయింట్లకు పైగా లాభంతో ప్రారంభమైంది. బ్యాంకింగ్, టెక్నాలజీ, ఇన్‌ఫ్రా రంగాల షేర్ల అండతో ఆద్యంతం లాభాల జోరును కొనసాగించిన సెన్సెక్స్.. చివరకు 205 పాయింట్లు ఎగబాకి.. 32,515 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠస్థాయిలో ముగిసింది. ఇక జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా నేడు కొత్త రికార్డును సాధించింది. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి 63 పాయింట్ల లాభంతో 10,077 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.15గా కొనసాగుతోంది. ఇక పొదువు ఖాతాల్లో వడ్డీరేట్లను తగ్గించడంతో ఎన్ఎస్ఈలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు భారీగా పెరిగాయి. ఒక్కో షేరు విలువ 4.5శాతం పెరిగింది. పవర్‌గ్రిడ్, ఐషర్ మోటర్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా, టాటాస్టీల్ షేర్లు లాభపడగా.. సన్‌ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, లుపిన్, ఐటీసీ లిమిటెడ్, ఎస్‌బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.

కాయకల్పతో భూసార పరిరక్షణ



హైదరాబాద్: ప్రసుతం దేశంలో ఉన్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తులు పండించాలంటే భూసార పరిరక్షణ ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో ఎరువుల వాడకానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దేశంలో తొలిసారిగా 1906లో తమిళనాడుతోని రాణి పేటలో ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇటీవలి కాలంలో పురుగుమందులు రసాయనాల వినియోగం మరింతగా పెరిగిపోవడంతో భూసారం దెబ్బతింటోంది. ఈ నేపథ్యంలో కాయకల్ప వినియోగం భూసార పరిరక్షణకు సహకరిస్తుంది. ఈ ఉత్పత్తిని ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ పరిశీలించి వినియోగానికి రికమెండ్ చేసింది. గ్రో సేఫ్ ఫుడ్ పేరిట కాయకల్పను మార్కెట్‌లో ప్రవేశపెట్టారు.

హ్యుందాయ్ హాయ్ బైకి అనూహ్య స్పందన



న్యూఢిల్లీ: దేశంలో రెండవ అతిపెద్ద కార్ల ఉత్పాదక సంస్థగా పేరుగాంచిన హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్(హెచ్ఎంఐఎల్) ఇటీవల ప్రారంభించిన డిజిటల్ మార్కెటింగ్ హాయ్ బైకి అనూహ్య స్పందన లభించిందని సంస్థ తెలిపింది. ఈ ఆన్‌లైన్ విక్రయాల విధానాన్ని ప్రారంభించిన రెండు వారాల్లోనే 300 వాహనాలు బుక్ అయ్యాయని పేర్కొంది. ఈ ఘన విజయం సందర్భంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్(మార్కెటింగ్) పునీత్ ఆనంద్ మాట్లాడుతూ మేము తాజాగా ప్రవేశపెట్టిన హాయ్ బైకి విపరీతమైన స్పందన వస్తోంది. వినియోగదారుల అభిరుచుల మేరకే ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.


భారత్‌కు భారీగా విమానాలు: బోయింగ్



న్యూఢిల్లీ: భారత్‌లో విమానయానం రోజురోజుకూ పెరుగుతోందని ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ పేర్కొంది. దీంతో రానున్న 20 ఏళ్లలో 2,100 కొత్త విమానాలను భారత్ కొనుగోలు చేసే అవకాశం ఉందని పేర్కొంది. దీని విలువ సుమారు 290 బిలియన్ డాలర్లుగా ఉండనుందని అంచనా వేసింది. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌లో విమానయానం అధిక వృద్ధి కనబరుస్తోందని ఆ కంపెనీ ఆసియా పసిఫిక్, ఇండియా సేల్స్ సీనియర్ వెస్ ప్రెసిడెంట్ దినేశ్ కేస్కర్ పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా భారత విమానయానంలో 20 శాతం మేర వృద్ధి కనబరుస్తోందని పేర్కొన్నారు. రానున్న 20 ఏళ్లలో దక్షిణాసియాలో ప్రయాణికుల్లో వృద్ధి రేటు సగటు 8 శాతంగా ఉండనుందని, ప్రపంచవ్యాప్త సగటు 4.7 శాతం ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీన్ని భారత్ అధిగమిస్తుందని తెలిపారు. ఎక్స్ఛేంజ్ రేట్ స్థిరంగా ఉండడం, తక్కువ ఇంధన ధరలు, తక్కువ ధరకే విమాన ప్రయాణం వంటి కారణాలు భారత్‌లో విమాన ప్రయాణాలకు పెరుగుదలకు ఊతమిస్తున్నాయని పేర్కొన్నారు.

ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త పథకం (ఉడాన్) ఎలాంటి ఫలితాలను ఇస్తుందో చూసి దానిబట్టి తమ అంచనాలను సవరిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో తీసుకురాబోయే 737, 737 మ్యాక్స్ వంటి 1780 విమానాలను భారత్ కొనుగోలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా రానున్న 20 ఏళ్లలో 41,030 విమానాలు కొనుగోలు జరిగే అవకాశం ఉందని, ఇందులో భారత్ వాటా 5 శాతంగా ఉండనుందని తెలిపారు.

జూలైలో పెరిగిన టయోటా అమ్మకాలు



బెంగళూరు: గత ఏడాది జూలైతో పోలిస్తే ఈ ఏడాది 43శాతం విక్రయాలు పెరిగి దేశీయంగా మొత్తం 1750 వాహనాలు విక్రయించినట్టు టయోటా కిర్లోస్కర్ తెలిపింది. జూలైలో జరిగిన వాహన విక్రయాల్లో దేశీయంగా టయోటా కిర్లోస్కర్ మూడవ స్థానంలో నిలిచింది. సంస్థ జూలై నెలలో మొత్తం 1723 వాహనాలను ఎగుమతి చేసింది. 2016 జూలైలో దేశీయంగా 12404 వాహనాలను విక్రయించగా, మొత్తం 1344 వాహనాలను ఎగుమతి చేసింది. కస్టమర్ ఫస్ట్ నినాదంతో సంస్థ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తోంది. ఈ సందర్భంగా టయోటా కిర్లోస్కర్ మోటార్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. రాజా మాట్లాడుతూ దేశంలో పన్నుల విధానంలో సమగ్ర మార్పులు తీసుకువచ్చిన తరువాత వాహన విక్రయాలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు.

జియోకు పోటీగా రానున్న ఐడియా 4జీ ఫోన్



న్యూఢిల్లీ: మార్కెట్లోకి జియో రాక పలు టెలికాం కంపెనీలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. 4జీ వీవోఎల్టీ నెట్ వర్క్ తో మార్కెట్ లోకి ఎంట్రీ ఇచ్చిన జియో... అనతి కాలంలోనే కోట్లాదిమంది వినియోగదారులను సొంతం చేసుకుని, టెలికాం దిగ్గజాలకు షాక్ ఇచ్చింది. ఇప్పుడు తాజాగా, ఫీచర్ ఫోన్ ను కూడా తీసుకొస్తూ, కొత్త సవాల్ విసిరింది. రూ. 1500ల రిఫండబుల్ డిపాజిట్ తో ఈ ఫోన్లను తన వినియోగదారులకు జియో అందిస్తోంది. ఇప్పటికే ఈ ఫోన్ల బుకింగ్స్ జరుగుతున్నాయి. మరి కొన్ని రోజుల్లో వినియోగదారుల చేతుల్లోకి రానున్నాయి.

ఈ నేపథ్యంలో జియోకు పోటీగా... 4జీ ఫోన్ ను ఐడియా సెల్యులార్ ప్రకటించింది. అయితే, దీని ధర రూ. 2,500 వరకు ఉంటుందని ఐడియా సెల్యులార్ ఎండీ హిమాన్షు కపానియా తెలిపారు. ఈ మొబైల్స్ కోసం ఓ తయారీ కంపెనీతో కలసి పనిచేస్తున్నామని చెప్పారు.అంతేకాకుండా, తమకు ఇష్టమైన నెట్ వర్క్ ను వినియోగదారుడు వాడుకునే సౌలభ్యం కూడా ఉంటుందని తెలిపారు. ఈ కారణంగానే, జియో కంటే తమ ఫోన్ ధర కాస్త ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

జియో వచ్చాకా అదే ఆదరణ: జియో ఒక సంచలనం. లక్షల మంది వినియోగదారుల మనసులను దోచుకోవడంలో.. ప్రత్యర్థి కంపెనీలకూ దడ పుట్టించడంలో తనకు సాటిలేదని ఇప్పటికే నిరూపించుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా నెట్‌వర్క్‌గానూ అవతరించింది. ఇన్ని ఘనతలు సాధించిన జియోకు మాత్రం.. ఆ ఒక్కటీ మాత్రం సాధ్యం కాలేదు. అదే గూగుల్ ప్రవేశపెట్టిన రైల్ వైర్. దేశంలోని పలు రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై అందిస్తున్న ఈ ప్రాజెక్టుపై జియో ఎంతమాత్రం ప్రభావం చూపలేకపోయిందని ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అధికార వర్గాలు వెల్లడించాయి. జియో రాకపూర్వం ఆదరణ ఏ స్థాయిలో ఉందో ప్రవేశం తర్వాత కూడా అంతేస్థాయిలో కొనసాగుతోందని తెలిపాయి. డేటా ఛార్జీల పేరిట టెలికాం కంపెనీల దోపిడీ కొనసాగుతున్న రోజులవి. జియో రంగ ప్రవేశంతో ఒక్కసారిగా ఆ పరిస్థితి మారిపోయింది. జియో దెబ్బకు కంపెనీలు దిగొచ్చాయి. దాదావు అన్నీ జియో బాటనే అనుసరిస్తున్నాయి. వినియోగదారులను కాపాడుకు నేందుకు నానా తంటాలు పడుతున్నాయి.

సింధు నదీజలాలపై తటస్థం: యూఎన్

న్యూఢిల్లీ: భారత్ - పాకిస్థాన్ దేశాల మధ్య గత 57 ఏళ్లుగా ఎటూ తేలకుండా ఉన్న సింధు నదీజలాల ఒప్పందం వివాదంలో తాను తటస్థ ధోరణి చూపిస్తానని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. తమ ఆధ్వర్యంలో ఇరు దేశాల మధ్య ముఖాముఖి చర్చలకు ఆహ్వానిస్తూ అమెరికాలో భారత రాయబారి నవతేజ్ సర్నాకు రాసిన లేఖలో ఈ విషయాన్ని పేర్కొంది. వాషింగ్టన్లో జరగనున్న ఈ ముఖాముఖికి భారత్ తరవున కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి అమర్జీత్ సింగ్తో సహా జలవనరుల శాఖ, విదేశాంగ శాఖలకు చెందిన ఇతర అధికారులు వెళ్లనున్నారు.

ఓ..మై..గౌడ్ విక్రమ్ గౌడ్ కాల్పుల కథ కంచికి

● కాల్చేందుకు కాసుల సుపారీ ● 'అతడు' సినిమా తరహాలో వ్యూహం ● ప్రాణం పోకుండా కాల్చాలంటూ ప్లాన్ ● పోలీసు దర్యాప్తులో ఆసక్తికరమైన విషయాలు ● నిందితుల వేటలో పోలీసు బృందాలు

హైదరాబాద్,మేజర్‌న్యూస్: మహేష్ బాబు నటించిన అతడు సినిమా తరహాలో ప్లాన్ జరిగింది. ప్రాణం పోకుండా కాల్పులు జరపాలని సూపారీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విక్రమ్ గౌడ్ కాల్పుల కేసులో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఇప్పటి వరకు విక్రమ్ గౌడ్‌ది ఆత్మహత్యాయత్నమేనని నిర్ధారణకు వచ్చిన పోలీసులు.. ఇప్పుడు ఆశ్చర్యానికి గురిచేసే విషయాన్ని కనిపెట్టారు. విక్రమ్ గౌడ్ కాల్పుల కేసులో సస్పెన్స్ కొనసాగుతోంది. హత్యాయత్నమా..? ఆత్మహత్యాయత్నమా..? అనే సందిగ్ధం పోలీసులను ఇంకా వెంటాడుతూనే ఉంది. ఈ కేసులో పూర్తిస్థాయి స్పష్టత రాకున్నా దర్యాప్తు క్రమంలో ఇది ఆత్మహత్యాయత్నమనే నిర్ధారణకు వచ్చారు పోలీసులు. అయితే ఈ నేపథ్యంలోనే మరో కొత్త కోణం బయటపడింది. ఈ కేసులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మరొకరి కోసం అనంతపురం వెళ్లినట్లు కూడా సమాచారం. విక్రమ్ గౌడ్‌ది ఆత్మహత్యాయత్నం అయినప్పుడు.. పోలీసులు అదువులో ఉన్న ముగ్గురు ఎవరన్న సందేహం సహజంగానే వస్తోంది. అయితే ఇందులోనే ఎవరూ ఊహించని ట్విస్ట్ ఉంది.కాల్పుల్లో గాయపడ్డ వ్యక్తి మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ కుమారుడు కావడంతో ఈ కేసును పోలీసులు మరింత సీరియస్‌గా తీసుకున్నారు. విక్రమ్ గౌడ్ వ్యవహారాలు, అతని వ్యాపారాలు, ఎవరెవరితో టచ్‌లో ఉండేవారు, ఎవరు అతన్ని టార్గెట్ చేశారు. చివరికి ఇంటి పరిసరాలు, ఇతర ఆధారాలన్నీ సేకరించిన పోలీసులు ఆత్మహత్యాయత్నం అనే నిర్ధారణకు వచ్చారు.విక్రమ్ గౌడ్ భార్య షిపాలి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు, విచారణలో చెప్పిన వివరాలు, విక్రమ్ గౌడ్ నుంచి సేకరించిన విషయాలను బేరీజు వేసిన పోలీసులు.. ఇందులో ఏదో మతలబు ఉందన్న ఆలోచనకు వచ్చారు. అంతేకాదు.. వాళ్లు చెప్పిన విషయాల ఆధారంగా జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 86లో ఉన్న సిసి కెమెరాల ఫుటేజీలు కూడా సేకరిం చారు.విక్రమ్ గౌడ్ తనపై కాల్పులు జరపమని తానే సుపారీ ఎందుకిచ్చినట్లు..? ప్రాణాపాయం లేకుండా కాల్చమని ఒప్పందం చేసుకున్నాడా? ఈ కేసులో ఇదే నిజమా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

టీఆర్‌ఎస్‌పై బీజేపీ దూకుడు

● సర్కార్‌పై కత్తులు నూరుతున్న నేతలు
● విమోచన దినోత్సవంపై నిలదీతకు సన్నద్ధం
● సెప్టెంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా భారీ కార్యాచరణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: టీఆర్‌ఎస్ సర్కార్‌పై బీజేపీ దూకుడు పెంచింది. ఇక వచ్చే ఎన్నికల నాటికి బీజేపీకి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకవచ్చేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మన్, పార్టీ నేత కిషన్‌రెడ్డిలు కార్యాచరణను రూపొందిస్తున్నారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్‌పై చేస్తున్న రాజకీయ పోరాటాల్లో పదును, వేగం పెంచుతామని బీజేపీ శ్రేణులు చెబుతున్నాయి. ఇప్పటిదాకా అధికార పార్టీ పట్ల అధిష్టానం వైఖరిపై అనుమానాలున్న నాయకులు సైతం ఇక సమరానికి సై అంటున్నారు. టీఆర్‌ఎస్ తీరును ఎండగట్టేందుకు సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌ను సమర్థంగా ఉపయోగించుకోవాలని బీజేపీ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా జిల్లా స్థాయిలో సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు ఉంటుందన్న ఆశతో టీఆర్‌ఎస్‌లో ఇప్పటిదాకా జరిగిన చేరికలకు ఇక అడ్డుకట్ట పడినట్టేనని బీజేపీ భావిస్తోంది.కొత్త చేరికల సంగతి అటుంచితే ఇప్పటిదాకా చేరినవారే పక్క దారులు వెతుక్కోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. టీఆర్‌ఎస్ నేతల్లో అయోమయం నెలకొందని, ఇప్పటిదాకా ఆత్మవిశ్వాసంతో పనిచేసిన నాయకులు కూడా వెనకడుగు వేస్తారని భావిస్తున్నారు. ఈ సమయంలో బీజేపీ రాజకీయ వైఖరిపై స్పష్టత వస్తే వచ్చే ఎన్నికల నాటికి బలమైన శక్తిగా పార్టీ ఎదిగే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటిదాకా అనుసరించిన మెతక వైఖరిని వీడి, ఉద్యమాల వైపు పార్టీని నడిపించాల్సిన అవసరం ఉందనే నిర్ణయానికి బీజేపీ రాష్ట్ర నాయకత్వం వచ్చింది.

విమోచనంపై కేసీఆర్ వ్యాఖ్యలతో ప్రచారం : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా భారీ కార్యాచరణకు దిగాలని బీజేపీ నిర్ణయించింది. తెలంగాణలోని 31 జిల్లాల్లో, జిల్లాల వారీగా వ్యూహాత్మక కార్యాచరణతో టీఆర్‌ఎస్ వైఖరిని ఎండగట్టాలని ఇప్పటికే జిల్లా నాయకత్వానికి సూచనలు చేసింది. జిల్లాస్థాయి కార్యాచరణను పర్యవేక్షించడానికి రాష్ట్రస్థాయి నేతలను బాధ్యులుగా నియమించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకోలేని దౌర్భాగ్య స్థితిలో తెలంగాణ జాతి ఉంది.

తెలంగాణలో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించుకుంటాం అని ఉద్యమ సమయంలో చెప్పిన కేసీఆర్ వ్యాఖ్యలను బీజేపీ నేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయనున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విమోచన దినోత్సవాన్ని ఎందుకు అధికారికంగా నిర్వహించడంలేదో ప్రజలే ప్రశ్నించేలా కార్యాచరణకు దిగాలని ఆ పార్టీ నిర్ణయించింది.

మొదటి పేజీ తరువాయి

అక్టోబరు నుంచి రంగంలోకి



కోల్పోయే పరిస్థితుల్లో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే అది దిగజారుడుతనమే అవుతుందని, రాజకీయ లబ్ధికోసం విపక్షాలను విమర్శించుకుంటూ పోతే అసలైన బాధితులకు మేలు జరగదని స్పష్టం చేశారు. ఇలాంటి అంశాలపై మానవతా కోణంలోనే ఆలోచించి ముందుకెళ్లాలి. సమాజానికి మేలు చేసే రాజకీయాలు కావాలి. మనుషుల్ని ఏకం చేసే రాజకీయాలు కావాలి. మనుషుల్ని ఒకరీతిన ఉంచే రాజకీయ విధానం రావాలి. ఉద్దానం సమస్యపై నేను ఎంచుకున్న మార్గమిదే. ఇప్పటికే ఉద్దానం కిడ్నీ సమస్యపై కొంత పరిశోధన జరిగింది. సీఎం కూడా నిధులు కేటాయించారు. ఇప్పటికే ఉన్న కిడ్నీ సమస్యకు తోడు అక్కడి పిల్లల్లో ఎదుగుదల లేదని, హార్వర్డ్‌లో దీనిపై నేను మాట్లాడినప్పుడు అక్కడి వైద్యబృందం పరిశోధన చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. అక్కడ కిడ్నీ రీసెర్చి సెంటర్ ఏర్పాటు చేయాలని, అనాథలవుతున్న చిన్నారుల్ని ప్రభుత్వం దత్తత తీసుకుంటే బాగుంటుందని సూచించారు. ఈ రెండు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తే ఆయన సానుకూలంగా స్పందించారని స్పష్టం చేశారు. రీసెర్చి సెంటర్ ఏర్పాటుచేసి మూడు, నాలుగేళ్లపాటు పరిశోధన కొనసాగిస్తామన్నారని తెలిపారు. ఉద్దానంలో కిడ్నీ సమస్యను పూర్తిగా రూపుమాపడమే జనసేన లక్ష్యమని పవన్ స్పష్టం చేశారు.

ఇప్పటివరకు తాను అప్పుడప్పుడే రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని, అక్టోబర్ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి పూర్తిస్థాయిలో అన్ని సమస్యలపైనా పోరాటం చేస్తానన్నారు. తమ పార్టీ నిర్మాణానికి సంబందించి సదస్సులు తెలంగాణలో పూర్తయ్యాయని, ఏపీలో రెండు మూడు జిల్లాల్లో ఇంకా చేయాల్సి ఉందన్నారు. అక్టోబర్ మాసం నుంచి అధికశాతం ప్రజా సమస్యలపైనే పనిచేస్తానని, ప్రజా సమస్యల్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించారు. ప్రస్తుతం తన చేతిలో ఉన్న సినిమా పనులు కూడా అయిపోతున్నాయని, కాగానే రెండు నుంచి మూడు వంతుల భాగం రాజకీయాలకే కేటాయించబోతున్నానని వెల్లడించారు.

విభజన రాజకీయాలంటే భయం : తాను గరగపర్రు దళితుల సమస్యపై ఇప్పటివరకు మాట్లాడలేదని, ఎందుకంటే ప్రజల్ని, సమాజాన్ని విభజించే రాజకీయాలంటే భయమని పవన్ అన్నారు. అలాంటివి బాధ్యతారాహిత్యం అనిపిస్తాయని, గరగపర్రు చాలా సున్నితమైన విషయమని, స్థానిక ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే గరగపర్రు సమస్య పెద్దదైందన్నారు. అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్‌లాంటి మహనీయుల్ని ఒక కులానికి, మతానికి , వర్గానికి పరిమితం చేయడం దురదృష్టకరమన్నారు. తాను ఎక్కడికైనా వెళ్లాలంటే కొంత భయమని, తన అభిమానులు వస్తారని, వారితో పాటు సంఘవిద్రోహ శక్తులు చొరబడి నష్టం కల్గించే అవకాశం ఉంటుందన్నారు. కొందరు నేతలు జాతి నిర్మాతలపై చేస్తోన్న వ్యాఖ్యలు బాధిస్తున్నాయని, గాంధీజీని వైశ్యుడిగా అభివర్ణించడం కూడా తనను ఎంతో బాధించిందన్నారు. గొప్ప మహనీయుల సేవలను భావితరాలకు తెలియజెప్పి వారిని ఉత్తేజపరచాలి తప్ప ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని పవన్ అన్నారు. కాకినాడ గోదావరి ఆక్వా పార్కు నిర్మాణంలో యాజమాన్యం నిబంధనల్ని పాటిస్తుందో లేదో చూడాల్సిన అవసరం ఉందన్నారు. . వారు కాలుష్య నిబంధనల్ని పాటిస్తున్నారా? నిజంగా నిబంధనలు పాటించి ఉంటే ప్రజలకు వివరించి చెప్పాలని, ఆ పార్కు నిర్మాణంలో నిబంధనలు పాటించలే



దనేది తన అభిప్రాయమన్నారు. ఇది వ్యక్తిగతంగా ఎవరో హ్యాండిల్ చేసేది కాదు. ప్రజలకు హాని కల్గిస్తుందంటే దాన్ని విరమించుకొనేలా, ప్రజలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం పనిచేయాలన్నారు.

కాపు రిజర్వేషన్ల అంశం సున్నితమైంది : తనకు కులాలు, మతాలు, ప్రాంతాలతో పనిలేదని, కానీ ప్రస్తుతం తాను రాజకీయాల్లోకి వచ్చాను గనక అలాంటి సమస్యలపైనా మాట్లాడాల్సి వస్తోందన్నారు. కాపు రిజర్వేషన్ల అంశం చాలా సున్నితమైనదని, ఈ డిమాండ్ కొన్ని దశాబ్దాలుగా ఉన్నప్పుడు నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో ఆ పోరాటానికి ఎందుకు బ్రేక్ పడిందో ఆలోచించుకోవాలని సూచించారు. రిజర్వేషన్లు మేనిఫెస్టోలో పెట్టినప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయో ఆలోచించాలని, ప్రజల్ని రెచ్చగొట్టే రాజకీయాలు చేయకూడదన్నారు. కష్టనష్టాలు, లోటుపాట్లు ఏవైనా ఉంటే కమిషన్‌కు చెప్పాలని, శాంతియుతంగా పాదయాత్రలు చేసేందుకు ముందుకొస్తే ఎవరికీ భయంలేదన్నారు. కానీ, గతంలో హింస చెలరేగడం వల్లనే ప్రస్తుతం పాదయాత్రలకు అనుమతి నిరాకరించినట్లు భావిస్తున్నాన్నారు. తాను కూడా పాదయాత్ర చేసేందుకు సిద్ధంగానే ఉన్నానని, 2014 నుంచే చేద్దామనుకున్నానని, పాదయాత్ర చేసేందుకు అనుకూలంగా ఉందో లేదో చూస్తున్నానన్నారు. తనను అభిమానించే వారు సహకరిస్తే పాదయాత్ర చేస్తానని, కానీ తనను కదలనివ్వరేమోననే భయం ఉందన్నారు. మిగతా వాళ్ల పాదయాత్రకు, తన పాదయాత్రకు తేడా ఉందని, ఎవరినైనా పలకరించడానికి వెళ్లాలన్నా శాంతిభద్రతలు సమస్య వస్తుందనే భయం తనకు ఉందన్నారు.

రాజకీయాల తర్వాతే సినిమాలు : రాజకీయాల ద్వారా ప్రజలకు మేలుచేయగలననే నమ్మకం తనకు ఉందని, వారి తరపున నిలబడగలనని పవన్ పునరుద్ఘాటించారు. అక్టోబర్ తర్వాత ఒకట్రెండు సినిమాలు ఒప్పుకున్నానని, కానీ రాజకీయ కార్యక్రమాలు, పార్టీ నిర్మాణంపైనే దృష్టిపెడతానన్నారు. ముందు రాజకీయాలు, ఆ తర్వాతే సినిమాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు.

నంద్యాల ఉప ఎన్నికపై రెండురోజుల్లో ప్రకటన...

కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికపై ఎవరికి మద్దతు ఇవ్వాలనేదానిపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పవన్ ఓ ప్రశ్నకు సమధానంగా చెప్పారు. ఒకట్రెండు రోజుల్లో పార్టీ తరపున ప్రకటన చేస్తామన్నారు. పార్టీ ఫిరాయింపులు నిత్యం జరుగుతున్నాయని, ఇది అవకాశవాద రాజకీయాలు ఉన్న కాలమని పవన్ అన్నారు. దాదాపు అన్ని పార్టీలు అదే పరిస్థితిని అనుసరిస్తున్నాయన్నారు. దీనిపై ఏం మాట్లాడగలమని, ఎవరి బలాబలాలు వారికి ఉంటాయని, జనసేన బలం ఎంతో ప్రజల్లోకి వెళ్లే వరకు తనకే తెలియదని పవన్ అన్నారు. పార్టీ నిర్మాణం బాధ్యతగా జరగాలని, రాగానే తాను అదిచేస్తా, ఇదిచేస్తా అని చెప్పడం తన వల్లకాదని స్పష్టం చేశారు.

ఇదా బంగారు తెలంగాణ?



పంపించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా బాధిత కుటుంబాలను కలిసి వారి గోడు వింటుంటే కన్నీళ్ల పర్యంతమయ్యామని, ఇది ఎంతమాత్రం సహించదగ్గ విషయం కాదని, సంఘటనపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులైన పోలీసులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నేరేళ్ల ఘటన అంశాన్ని రాజ్యసభ, లోక్‌సభలలో ప్రస్తావిస్తామని, బాధితులకు న్యాయం జరిగి, పోలీసులపై చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ మీ వెంట ఉండి పోరాడుతుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక మాఫియాకు అండదండలు అందిస్తూ ప్రోత్సహించడం తెలంగాణ ప్రజల దురదృష్టమన్నారు. అంతకముందు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీరాకుమారితో కలిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకోసం స్పీకర్‌గా మీరాకుమారి తీసుకున్న నిర్ణయం చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించబడుతుందని ఆయన పేర్కొన్నారు. నేరేళ్ల ఘటనలో 8మందిపై పోలీసులు మానవత్వం లేకుండా వ్యవహరించారని, కరెంట్ షాక్, చిత్రహింసలకు గురి చేశారని, పోలీసులకు శిక్ష పడే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని ఉద్ఘాటించారు. కెసిఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా ఉందని, అందుకే పోలీసులు వారికి వంతపాడడం పరిపాటిగా మారిందన్నారు. డిజిపి అనురాగ్‌శర్మ నుండి కిందిస్థాయి వరకు వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. అనంతరం మీరాకుమారి, టిపిసిసి అధ్యక్షునితోపాటు అసెంబ్లీ, మండలి ఫ్లోర్ లీడర్లు జానారెడ్డి, షబ్బీర్ అలీ, తెలంగాణ ఇంచార్జ్ కుంతియా, భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యులు వి. హన్మంతరావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డి, మృత్యుంజయంతోపాటు రాష్ట్ర ముఖ్య నేతలందరూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరేళ్ల, జిల్లెల్ల, రాంచంద్రపూర్ గ్రామాలలోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. చనిపోయిన వారికి రూ. 50వేలు, బాధిత కుటుంబాలకు రూ. 25వేల చొప్పున ఆర్థిక చేయూతనందించారు.

★గోడు వింటూ కంటతడి పెట్టిన మీరాకుమారి, గీతారెడ్డి

నేరేళ్ళ గ్రామంలో బాధిత కుటుంబాలు పోలీసుల హింసపై చెపుతుంటే వారి గోడు విని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి, మాజీ మంత్రి గీతారెడ్డి కంటతడి పెట్టారు. పోలీసుల హింస, బెదిరింపులు కళ్లకు కట్టినట్లు వివరించడంతో మీరాకుమారి ఒక్కసారిగా ఉద్వేగానికి లోనై విలపించారు. ఆమె ఉద్వేగంగా మాట్లాడుతూ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని, రాష్ట్ర కాంగ్రెస్ మీ సమస్య పరిష్కారం అయేంత వరకు పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ జాతీయ అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్, మల్లు రవి, సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జగ్గారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

సబబేనా సబర్వాల్?

ప్రాంతీయ బేదాలు మరే శాఖలోనూ లేవని చెప్పవచ్చు. సౌత్, నార్త్‌కు చెందిన పోలీసు ఉన్నతాధికారుల మధ్య అంతర్యుద్ధం పలుసార్లు బహిర్గమైంది. గత కొంతకాలంగా హైదరాబాద్ నగర పోలీసు ఉన్నతాధికారికి, ఓ డిజి స్థాయి అధికారికి మధ్య అంతర్యుద్ధం నడుస్తోందని పోలీసు శాఖలో పలువురు అధికారులు చెవులు కొరుక్కుంటున్నారు. సదరు అధికారికి ఉన్న అండ దండలను నిర్వీర్యం చేసి సాగనంపేందుకు కుయుక్తులు జరుగుతున్నాయని పోలీసు శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఆ అధికారి నీతి,నిజాయితిలే శ్రీరామ రక్షగా నిలిస్తున్నాయన్నది అక్షర సత్యం. ఇదిలావుండగా మాజీ డిజిపి దొర కాలం నుంచి పోలీసు శాఖలో మొదలైన వర్గ పోరు ఇప్పటికీ కొనసాగతూనే ఉంది. అప్పట్లో డిజిపికి డిజి స్థాయి అధికారి ఆంజనేయరెడ్డిల మధ్య వర్గపోరు మొదలైంది. అనంతరం నార్త్, సౌత్ అధికారులకు మధ్య ఆధిపత్య పోరు జరుగుతోంది. నార్త్‌కు చెందిన ఉన్నతాధికారులు కేవలం తమ వర్గం వారికే కీలక పదవులు అలంకరిస్తూ తమ ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చారన్న ఆరోపణలు లేకపోలేదు. గతంలో దినేష్‌రెడ్డి డిజిపిగా ఉన్న సమయంలో సీనియర్ ఐపిఎస్ ఉమేష్‌కుమార్‌తో విభేదాలు అందరికీ విధితమే. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుని కోర్టు మెట్లెక్కారన్నది తెలియంది కాదు. అదే డిజిపి దినేష్‌రెడ్డికి సీనియర్ ఐపిఎస్ శివశంకర్‌ల మధ్య విభేదాలు పొడసూపాయి. కాగా స్వర్ణజిత్‌సేన్ డిజిపి ఉన్న సమయంలో ఇంటెలిజెన్స్‌లో పనిచేసిన సినియర్ ఐపిఎస్, మాజీ డిజిపిల మధ్య ఫిర్యాదుల యుద్ధం కొనసాగింది. ఈక్రమంలో డిజిపి అరవిందరావుపై ఓ డిజి స్థాయి అధికారి దాస్ తనకు అన్యాయం జరిగిందంటూ అట్రాసిటీ కేసులో కోర్టును సైతం ఆశ్రయించారు. కాగా కాల క్రమంలో మాజీ డిజి పేర్వారం రాములు,ప్రసాదరావులు కొంతమేర అందరినీ కలుపుకుని పనిచేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకునే పోలీసు శాఖలో కానిస్టేబుళ్లు, హోంగార్డులు తనుకున్న ఘటనలున్నాయి. ఎస్ఐ ఆపైస్థాయి అధికారులు బహిరంగంగా కొట్టుకోవడం, ఆపై తిట్టుకోవడం లాంటి ఘటనలు కోకొల్లలు. ఒక పోలీస్ స్టేషన్‌లో పనిచేసే సిబ్బందిలో అటు రాజకీయాలతో పాటు ఇటు వర్గ పోరు ఉందన్నది తెలియంది కాదు. ఉన్నతాదికారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న పోలీసులు లేకపోలేదు. అంతర్యుద్ధాలకు. కుట్రలకు, కుతంత్రాలతో కొట్టుమిట్టాదుతున్న పోలీసు శాఖకు చెందిన అధికారులు ఇతర శాఖలపై విమర్శలు చేయుడం విడ్డూరంగా ఉంది. సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేస్తూ చిత్రపరిశ్రమలో ఉనికి చాటుకునేందుకు డ్రగ్స్‌పై ట్విట్టర్ విప్పాడు. వెండితెరను తానే ఉద్ధరిస్తున్నట్లుగా ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ అకున్‌పై అనుచిత వ్యాఖలు చేసిన విషయం విధితమే. మీడియా అకున్ సబర్వాల్‌ను అమరేంద్ర బాహుబలి స్థాయిలో చూపిస్తోందని, అది చూసి ఎస్.ఎస్. రాజమౌళి ఆయనతో బాహుబలి 3 తీస్తారేమోనని కొందరికే అర్థం అయ్యే రీతిలో వర్మ ఫేస్‌బుక్‌లో కామెంట్ చేశారు. అటు దైవాల నుంచి ఇటు ప్రముఖలపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ తన మేధా సంపత్తికి పదును పెట్టుకోవడం వర్మకు ఇటీవల కాలంలో ఓ వ్యసనంలా మారింది. సింహభాగం నొచ్చుకునేలా, కొంతభాగం మెచ్చుకులా అసందర్భ వ్యాఖ్యలు చేయడంలో



వర్మకు ఎవ్వరూ సాటిలేరని చెప్పవచ్చు. తాజాగా డ్రగ్స్ విషయంలో వర్మ చేసిన కామెంట్లపై 'మా' మండిపడింది. ఏకంగా శివాజీ రాజా వర్మపై ఆగ్రహం వ్యకం చే శాడు. సినీ పరిశ్రమలో చిన్న సినిమా, పెద్ద సినిమా అన్న తేడాలు కాస్త ఆధిపత్య పోరుకు దారితీస్తున్నాయని తెలియంది కాదు. వర్మ వ్యాఖ్యలను పట్టించుకోవడం..బుదరపై రాయివేయడం రెండూ ఒకటేనని సినీ వర్గాలు భావిస్తూ తూచా తప్పకుండా పాటిస్తున్నాయి. ఈ తరుణంలో ఓ బాధ్యత గల పోలీసు ఉన్నతాధికారి అకున్ సబర్వాల్ సినీ పరిశ్రమలో రెండు వర్గాలున్నాయని, వాటి మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని బహిరంగంగా వ్యాఖ్యలు చేయడంతో సినీ పండితులు మండిపడుతున్నారు. తొలుత పోలీసు శాఖలో ఐక్యమత్యాన్ని నెలకొల్పి ఆపై సినీ రంగంపై విమర్శలు చేయాలని సినీ పరిశ్రమలోని మేధావులు పేర్కొంటున్నారు.

అనంతలో సీఈవో భన్వర్‌లాల్ పర్యటన

అనంతపురం,సూర్యప్రతినిధి: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ రెండజుల పర్యటనలో భాగంగా సోమవారం పర్యటించారు. ఓటు నమోదు, భవిష్యత్తు ఓటర్లకు అవగాహన కార్యక్రమంలో భాగంగా 3 నుంచి 4.30 గంటల వరకు అనంతపురంలోని కొత్తూరు జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు అనంతపురం నుంచి బయలుదేరి, గుంతకల్లు మండలం కసాపురం చేరుకుని అక్కడే రాత్రికి బస చేస్తారు. ఆగస్టు ఒకటో తేదీన ఉదయం 10.30 గంటలకు గుంతకల్లులో కళాశాల విద్యార్థులతో ముఖాముఖి పాల్గొంటారు.

ఓబీసీలకు క్రిమీ లేయర్ ఎక్కడ ఉంది రామ్ గోపాల్ యాదవ్




న్యూఢిల్లీ: ఓబీసీలకు క్రిమీలేయర్ లేనపుడు ప్రభుత్వం రూ. 6 లక్షల వార్షికాదాయ పరిమితిని విధిస్తూ వారిని రిజర్వేషన్ కేటగిరీలో కొనసాగించడమెందుకని సమాజ్‌వాది పార్టీ సీనియర్ నేత రామ్ గోపాల్ యాదవ్ ప్రశ్నించారు. ఢిల్లీలో జరిగిన రాజ్యాంగంలోని 123వ సవరణ బిల్లు -2017 పై జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డిఓపీటీ) 2012లో విడుదల చేసిన ఒక రిపోర్టును ఉదహరిస్తూ 15శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీలున్నారన్నారు. వీటిలో ఏ గ్రేడ్ ఉద్యోగాల్లో 7.8శాతం ఓబీసీలున్నారని పేర్కొన్నారు. రూ. 6 లక్షల వార్షికాదాయ పరిమితిని చేర్చడం వలన భారీ సంఖ్యలో ఓబీసీ వర్గానికి చెందినవారు ఉద్యోగ, విద్యావకాశాలు కోల్పోతున్నాంని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఆదాయ పరిమతిని ఎత్తివేయాలని కోరారు.

40లక్షల ఎల్ఈడీ బల్బులు అమర్చాలి ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి లోకేష్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామాల్లో 40లక్షల ఎల్ఈడీ లైట్లు అమర్చే అంశంపై ఆంధ్రప్రదేశ్ ఐ.టి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ఈఎస్ఎల్ఎల్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని 12,290 గ్రామాల్లో 40లక్షల ఎల్ఈడీ లైట్లు అమర్చాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్లు లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ఈఎస్ఎల్ఎల్ సహకారం కావాలన్నారు. ఈ సందర్భంగా 40లక్షల బల్బులు నాలుగు దశల్లో అమర్చేందుకు ఈఎస్ఎల్ఎల్ ఎండీ సౌరభ్‌కుమార్ అంగీకరించారు. మొదటి దశలో 10లక్షల బల్బులు అమర్చే కార్యక్రమాన్ని అక్టోబర్‌లో ప్రారంభిస్తామని, 2019లోపు రాష్ట్రవ్యాప్తంగా 40లక్షల బల్బులు అమర్చుతామని తెలిపారు. అధునాతన టెక్నాలజీని ఉపయోగించి ఎన్ని బల్బులు వెలుగుతున్నాయో, ఎన్ని వెలగడం లేదో ప్రతిరోజూ తెలిసే విధంగా డ్యాష్‌బోర్డుకు అనుసంధానం చేయాలని మంత్రి లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. లైట్లు అమర్చడంతో పాటు పదేళ్ల వాటి నిర్వహణను ఈఎస్ఎల్ఎల్ చూసుకోవాలని ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

రేవంత్ పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు



పాదయాత్ర నిర్వహించి వినతి పత్రం అందించేందుకు టీడీపీ నిర్ణయించింది. ఇందుకుగాను సోమవారంనాడు అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చిన పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం నుంచి ఆబ్కారీ భవన్ వరకు పాదయాత్ర చేపట్టేందుకు ప్రయత్నించారు. అయితే ట్యాంక్‌బండ్‌కు భారీగా చేరుకున్న పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. పోలీసు వలయాన్ని ఛేదించి పాతయాత్రగా బయలుదేరేందుకు ముందుకు వారికి ఈ సందర్భంగా పోలీసులకు, నేతలకు మధ్యతీవ్ర తోపులాట జరిగింది. అనంతరం కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డితో పాటు పార్టీ నేతలను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నేతలను బలవంతంగా పోలీసు వ్యాన్‌లలో గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌ను తరలించారు.

ప్రభుత్వమే ప్రొత్సాహం : మాదకద్రవ్యాలను జోరుగా వినియోగిస్తున్న పబ్ కల్చర్‌ను ప్రభుత్వమే పొత్రాహాన్నిస్తున్నదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 65ఏళ్లలో 5-6ఆరు పబ్‌లకు అనుమతులుంటే టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 57పబ్‌లకు అనుమతులిచ్చిందని ఆరోపించారు. అక్రమ సంపాదనే లక్ష్యంగా టీఆర్ఎస్‌నేతలు పబ్‌లను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మంత్రి కేటీఆర్ బామ్మర్ధి నిర్వహించే పబ్‌లతో పాటు ఈవెంట్‌లలో అత్యధికంగా మాదకద్రవ్యాలు వ్యాపారం కొనసాగించదన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెరాస మూడేళ్ల పాలనలో 57 పబ్‌లకు అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ బయటపెట్టిన ఆధారాలపై విచారణ జరిపించాలని కోరారు. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేసి మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ బీసీసెల్ అధ్యక్షుడు కూన వెంకటేశ్‌గౌడ్, మేలక సారంగపాణి, శకలారెడ్డి తదితరులున్నారు.



హరితహారం ఓ గొప్ప కార్యక్రమం

మండలి చైర్మన్ స్వామి గౌడ్

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో అందరు పాల్గొనాలని శాసన మండలి ఛైర్మన్ కె. స్వామిగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం అవిభక్త వరంగల్ జిల్లాలో పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఉదయం హన్మకొండలోని సర్క్యూట్ గెస్ట్‌హౌజ్‌కు చేరుకున్న స్వామిగౌడ్‌కు టిఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా కొంత ప్రాంతం ముంపునకు గురవడం సహజమేనన్నారు. గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలి గ్రామంలో ఆయన మొక్కలు నాటారు. ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా మల్లన్నసాగర్‌తో పాటు, కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిచేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి సిఎం కెసిఆర్ చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. రాష్ట్ర విభజన జరిగి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నా హైకోర్టు విభజన జరగకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి విభజనను పూర్తి చేయాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు నిర్మాణం కోసం స్థలం కెటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. జిల్లాల విభజన వ్యక్తుల కోసం కాదని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యంకోసం, పాలన సౌలభ్యం కోసమే జిల్లాల విభజన జరుగుతుందని తేల్చిచెప్పారు.

ముస్లింల అభ్యున్నతి కోసం కెసిఆర్ సర్కార్ అనేక చర్యలు తీసుకుంటుందన్న ఆయన ప్రభుత్వానికి అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు కోరబోయిన విజయ్‌కుమార్, నగర మేయర్ నన్నపునేని నరేందర్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, గుడిమల్ల రవికుమార్, వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పోరుతో సతమతమవుతున్న ఎర్రబెల్లి!

- టిడిపిని వీడి టిఆర్ఎస్‌లో చేరిన దయాకర్ రావు
- ఆయన కంటే ముందే పార్టీ మారిన ప్రదీప్‌రావు
- మేయర్‌ను చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన టిఆర్ఎస్
- సమీకరణలు కుదరక చేతులెత్తేసిన గులాబీ పార్టీ
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీ అవుతున్న ప్రదీప్‌రావు
- వరంగల్ తూర్పులో సురేఖను ఢీ కొట్టేందుకు ప్రణాళికలు
- ప్రదీప్‌ను కట్టడి చేయాలని దయాకర్‌రావుకు చెప్పిన టిఆర్ఎస్
- తమ్ముడికి సర్దిచెప్పలేక సతమతమవుతున్న ఎర్రబెల్లి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః తెలంగాణలో మాస్ లీడర్‌గా టిడిపిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చరిత్ర ఎర్రబెల్లి సొంతం.టిడిపిలో సీనియర్ నాయకుడిగా వరుసగా ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికైనా వ్యక్తిగా తెలంగాణ రాజకీయాలలో ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పేరుంది. కానీ ఆయన పసుపు కండువా మార్చి గులాబీ కండువా వేసుకోవడంతో సీనంతా ఒక్కసారిగా రివర్స్ అవుతుంది. టిడిపిలో ఉన్నంత కాలం తనను రాజకీయంగా ఎదగనీయడం లేదని గ్రహించిన అతని సోదరుడు ప్రదీప్‌రావు పార్టీ మారి ప్రజారాజ్యంలో చేరి వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసి మూడు వేల స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పటి నుండి ఆయన అదే నియోజకవర్గంలో పనిచేసుకుంటూ పోయారు. ప్రజా రాజ్యం తెరమరుగు కావడంతో ఆయన టిఆర్ఎస్‌లో చేరారు. అప్పటికే ఆ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండా సురేఖ పేరు ఖరారు కావడంతో ప్రదీప్‌కు కార్పోరేషన్ మేయర్ పదవి ఇస్తామని టిఆర్ఎస్ పెద్దలు హామీ ఇచ్చారు. తీరా కార్పోరేషన్ ఎన్నికల నాటికి పరిస్థితులలో మార్పు రావడం, సామాజిక సమీకరణలు కుదరకపోవడంతో అవకాశం రాకుండా పోయింది. దీంతో తన రాజకీయ భవిష్యత్‌పై బెంగ పెట్టుకున్న ఆయనకు నియోజకవర్గాల పునర్విభజనలో వరంగల్ నగరంలో అదనంగా పెరిగే స్థానంలో ఎమ్మెల్యేగా అవకాశం ఇప్పిస్తానని ఇన్నాళ్లు సోదరుడు దయాకర్‌రావు హామీ ఇస్తూ వచ్చారు. కానీ ఇపుడు అది ఉండే అవకాశం లేకపోవడంతో మరోసారి ప్రదీప్ ఆశలకు గండిపడినట్లయింది. ఇప్పటికే వరంగల్ నగరంలో ఇటీవలే పార్టీలో చేరిన ఓ మాజీ మంత్రి, ఓ మహిళా నేత సహయంతో ఆయన సభలు సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు. ఇక రేపో, మాపో అధికార పార్టీకి రాం రాం చెప్పే యోచనలో ఉన్నారని సమాచారం. ఇన్నాళ్లు తమ్ముడికి గ్యారెంటీ సీటు అని తన అనుచరులకు చెప్పి పార్టీ మారిన దయన్నకు టిఆర్ఎస్‌లో గడ్డు పరిస్థితులు ఎదురువుతూనే ఉన్నాయి. తెలంగాణ టిడిపిని నిర్వీర్యం చేసే సందర్భంలో సిఎం కెసిఆర్ టిడిపికి చెందిన ఎమ్మెల్యేలతో పాటు ద్వితీయ, కిందిస్థాయి క్యాడర్‌కు కు కూడ పలు హామీలను ఇచ్చారు. దయాకర్‌రావు టిడిపిలో కొనసాగే సందర్భంలోను సిఎం కెసిఆర్‌తో సన్నిహిత సంబంధాలనే నెరిపేవారని ప్రచారం జరిగింది. ఓ సందర్భంలో అర్ధరాత్రి కెసిఆర్‌తో సమావేశమయి బయటకు వస్తూ మీడియాకు దొరికారు. ఇప్పటికే సామాజిక సమీకరణల లొల్లితో ఆయన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎర్రబెల్లి సామాజిక వర్గానికి చెందిన వారు పార్టీలో పెద్ద సంఖ్యలో నాయకులున్నారు. వారిలో చాలా మందికి టికెట్లు గ్యారంటీ అని ప్రచారం జరగుతుంది. దీంతో ఎర్రబెల్లి ప్రదీప్‌రావును భర్తీ చేయడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఎటు పాలపోలేని ఎర్రబెల్లి తనకు మాత్రమే ఈ సారి టికెట్ అని తమ్ముడికి ఇచ్చే అవకాశాలు తక్కువని చెబుతున్నారని సమాచారం.

కొండాకు వ్యతిరేకంగా పనిచేయవద్దని ఎర్రబెల్లి సోదరులకు వార్నింగ్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతులకు వ్యతిరేకంగా పనిచేయవద్దని ప్రదీప్‌రావుతోపాటు దయాకర్‌రావుకు యువనేత కెటిఆర్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ



కొనసాగే అవకాశాలే లేకపోవడంతో కుటుంబంలో ఒక్కరికే అవకాశాలు ఉంటాయని చెప్పారని పార్టీ వర్గాలు అంటున్నాయి.

పరకాలతోపాటు భూపాల పల్లి నియోజకవర్గంలో కొండాకు అనుచరులు ఉండడంంతో వారి అవ సరాలు పార్టీకి ఉన్నాయని ఎట్టి పరిస్థితులలోను కొండా దంపతులను వదులుకునే ఉద్దేశ్యం పార్టీకి లేదన్నారని తెలుస్తోంది. జిల్లాకే చెందిన డిప్యూటి సిఎం కడియం శ్రీహరితో ఎర్రబెల్లి దయాకర్‌రావు కు విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆయన కూడా ఎర్రబెల్లి సోదరుల పట్ల విముఖంగా ఉన్నారని పార్టీలో ప్రచారం జరుగుతుంది. జిల్లాలో కొండా మురళీతో పాటు ఎర్రబెల్లివ ఇద్దరి నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. బాహటంగా విమర్శలు చేసుకోనప్పటికి అంతర్గతంగా మాత్రం ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. దయాకర్‌రావు పార్టీ మారినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్కసారి కూడ జిల్లా పార్టీ కార్యాలయం లోకి రాకపోవడం ఆయనకు మైనస్‌గా మారింది.

శ్రీవారి సేవలో హోమ్‌మంత్రి నాయిని



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తెలంగాణ హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి సోమవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తెల్లవారుజామున విఐపి ప్రారంభ దర్శన సమయంలో ఆలటానికి చేరుకున్న ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగ నాయకుల మండపం వద్ద అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల నాయిని నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మనుమరాలు, మనుమడు వుట్టువెంట్రుకలు తీసి స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో, స్నేహభావంతో ఉండాలని కోరుకున్నారు.

దళితుడికి అన్యాయం జరిగితే సహించం



కరీంనగర్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఒక్క దళితుడికి అన్యాయం జరిగినా సహించేది లేదని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి మీడియాతో తెలిపారు. బలగాలన్నీ సిరిసిల్లలో దించినా కార్యక్రమం చేసితీరుతామని ఆయన అన్నారు. నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నేరెళ్ల ఘటనపై అసెంబ్లీ, మండలిలో ప్రస్తావిస్తామన్నారు. ఇసుక మాఫియా దాడిలో చనిపో యిన కుటుంబాలకు కాంగ్రెస్ తరపున పరిహారం అందజేస్తామని ఆయన చెప్పారు. నియోజకవర్గాల పెంపుపై ప్రభుత్వం నిర్ణయాన్ని బట్టి మా కార్యా చరణ ప్రకటిస్తామన్నారు.

సిట్ ఎదుట హాజరైన హీరో తనిష్

మీడియాకు హీరో విజ్ఞప్తి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : డ్రగ్స్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని వర్ధ మాన హీరో తనీష్ తెలిపారు. సోమవారం అబ్కారీ కార్యాలయంలో ఆయన సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. నాలుగు గంటలపాటు ఆయనను అధికారులు ప్రశ్నించారు. విచారణ ముగిసిన తర్వాత తనీష్ విలేకరులతో మాట్లాడారు. మీడియాలో కథనాలు ప్రసారం చేసే ముందు ఒకసారి నిర్ధారణ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరాధారిత కథనాలతో తమ కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ భాగంగా ఆయనకు అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. డ్రగ్స్ వ్యవహారంలో ఇప్పటివరకు దర్శకుడు పూరి జగన్నాథ్, కెమెరామెన్ శ్యామ్ కే నాయుడు, ఆర్ట్ డైరెక్టర్ చిన్నా, నటుడు సుబ్బరాజు, హీరోయిన్ చార్మి, ముమైత్ ఖాన్, హీరో రవితేజ, నవదీప్ తరుణ్‌లను సిట్ అధికారులు ప్రశ్నించారు.

రాష్ట్ర గతిని మార్చనున్న ఈ-ప్రగతి

- డిజిటల్ పాలన దిశగా సన్నద్ధమవుతున్న ప్రభుత్వ శాఖలు
- అన్ని శాఖల్లో ఇక ఈ-ప్రగతి చాంపియన్లు
- ఈ-ప్రగతి ఆధ్వర్యంలో ఆరు నెలల శిక్షణ
- తొలి విడతలో 120 మంది అధికారులకు ప్రత్యేక శిక్షణ
- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : డిజిటల్ పాలనలో ఒక కొత్త శకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలకనుంది. ప్రభుత్వ శాఖల్లో సంక్లిష్టమైన విధానాలు, సుపరిపాలనకు అవరోధం కాకుండా ఉండాలి. సులభమైన తరహాలో ప్రజలకు సేవలందించే వ్యవస్థ రూపుదిద్దుకోవాలి. ఇందుకు ఉమ్మడి వేదిక ద్వారా అధికారులంతా ఒకే పద్ధతిని అవలంబించాలి. ఈ ఆలోచనల నుంచి ఆవిర్భవించింది ఈ-ప్రగతి. ముందునుంచి కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐ.టీ లో కొత్త ఆవిష్కరణలకు, వినూత్నకార్యక్రమాలను అమలుచేస్తూ వస్తున్నారు. ప్రజలకు మరింత చేరువైన, సులభతరమైన పాలన అందాలంటే డిజిటల్ పరివర్తన తీసుకురావడమే సరైన మార్గమని సంకల్పించారు. గతంలో అధికారులకు ఐ.ఐ.ఎం. అహ్మదాబాద్ నుండి శిక్షణ ఇచ్చి ఈ-గవర్నెన్స్ కు నాంది పలికిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఈ విషయమై యోచించి ఈ-ప్రగతి కామన్ ప్లాట్‌ఫాంకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పాలనా తీరుతెన్నుల్లో గతి మారాలని, వేగం పుంజుకోవాలని, ప్రభుత్వం దగ్గర పని అంటే జాప్యం జరుగుతుందని భయపడే పరిస్థితి నుంచి బయటకు రావాలని అనేక పథకాలు, కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. పాలన మరింత ప్రజలకు చేరువై అందుబాటులో ఉండడానికి మరియు ప్రజలు ప్రగతి రథచక్రాలై పరిపాలనలో భాగస్వాములను చేయడానికి ఆవిష్కృతమైంది 'ఈ-ప్రగతి'. దీనికి ఒక ప్రత్యేక అథారిటీ ఏర్పాటైంది. ఈ-ప్రగతి ఛాంపియన్లను అన్ని శాఖల నుంచి ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ కొత్త యజ్ఞానికి శ్రీకారం చుట్టనున్నారు. వివిధ శాఖల్లో ఫైళ్ళ కదలికల నుంచి అత్యున్నత స్థాయిలో పాలన పరమైన నిర్ణయం తీసుకునే వరకు ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యం, ఇతర లోటుపాట్లకు ఇక చెల్లు చీటీ పాడడానికి ఈ-ప్రగతి దిక్సూచి కాబోతోంది.

ఈ-ప్రగతిలక్ష్యం ఇదీ...

డిజిటల్ పాలనకు అన్నిశాఖలు పరివర్తనచెందడం. వివిధశాఖల్లో పౌరులకు అవసరమైన సుమారు 300 వరకు ఉన్న సేవలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం ప్రత్యేక తరహాలో 24 ఐ.టీ ప్రాజెక్టులను రూపొందిస్తారు. పెద్దగా వినియోగంలో లేని పాత సేవలను తొలగించి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త సేవలను అన్ని శాఖలతో అనుసంధానం చేస్తారు. వీటిలో ప్రభుత్వ అధికారులు తమ పని విధానంలో మరింత మెరుగుదల సాధించడానికి, ఎప్పటికప్పుడు తాజా పరిణామాలను అందివుచ్చుకోడానికి యాప్ లను కూడా ఈ-ప్రగతి అథారిటీ అందుబాటులోకి తెస్తుంది. మొత్తం ప్రజలకు అందే సేవలన్నిటినీ సమర్థవంతంగా నిర్వహించడానికి ఏర్పాటు ఏర్పాటు చేస్తున్న డిజిటల్ వేదికే ఈ-ప్రగతి. దీనిద్వారా ముందుగా ఆయాశాఖలు ఏసేవలు అందిస్తున్నాయి, వాటిని సులభతరంగా, అడ్డంకులు కలగనీయకుండా రూపాంతరం చేసి ప్రజలకు ఎలా అందించాలి అనే అంశానికి ఐటీ ప్రాజెక్టులను రూపొందిస్తారు. వాటిని ప్రభుత్వంలోని అన్నిశాఖలు ఉమ్మడి ఆలోచన విధానంతో అమలుచేయాల్సి ఉంటుంది. ఇందుకు ప్రత్యేకంగా డాష్‌బోర్డును కూడా మరింత విస్తృతంగా వినియోగంలో కి తెచ్చి అన్ని శాఖలకు అందుబాటులో ఉంచనున్నారు. దీనికి ఈ-ప్రగతి అథారిటీ కేంద్ర బిందువుగా ఉండి నిరాటంకంగా ప్రాజెక్టులు కొనసాగడానికి నిర్వహణ, పర్యవేక్షణ చేస్తూ ఉంటుంది. గతంలో ఐ.టీ ఆధారిత పాలన వ్యవహారాలపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ మేనేజిమెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ప్రత్యేక శిక్షణ ద్వారా నైపుణ్యాన్ని గడించిన కొందరు అధికారులను ఇప్పుడు ఈ-ప్రగతి లో ప్రత్యేకంగా వినియోగించనున్నారు. గతంలో ఐ.ఐ. ఎం. అహ్మదాబాద్ ద్వారా శిక్షణ పొందిన ప్రస్తుత ఐటి సలహాదారుగా సేవలందిస్తున్న జే. సత్యనారాయణ, ఐటి శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న విజయానంద్ ఆధ్వర్యంలో సీఎ ఆలోచనలను ముందుకు తీసుకుపోతున్నారు.

2017-18ని ఈ-ప్రగతి సంవత్సరంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్తవ్యవస్థను ఉధృతంగా అన్నిశాఖల్లోనూ వినియోగంలోకి తేవడానికి నిర్ణయించింది. ప్రతిశాఖనుంచి ఇద్దరునుంచి అయిదుగురు అధికారులను ప్రత్యేకంగా ఎంపిక చేసి ఈ-ప్రగతి ప్రాజెక్టుపై అవగాహన కల్పించడానికి ఆరునెలలపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది ఈ-ప్రగతి అథారిటీ. ప్రపంచ వ్యాప్తంగా కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతికత, కొత్త తరహా ప్రభుత్వ పాలనా వైపు ఆంధ్ర ప్రదేశ్‌ను కూడా రూపుదిద్దేలా ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన చర్యలు ఈ-ప్రగతి ద్వారా చేపట్టబోతోంది. ఈ వ్యవహారాలను అధ్యయనం చేసి నైపుణ్యాన్ని గడిం చిన ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ (ఐ.ఎస్.బి) కి ఈ శిక్షణ బాధ్యతలను అప్పగించారు. ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో ఆరునెలలపాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎంపికచేసిన సుమారు 350 మంది అధికారులకు ప్రత్యేక శిక్షణను విడతల వారీగా ఇవ్వడానికి రంగం సిద్ధమైంది.

మధ్యలో ఆన్‌లైన్ ద్వారా కూడా శిక్షణ ఉంటుంది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి మొదటి దశలో 120 మందికి తొలివిడతగా మూడురోజులు విజయవాడలో జరిగే ఈ-ప్రగతి శిక్షణ కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ-ప్రగతి అథారిటీ సీఈఓ, ప్రారంభోన్యాసం చేస్తారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి కే.విజయానంద్, ప్రభు త్వ సలహాదారు జె.సత్యనారాయణ, ప్రారంభ ప్రసంగాలు తర్వాత శ్రీ సిటీ చైర్మన్ శ్రీనిరాజు ప్రధాన ప్రసంగాన్ని ఇవ్వనున్నారు, అనంతరం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రసంగం చేస్తారు. ప్రజలకు మరింత చేరువ య్యేందుకు ఈ-ప్రగతి ఏర్పాటు ఆవశ్యకత, రాష్ట్ర పాలనలో చేపడుతున్న సంస్కరణలు వంటి అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం ఈ కార్యక్రమంలో ప్రత్యేకం. ఐ.ఎస్.బి కి చెందిన నిష్ణాతులైన నిపుణుల చేత శిక్షణ ఇప్పించనున్నారు. రాష్ట్ర ఐ.టీ శాఖ ఆధ్వర్యంలో ఈ- ప్రగతి అథారిటీ శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు ఐ.ఎస్.బి ప్రత్యేక సర్టిఫికెట్ ను కూడా అంద జేయనుంది.

జూరాల నుంచి దిగువ జలాశయాలకు నీటి పంపింగ్



జోగులాంబ గద్వాల : ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు భారీగా వరద నీరు మరి కొద్ది క్షణాల్లో రాబోతోంది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టు నుంచి దిగువ జలాశయాలకు నీటి పంపింగ్ కొనసాగు తుంది. జూరాల నుంచి భీమా, నెట్టెం పాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేశారు అధికారులు. ఎడమ కాల్వకు 900 క్యూసెక్కులు, కుడి కాలువకు 650 క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల ప్రస్తుత నీటి మట్టం 5.88 టీఎంసీలు, కాగా పూర్తిస్థాయి నీటిమట్టం 9.66 టీఎంసీలు. ఆల్మట్టి డ్యాంలో ఆదివారం సాయంత్రం వరకు 123.32 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యాంలోకి ఇంకా 37,332 క్యూసెక్కుల వరద కొనసాగుతున్నది. దీంతో దిగువకు 21,683 క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు దాదాపుగా పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామ ర్థ్యం 37.646 టీఎంసీలుకాగా ప్రస్తుతం 36.54 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆదివారం సాయంత్రానికి 19,278 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగు తున్నది. ప్రాజెక్టు నిండేదశకు చేరుకుంటుండటంతో దిగువకు 16,970 క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి దిగువకు నీరు వదలడంతో జూరాల ప్రాజెక్టుకు సోమవారం వరద ప్రవాహం మొదలు కానుంది.

కిలాడీ మహిళను అరెస్టు చేసిన పోలీసులు



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్లను తెరిచి రాష్ట్రంలోని యువకులను మోసం చేస్తున్న ఓ కిలాడీ లేడిని సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. మహిళ కానిస్టేబుల్ అంటూ చెప్పుకున్న సదరు యువతి దగ్గరి నుండి ఓ పోలీస్ డ్రెస్‌తోపాటు 24 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని సిఐ శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి చెందిన ప్రత్యూషరెడ్డి అనే మహిళ ఫేక్ అకౌంట్ల ద్వారా యువకులను బుట్టలో వేసుకుంటూ మోసాలకు పాల్పడుతుందన్నారు. రెండు రోజుల క్రితం తమకందిన ఫిర్యాదుతో కేసును చేదించామని సదరు యువతిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దని ఒకటికి రెండుసార్లు చూసుకున్న తర్వాతే నిర్దారించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అదే జోరు... కొనసాగుతున్న కంచాల హోరు

- గృహ నిర్బంధంలోనూ ఆందోళన
- వందలాదిగా తరలివస్తున్న కాపు సంఘీయులు



కాకినాడ, సూర్య ప్రతినిధి : కాపులను బిసిల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో చావో.. రేవో.. చలో అమరావతి పేరుతో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టదలచిన పాదయాత్రను అడ్డుకొని ఇంటికే పరిమితం చేయడంతో అతనితోపాటు కాపు జెఏసి నాయకులు కూడా అక్కడే ఉండిపోయారు. ప్రతి రోజు భోజన సమయంలో ముద్రగడ పద్మనాభం ఇచ్చిన పిలుపు మేరకు కాపుల ఆకలి కేకల ఆక్రందన కంచాలపై గరిటెలతో కొడుతూ తెలియ జేస్తున్నారు. ముద్రగడ పద్మనాభంతో పాటు ఆయన భార్య పద్మావతి, కోడలు, కొడుకులు, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ గోడును వినిపిస్తున్నారు. పాదయాత్ర నిలిపివేయడం, అదే సమయంలో అనేక చోట్ల వివిధ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు మోటార్ సైకిల్ ర్యాలీలు యదేచ్ఛగా నిర్వహించినప్పటికీ పోలీస్‌లు పట్టించుకోకపోవడంతో కాపు వర్గీయుల నుండి తీవ్రమైన నిరసన వ్యక్తమవుతోంది. కాపులకేనా సెక్షన్ 30, 144లు, మిగిలిన వర్గాలు, కులాలు, రాజకీయ పార్టీలకు వర్తించవా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. పాదయాత్ర నిలిచిపోయిన తర్వాత ఫేస్‌బుక్‌లలో, వాట్సాప్‌లలో నేరుగా ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి చినరాజప్పపై కూడా పెద్ద ఎత్తున కాపులు ధ్వజమెత్తుతున్నారు. ఇదిలా వుండగా పాదయాత్ర నిలిచిపోయిన తర్వాత జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాల నుంచి సైతం కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన రాజకీయ నాయకులు, న్యాయవాదులు, ప్రముఖులు ముద్రగడ ఇంటికి తరలి రావడంతో కోలాహల వాతావరణం నెలకొంది. అయితే అచ్చంపేటలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ గానీ, ఇతర అధికార పార్టీ నాయకులు గానీ ముద్రగడ అంశాన్ని పాత్రికేయుల ముందు ప్రస్తావించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ముద్రగడ పద్మనాభాన్ని విమర్శించడం, ఇబ్బందులకు గురిచేయడం వల్ల కాపు వర్గంలో టిడిపి సానుభూతి కోల్పోతుందని, పద్మనాభం పట్ల వారిలో అభిమానం పెరుగుతుందన్న భావనతో వారున్నట్టు తెలుస్తోంది.

నేరెళ్ల ఘటనను కావాలనే రాజకీయం చేస్తున్నారు



ఎంపి దయాకర్, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : నేరెళ్ల ఘటనను కాంగ్రెస్ నేతలు కావాలనే రాజకీయం చేస్తున్నారని టిఆర్ఎస్ నేతలు ఫైర్ అయ్యారు. సోమవారం హన్మకొండలోని టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపి పసునూరి దయాకర్ ఎమ్మెల్యే రాజయ్యలు విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టుబడి ఉన్నారని అన్నారు. ఇసుక లారీలను తగులబెట్టిన వారిని మాత్రమే పోలీసులు అరెస్టు చేశారన్నారు. సిరిసిల్లలో మంత్రి కెటిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎదుర్కోలేకే కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. దళితులకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు పలు రాజకీయ అవకాశాలను కల్పించారని గుర్తు చేశారు. అంతర్జాతీయ లెదర్ పార్కును స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు సిఎం కెసిఆర్ అంగీకరించారన్నారు.

త్వరలోనే మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా దీనిని ప్రారంభిస్తామన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు రావాల్సిన లెదర్ పార్కును ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోయారని విమర్శించారు. ఈ పార్కులో పాదరక్షలు, వస్త్రాల తయారీతోపాటు అనేక ఉప పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ముప్పారం, దేవునూర్ గ్రామాల మధ్య ఏర్పాటు కావాల్సిన టెక్స్టైల్ పార్కును గీసుకొండ మండలానికి తరలించుకుపోయారని ఆ ప్రాంతంలో వేరే ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమానికి నిధుల కొరత లేదన్న ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో దళిత ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు జోరిక రమేశ్, సోమిరెడ్డి, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, గుజ్జరి స్వరూప రాజు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించాలి'



సూర్యాపేట, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరం దిశాగా అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. సురేంద్ర మోహన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ నందు జనహితలో ఫిర్యాదు చేసుకున్న వికలాంగులకు ట్రై సైకిల్‌లను పంపిణి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ఐటి విభాగం రూపొందించిన జనహిత ప్రత్యేక పోర్టల్‌కు ప్రజల నుండి స్పందన బాగుందని తలిపారు. ప్రస్తుతం అనేక వ్యయ ప్రయాసలతో ప్రతి సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహంచే ప్రజావాణికి వచ్చి అధికారులను కలిసి తమ విన్నపాలను ఇచ్చే అవసరం ఇక ఉండదని తెలిపారు. జనహితకు నేరుగా లాగిన్ అయి ఆన్ లైన్ ద్వారా సెల్‌ఫోన్ నుండి వాట్సప్ చేసి తమ సమస్యలను విన్నవించారు. వారి సమస్యల సర్వర్ లో రికార్డు అయి సంబందిత అధికారికి నేరుగా చేరుతుందని నిర్ధేశిత సమయంలోపు ఆ సమస్యలను అధికారి పరిష్కరిస్తారని తెలిపారు. అనంతరం జనహిత ద్వారా మోతే మండాలానికి చెందిన రమేష్, హుజూర్‌నగర్ కి చెందిన షేక్ తార బీ, ఆర్. రాంబాబు, రాంప్రసాద్, నేరేడుచర్ల మండలానికి చెందిన చంద్రయ్యకి ట్రై సైకిల్‌లను అందజేశారు. ఈ కార్య క్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి మున్నయ్య, జనహిత ఐటి సభ్యులు బి. కృష్ణంరాజు, కె. జగదీష్‌బాబు, డి. ఆంద్రూ జేమ్స్, వై. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

తిరుపతి, మేజర్‌న్యూస్ : తిరుమలలో సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అవసరమైన ఇంజినీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల ఈవో కార్యాలయంలో సోమవారం సీనియర్ అధికారులతో వారపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గరుడసేవనాడు భక్తుల కోసం తిరుపతిలో గుర్తించిన పార్కింగ్ స్థలాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు సులువుగా పార్కింగ్ స్థలాలను గుర్తించేందుకు వీలుగా ఫ్లెక్సీలు, సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అడ్వాన్స్ బుకింగ్‌లో గదులు పొందిన భక్తులు గడువుకు ముందే ఖాళీ చేసిన పక్షంలో రీఫండ్ల చెల్లించేందుకు వీలుగా ఆధార్ నంబరును బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానం చేసుకునేలా వారికి టిటిడి సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్స్ (డిఎఫ్‌ఎండి), సిసి కెమెరాలను త్వరితగతిన సమకూర్చుకోవాలని సివిఎస్‌వోకు ఈవో సూచించారు. కాల్‌సెంటర్‌లో భక్తులు అడిగే సమాచారాన్ని వేగవంతంగా అందించేందుకు వీలుగా సిబ్బందితో కూడిన ప్రత్యేక కాల్‌సెంటర్ సెల్ ఏర్పాటుచేయాలని తిరుపతి జెఈవోను కోరారు. హర్యానా రాష్ట్రంలోని క్షురుక్షేత్ర, కన్యాకుమారిలో నిర్మిస్తున్న శ్రీవారి ఆలయాల వద్ద అర్చకులు, సిబ్బందికి అవసరమైన నివాసగృహాలను త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో టిటిడి తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు, తిరుపతి జెఈవో పోల భాస్కర్, సివిఎస్‌వో ఎ.రవికృష్ణ, చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఫ్ఏ,సిఏవో ఓ.బాలాజి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీలో అగ్రగామి 'ఆంధ్రప్రదేశ్'

టిడిపి జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి కిమిడి

కాకినాడ, సూర్య ప్రతినిధి : ఉపాధి హామీలో దేశంలనే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, గత సంవత్సరం రూ. 8 వేల 500 కోట్లు నిధులు ఖర్చు చేయడం ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కిమిడి కళా వెంకట్రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.2500 కోట్లు నిధులు మంజూరైతే దానిలో వెయ్యి కోట్లు వరకే పనులు అయ్యేవని, మిగిలిన సొమ్ము మురిగిపోయేదని ఆయన గుర్తుచేశారు. పిఠాపురంలో జరిగిన జిల్లా తెలుగుదేశం సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకే ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ తన మీడియాతో అసత్య ప్రచారాలు చేయిస్తోందన్నారు. 50 సంవత్సరాల్లో ఉద్యోగులను తొలగిస్తారని, జీవోలు చేస్తున్నారని చేస్తున్న ఆరోపణలను ఖండించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని యనమల అన్నారు. దీనిపై జీవోఎం నియమించడం జరిగిందని, విధి విధానాలపై నిపుణులతో చర్చిస్తున్నామన్నారు.

విదేశాల్లో ఇది ఎలా అమలు అవుతోందో పరిశీలిస్తున్నామన్నారు. నా 35 ఏళ్ల రాజకీయ జీవితంలో వైకాపా లాంటి ప్రతిపక్షాన్ని ఎన్నపూ చూడలేదన్నారు. మంత్రి కమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ నంద్యాలలో టిడిపి గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. అక్కడ వైకాపాకి పోటీ చేసే అభ్యర్థి కూడా లేడన్నారు. అందుకే టిడిపి నాయకుడిని పోటీలో నిలింపిందని, మోహన్ రెడ్డి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎన్నో పదవులు ఇచ్చిందని, అయినా ఆయన వైకాపా పంచాన చేరడం దారుణమన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు అధ్యక్షత వహించగా, సమావేశంలో ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, రవివర్మ, చౌదరి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, ఎస్‌విఎస్ఎన్.వర్మ, అయితాబత్తుల ఆనందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం తీరుపట్ల కొవ్వొత్తులతో నిరసన



నరసాపురం, మేజర్‌న్యూస్ : కాపులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలుగుదేశం ప్రభుత్వం తన చిత్తశుద్ధి చాటుకోవాలని, కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం పట్ల ప్రభుత్వ తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం సాయంత్రం అంబేద్కర్ సెంటర్లో కాపు నాయకులు కొవ్వుత్తులతో నిరసన ప్రదర్శన గావించారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు గావించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు కోటిపల్లి సురేష్ ,దాసరి శ్రీనువాసు, గుగ్గిలపు మురళి, పోలిశెట్టి మధుసూదనరావు, వన్నెంరెడ్డి శ్రీనువాసు, చెన్నా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి కలెక్టర్ సహాయం



కాకినాడ, సూర్య ప్రతినిధి : 2017 నవంబర్‌లో కెనడాలో జరిగే ఐఎస్‌సి ఒలింపిక్‌లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థికసహాయాన్ని అందించాలని ఆర్తమూరుకు చెందిన బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారిణి శివజ్యోతి ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడిని కోరారు. సోమవారం తిమ్మాపురం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఒక విజ్ఞాపన పత్రాన్ని మంత్రికి అందచేయగా ఆ విజ్ఞాపన పత్రాన్ని ఆయన పరిశీలించి ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రాకు యనమల సూచించారు. ఈ సందర్భంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి శ్రీ శివజ్యోతి పరిస్థితిని వివరిస్తూ గత 8 సంవత్సరాలుగా షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా, రాష్ట్ర, జాతీయ పోటీలలో పాల్గొందని, శివజ్యోతి కుటుంబం పేద కుటుంబమని నవంబర్ నెలలో కెనడాలో జరిగే ఐఎస్‌సి ఒలింపిక్‌లో పాల్గొనేందుకు రూ.3 లక్షలు ఆర్థిక సహాయం చేయాలన్నారు.

రైల్వేను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం

- సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ హెచ్చరిక
- రైల్వే పోస్టుల భర్తీకి డిమాండ్

కాకినాడ, సూర్య ప్రతినిధి : వ్యాపారవేత్తలకు అనుకూలంగా రైల్వేస్టేషన్లను పిపిపి విధానంలో లీజుకు ఇవ్వడం, రైల్వే కర్మాగారాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం మానుకోవాలని, లేకుంటే జాతీయస్థాయిలో ఉద్యమిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్.శంకర్‌రావు హెచ్చరించారు. సామర్లకోటలో జరిగిన కార్మిక బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం కాకినాడ చేరుకున్న యూనియన్ నాయకులు టౌన్ రైల్వేస్టేషన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ఏడో వేతన సంఘం ఇచ్చిన కార్మిక వ్యతిరేక సిఫార్సులను 40 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు. రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ఇంటి అద్దె అలవెన్స్ 30, 20, 10 శాతాలుగా ఇవ్వాలని, రద్దు చేసిన 52 అలవెన్స్‌లను తిరిగి ఇవ్వాలని కోరినట్టు ఆయన తెలియజేశారు. నిరవధిక సమ్మె చేయాలని సమ్మె నోటీసు ఇచ్చామని,



అయితే కేంద్ర మంత్రులు రాజనాథ్‌సింగ్, అరుణ్‌జైట్లీ, సురేష్, ప్రభు యూనియన్ ప్రతినిధి సమావేశాన్ని అలవెన్స్‌ల మీద, కనీస వేతనం మీద, నూతన పింఛను విధానం మీద కమిటీలు చేసి 3 నెలల్లో రిపోర్టు రప్పించి న్యాయం చేస్తామని అంగీకరించారని, దీంతో సమ్మెను వాయిదా వేసినట్టు ఆయన తెలిపారు. అయితే 10 నెలల తర్వాత ఒక్క అలవెన్స్ కమిటీని మాత్రం తన రిపోర్టు ప్రభుత్వానికి సమర్పించినందున ఆ నివేదిక ఆధారంగా ఏ కమీషన్ ఇచ్చినా ఇంతే అద్దె అలవెన్స్ పెంచకుండా యదాతథంగా ఆమోదిస్తూ గత జనవరి 1వ తేదీ నుండి అమలు చేయమని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందన్నారు. పే-కమీషన్ రిపోర్టు 2016, జనవరి 1 నుంచి అమలు చేయాల్సి వుందని, దానిని కాదని అలవెన్స్‌ను మాత్రం జూలై 1వ తేదీ నుండి అమలు చేయడం మూలంగా ప్రతి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఇంటి అద్దె అలవెన్స్ రూ.40వేలు వరకూ నష్టపోతున్నారన్నారు. కనీస వేతనం, నూతన పింఛను విధానం అనేది ఇంత వరకూ కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టులే లేవన్నారు. ఈ రిపోర్టులను సత్వరం రప్పించుకొని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేయాలని, లేకుంటే సమ్మె అనివార్యమవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో విజయవాడ డివిజనల్ సెక్రటరీ జీవిఎన్.శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ పి.రామగోపాల్, కాకినాడ బ్రాంచ్ సెక్రటరీ ఎండి.రియాజ్, అధ్యక్షులు వివిఎస్. మూర్తి, సామర్లకోట బ్రాంచ్ సెక్రటరీ శ్రీధర్, రాజబాబు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నెల రోజులు పుష్కరిణి మూసివేత

భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పుష్కరిణి నెల రోజుల పాటు తాత్కాలికంగా మూసివేయనున్నారు. సెప్టెంబర్ 23వ తేది నుంచి అక్టోబర్ 2వ తేది వరకు తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు ముందు శ్రీవారి పుష్కరిణిని శుద్ధిచేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆగస్టు 1వ తేది నుంచి 30వ తేది వరకు పుష్కరిణిలోకి భక్తులు అనుమతించరు. పుష్కరిణి గేట్లు మూసివేసి నీటిని మొత్తాన్ని తోడేస్తారు. తరువాత ఫ్లోరింగ్‌కు మరమ్మతులు చేసి అన్ని ప్రాంతాల్లో రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు పుష్కరిణి పరమడ దిశగా తాత్కాలిక స్నానపు గదులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పుష్కరిణి వద్ద ఈ సమాచారాన్ని తెలుపుతూ వివిధ భాషల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

ఇండస్ట్రియల్ ఎస్టేట్ అడ్డుకున్న జడ్పీ చైర్మన్ బాపిరాజు

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆరోపణ

తాడేపల్లిగూడెం మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చదువుకున్న వందలాది మంది విదార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని గూడెం మండలంలో ఆరుగోలను గ్రామంలో 50 ఎకరాల జిల్లా పరిషత్ భూమిని గుర్తించి దానిని ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ప్రపోసల్ పంపితే దానిని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు అడ్డుకోవడం తగదని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం విద్యార్థులకు, చదువుకున్న నిరుద్యోగులకు జీవనోపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో గూడెం మండలం ఆరుగోలను గ్రామంలో జిల్లా పరిషత్‌కు సంబందించిన 50 ఎకరాల భూమిని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టిలో పెట్టడం జరిగిందని దానికి అయన సానుకూలంగా స్పందించి పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లాపరిషత్‌కు తీర్మాణం కోసం పంపితే దానిని జిల్లాపరిషత్ చైర్మన్ బాపిరాజు మరియు పరిషత్ ఏకగ్రీవంగా తిర్మాణాన్ని వ్యతిరేకించి అడ్డుకున్నారని అన్నారు. తాడేపల్లిగూడెం అబివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మాటలు చెప్పిన ఇండస్ట్రీయల్ కారిడార్‌ను అడ్డుకున్న జిల్లాపరిషత్ చైర్మన్ బాపిరాజు గూడెం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దానిని ఆమోదిస్తే జిల్లాపరిషత్ వ్యతిరేకించడం సిగ్గుచేటు అని అన్నారు.తీర్మాణాన్ని వ్మతిరేకించిన వ్యక్తుల ఆలోచనలు ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. వచ్చే కాబినేట్ సమావేశంతో తాడేపల్లిగూడెంకు ఇండస్ట్రీయల్ కారిడార్‌ను ముఖ్యమంత్రి ద్వారా ఆమోదం లభిస్తుందన్నారు. తాడేపల్లి గూడెం అభివృద్ధికి నిరంతారాయంగా పనిచేస్తుంటే దానిని సమర్ధించడం మాని మాపై అరోపణలు, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించేలా స్థానిక దేశం నాయకులు వ్యవహరిస్తున్నారని మంత్రి అవేదన వ్యక్తం చేసారు. తాడేపల్లి గూడెంకు విద్యాహబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వ డిగ్రి కాలేజిని తీసుకు వస్తే దానికి భూమి ఇవ్వడం కుదరదని కాలేజి కట్టడం ఇష్టం లేదని స్థానిక కౌన్సిల్ రిటన్‌గా లేఖను పంపడం అభివృద్ధిని అడ్డుకుంటునట్లు కాదా అని ప్రశ్నించారు. గొల్లగూడెం చేరువు విషయంలో దానిని కౌన్సిల్ తీర్మాణం కొసం పంపితే దానిని రాద్ధాంతం చేసి కోన్ని నెలల పాటు పెండింగ్‌లో పెట్టడం వల్ల అక్కడ నిర్మించ తలపెట్టిన అత్యాధునిక రైతు బజార్ కాస్త హర్యణ రాష్ట్రంకు తరలివెల్లిందని ఇప్పుడు ఇక్కడ మామూలు రైతు బజార్ కట్టాల్సి పరిస్థితి ఏర్పడిందని ఇది అభివృద్ధిని అడ్డుకోవడం కాదా అని దేశం నాయకు లను ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆరోపణలు మానుకుని అబివృద్ధిలో కలిసి పనిచేయాలని మంత్రి మాణిక్యాలరావు తెలుగుదేశం నేతలకు సూచించారు.

సుమారు 45 కోట్లతో పలు అబివృద్ధి పనులకు నిధులు :

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని పెంటపాడు మండలానికి సంబందించి డ్రయిన్ అండ్ల ఇరిగేషన్‌కు సంబందించిన 45కోట్ల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని పైడికొండల మాణిక్యాలరావు వెళ్ళడించారు. సుమారు కోటి రూపాయలతో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో దేవాలయాల అబివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ



పరిధిలో పెంటపాడు మండలం, గూడెం మండలంలో గల ఇల్లు లేని కుటుంబాలకు తాడేపల్లిగూడెం పట్టణంలో నిర్మించనున్నట్లు ఇల్లు లేని ప్రతి ఒక్కరు దరకాస్తు చేసుకోవాలని అన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖమంత్రి ముప్పవరపు వెంకయ్యానాయుడు రాష్ట్ర ఉపరాష్ట్రపతిగా బాద్యతలు చేపట్టే క్రమంలో రాష్ట్రానికి మరో 20 వేల ఇళ్ళను మంజూరు చేసారని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుకు మంత్రి మాణిక్యాలరావు ధన్యవాదాలు తెలిపారు.ఇల్లు లెని ప్రతి వారికి ఇళ్ళు కట్టించి ఇస్తామని అన్నారు.ఈ సమావేశంలో బిజేపి నాయకుల కంచుమర్తి నాగేశ్వరరావు, కర్రి ప్రభాకర బాలాజీ, పోతుల అన్నవరం, యేగ్గిన నాగబాబు, పెరిచర్ల మురళికృష్ణం రాజు,ఐ.బాలకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

రసాభాసగా మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



నరసాపురం, మేజర్ న్యూస్ : నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధా రణ సమావేశం సోమవారం జరిగింది. సభ ప్రారంభంతోనే ప్రతిపక్ష, అధికార పక్ష కౌన్సిలర్లు పరస్పర దూషణలతో సాగింది. పట్టణంలో అనేక ప్రజా సమ స్యలను ప్రక్కన బెట్టి అనవసర చర్చలెం దుకు అంటూ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు అన్నారు. 26 వ వార్డు కౌన్సిలరు కారిచర్ల ఈశ్వరరావు మున్సిపల్ పరిధిలోని స్థలాలు కబ్జాకు గురౌవుతుంటూ మున్సిపల్ అధికారులు పట్టించుకోరా అని ప్రశ్నించారు. పట్టణంలోని పలు ప్రధాన రహదారి కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచిం చారు. పట్టణంలో పలు సమస్యలు గత మూడేళ్ళగా చెబుతున్నానని ఇంతవరకు పరిష్కారం దొరకలేదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సాయినాధ్ ప్రసాద్ అన్నారు. కౌన్సిలర్ కామన బుజ్జి మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు వితంతు, వృద్ధాప్య పించన్లు అందడం లేదని అధికారుల పర్యవేక్షణ లోపించిందన్నారు. చైర్ పర్సన్ పసుపులేటి రత్నమాల కమీషనర్ బి.వి రమణను వివరణ అడిగారు. సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనాలను కాపాడండి

జల వనరుల శాఖ ఉద్యోగులు నిబద్ధతతో పని చేయాలి



విజయవాడ, సూర్యప్రధానప్రతినిధి : రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా జలవనరుల శాఖ ఉద్యోగులు నిబద్దతతో పనిచేసి ప్రభుత్వానికి మరింత మంచి పేరు తీసుకురావాలని జలవనరులశాఖ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ (పరిపాలన) రవికుమార్ తెలిపారు. సోమవారం విజయవాడ రామవరప్పాడు రింగు సమీపంలో గల జల వనరుల శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ పదవి విరమణ చేసిన రవి కుమార్‌కు జరిగిన అభినందన సభలో పలువురు ఇంజనీర్లు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో జలవనరులశాఖ అత్యంత కీలకమైందన్నారు. ఈ శాఖలో పనిచేస్తూ దేశానికి వెన్నుముకైన రైతులకు సేవలు అందించడం ఆదృష్టంగా భావించానన్నారు. ప్రభుత్వం జలవనరుల శాఖపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రైతులకు చిట్టచివరి భూముల వరకు సాగునీరు అందించాలని కృతనిశ్చయంతో ఉండటం జలవనరుల శాఖపై మరింత గురుతరమైన బాధ్యతలు పెరిగాయన్నారు. ఈ తరుణంలో ఇంజనీర్లు, ఉద్యోగులు సమిష్టి కృషితో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పదవీ విరమణ అభినందన కార్యక్రమంలో జలవనరులశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజా రెడ్డి, సి.ఈ గిరిధర్‌రెడ్డి, జలవనరులశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు బండి శ్రీనివాసరావు, చంద్రశేఖరరెడ్డి, పి.రమేష్, బి.చిరంజీవి, కృష్ణారెడ్డి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జలవనరులశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్, బెల్ట్‌షాపులను అరికట్టండి

కలెక్టర్, ఎస్పీలను కోరిన చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్

కాకినాడ, సూర్య ప్రతినిధి : జిల్లాల్లో ఇసుక అక్రమ మైనింగ్, రవాణాలను, బెల్టు మద్యం షాపులను పూర్తిగా అరికట్టాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ జిల్లా కలెక్టర్‌లు, పోలీస్ సూపరింటెండెంట్‌లను కోరారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ఇసుక అక్రమాలు, బెల్టుషాపుల నిర్మూలన, ఎంఆర్ వ్యాక్సిన్ పటిష్ఠ పంపిణీ, జన్మభూమి ప్రజా విజ్ఞాపనల పరిష్కారం, రూరల్ హౌసింగ్, రైల్వే ప్రాజెక్టులు, జిల్లా రహదారుల కోసం భూసేకరణ కోసం భూసేకరణ తదితర అంశాలపై సమీక్షిం చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విశాల్ గున్నీ, జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున, జాయిం ట్ కలెక్టర్ 2 జె. రాధాకృష్ణమూర్తి, డిఆర్ఓ ఎం.జితేంద్ర, డిఎంహెచ్ఓ కె.చంద్రయ్య, ఎక్సైజ్, మైనింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజేశ్వరరావు సేవలు అభినందనీయం

విజయవాడ, సూర్యప్రధానప్రతినిధి : చేనేత వినియోగదారులు, చేనేత కార్మికులకు కోఆప్‌టెక్స్ సంస్థ ద్వారా మేనేజర్ ఎ. రాజేశ్వరరావు అందించిన సేవలు కోఅప్‌టెక్స్ సంస్థకే వన్నె తీసుకువచ్చాయని కోఅప్‌టెక్స్ సంస్థ ప్రాంతీయ ఆధికారి అరుల్ రాజన్ అన్నారు. విజయవాడ ఏలూరు రోడ్డునందు గల కోఅప్‌టెక్స్ షోరూం నందు సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తూ సోమవారం పదవీవిరమణ చేసిన రాజేశ్వరరావుకు అభినందన సభ గవర్నర్‌పేటలోని కోఆప్‌టెక్స్ ప్రాంతీయ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాంతీయ ఆధికారి అరుల్‌రాజన్ మాట్లాడుతూ విజయవాడ కోఅప్‌టెక్స్ సంస్థను లాభాల బాటలో నడిపించడంలో రాజేశ్వరరావు అవిరళ కృషి చేశారన్నారు. తమిళనాడు చేనేత సహకార సంస్థలో అసిస్టెంట్ సేల్స్‌మెన్ గా బాధ్యతలు చేపట్టి 36 సంవత్సరాల కాలంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3 ల మేనేజర్‌గా పదోన్నతులు పొంది సీనియర్ సేల్స్ మేనేజర్‌గా సేవలందించి అధికారుల మన్ననలను, చేనేత కార్మికుల అభిమానాన్ని పొందిన రాజేశ్వరరావు సంస్థ ఉద్యోగులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ఆయన పనిచేసిన చీరాల , నిడదవోలు, పొదిలి , విశాఖపట్నం , రాయగడ, భువనేశ్వర్, బరంపూర్, విజయవాడ కోఅప్‌టెక్స్ షోరూం కేంద్రాల నందు సమర్ధవంతమైన సేవలందించి అమ్మకాలలో అగ్రగామిగా నిలిచేవారని తద్వారా కోఅప్‌టెక్స్‌పై ఆధారపడిన చేనేత కార్మికుల ఆర్థిక పురోగతికి తన వంతు కృషి చేసేవారన్నారు. ఆయన సేవలను మార్గదర్శకంగా తీసుకుని కోఅప్‌టెక్స్ సంస్థను చేనేత వస్త్రాభిమానులు మరింత ఆదరించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. సన్మాన గ్రహిత ఎ. రాజేశ్వరరావు మాట్లాడుతూ కోఅప్‌టెక్స్ సంస్థ ఉన్నతాధికారులు అందించిన ప్రోత్సాహంతో షోరూం అమ్మకాలు పెంచేందుకు కృషి చేశారని తన పదవికాలంలో తనకు అన్నివిధాలా సహకరించిన సహచర ఉద్యోగులకు, సంస్థ ఉన్నతాధికారులకు, చేనేత కోఅప్‌టెక్స్ వస్త్రాలను ఆదరిస్తున్న వస్త్రాభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కోఅప్‌టెక్స్ డిప్యూటి రీజనల్ మేనేజర్ కె. చంద్రశేఖర్‌రావు, షోరూం మేనేజరు యస్. హుసేన్ ఫరూఖ్ ఇతర అధికార్లు, సిబ్బంది రాజేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు



'జెడిలతో చర్చించి సత్వర పరిష్కారం అందించాలి'



కాకినాడ, సూర్య ప్రతినిధి : స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం లో ఆదివారం ఉదయం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ ప్రజా విజ్ఞాపనల కార్యక్రమాన్ని నిర్వహించి దళితుల, గిరిజన వర్గాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. విజ్ఞాపనలలో ప్రధానంగా అట్రాసిటీ సంఘటనల్లో బాధితులకు సత్వర పరిహార చెల్లింపు, దోషుల అరెస్ట్, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, భూ సమస్యలపై ప్రజల నుండి అర్జీలు అందుకుని వాటిపై ఆయన జాయింట్ కలెక్టర్2, డిఆర్వో, సాంఘిక సంక్షేమశాఖ జెడిలతో చర్చించి సత్వర పరిష్కారం అందించాలని ఆయన కోరారు.

ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన పరిచయ కార్యక్ర మంలో నూతనంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన నాగాబత్తుల శ్రీనివాసరావును చైర్మన్ శివాజీ, పలు దళిత సంక్షేమ సంఘాలు అభినందించి ఘనంగా సత్కరించాయి. ఈ సంద్భంగా శివాజీ మాట్లాడుతూ దళిత, గిరిజన పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాల, మాదిగలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సముచితమైన ఉన్నత పదవులను కల్పించారన్నారు. దళిత నేతలుగా తనతోపాటు నక్కా ఆనందబాబు, జూపూడి ప్రభాకరరావు, పుష్పరాజ్, జవహర్, డొక్కా మాణిక్యవరప్రసాద్, వర్ల రామ య్య, సాల్మన్‌లకు సిఎం ఈ అపురూప అవకాశాలను కల్పించారన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా పార్టీ క్రియాశీల సభ్యుడిగా చేసిన ప్రజాసేవను గుర్తించి సిఎం చంద్రబాబు నాయుడు తనకు కమిషన్ సభ్యునిగా కీలకమైన పదవి అప్పగించారని, తనపట్ల చూపిన ఆదరణ, నమ్మకాలకు ధన్యవాదాలు తెలిపారు. ఫుడ్ సెక్యూరిటీ చట్టం ఆశయాలను సాకారం చేస్తూ పేదలకు నాణ్యమైన ఆహారం అందించి తనకు అప్పగించిన పదవీ బాధ్యతలకు పూర్తి న్యాయం చేస్తానన్నారు. జిల్లాల రాజమండ్రి, అప్‌లాండ్ ప్రాంతాల్లో దళిత, గిరిజన భూ సమస్యల పరిష్కారానికి త్వరలో ఉన్నతాధికారులతో జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. అన్యాక్రాంతమైన దళిత, గిరిజన భూములను చెరవిడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెసి 2 జె.రాధాకృష్ణమూర్తి, డిఆర్వో ఎం.జితేంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ జెడి శోభారాణి, మాల మహానాడు అధ్యక్షులు ధనరాశి శ్యామసుందర్, వివిధ దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
1 ఆగస్టు 2017



సూర్య



ధీర
VOICE OF WOMEN

అందాన్ని మెరిపించే ముత్యాల ఆభరణాలు

అందం అతివల సొంతం. అందుకు మహిళలు తీసుకోని జాగ్రత్తలంటూ ఉండవు. శరీచ్ఛాయను మెరిసేలా ఉంచుకోవడం కోసం వాళ్లు అనేక సౌందర్య సాధనాలను వాడుతుంటారు. మరి శరీరాన్ని కాంతి వంతంగా ఉంచుకంటే సరిపోతుందా? కాని శరీర సౌందర్యంతో పాటు,దాన్ని ద్విగుణీకృతం చేసే ఆభరణాలు అందంలో కీలక భూమిక పోషిస్తాయి. అందుకే మహిళలు ఆభరణాలకు అంతటి ప్రాధాన్యత ఇస్తారు. ఇక ఆభరణాల విషయానికి వస్తే... బంగారం తరువాత అతివలు ఎంతో ఇష్టపడే వాటిల్లో ముత్యాలకు మొదటి స్థానం ఉంది. బంగారం ధర అమాంతం పెరిగిపోతుండడంతో ప్రస్తుతం మగువలు పెరల్స్ జ్యువెలరీపై ఆసక్తి పెంచుకుంటున్నారు.



మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుండడంతో వీటితో విభిన్న రకాలు, డిజైన్లలో అనేక ముత్యాల ఆభరణాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. కాలేజీలకు వెళ్లే వారినుంచి సామాన్యుల వరకు వీటిని కొనుగోలు చేస్తున్నారు. మెరిసిపోయే ముత్యాలను ధరించి మురిసిపోతున్నారు.

పూర్వకాలంలో ఖరీదైన సహజ ముత్యాలతోనే ఆభరాలను తయారు చేసేవారు. అందువల్ల ఇవి ధనికులు, ఉన్నత కుటుంబాల వరకే పరి మితమయ్యాయి. 1900 దశకంలో కత్రిమ పద్ధతిలో ముత్యాలు తయారు చేయడం కనిపెట్టినప్పటి నుంచి సామాన్యులకు కూడా ఇవి అందుబాటులోకి వచ్చాయనే చెప్పాలి. అందుకే సంపన్నులతో పాటు దిగువ, మధ్యతరగతి మగువలు సైతం ఈ శ్వేతాభరణాల వైపు మొగ్గు చూపుతన్నారు.



సరసమైన ధరలకే ముత్యాలు..

మన హైదరాబాద్ నగరానికి ముత్యాల రాజధాని అనే పేరు ఎప్పటినుంచో ఉంది. పూర్వం ఇక్కడ ము త్యాలను రాశులుగా పోసి అమ్మేవారట. అందుకే దీనికి ముత్యాల నగరం అనే పేరు. క్రమేపీ నాగరికత పెరగడంతో వీటి వాడకం తగ్గింది. అయితే ఇప్పుడు ఆధునిక యువతీ యువకులు ముత్యాల ఆభరణాలను ధరించేందుకు ఇష్టపడుతున్నారు. ఇందుకు బంగారం ధర కొండెక్కి కూర్చో వడం ఒక కారణమైతే, ఆర్టిఫిషియల్ పెరల్స్‌తో ఎంతో అందంగా డిజైన్ చేసిన ఆభరణాలు, యాక్సరీస్ మార్కెట్‌లోకి రావడం మరొక కారణం. ముత్యాలతో చేసిన ఆభరాణాలంటే అతివలకు ఎంతోఇష్టం. అంతేకాదు మార్కెట్లో వీటికి ఎంతో గిరాకీ కూడా ఉంది. సముద్రవు అడుగుల్లో మాత్రమే లభించే ముత్యాలను 1914 నుంచి మంచినీటి చెరువుల్లో కూడా ముత్యాలను పెంచడం నేర్చుకున్నారు రైతులు. ఇక అప్పటినుంచి ముత్యాల వాడకం పెరిగిందనే చెప్పాలి. కారణాలు ఏవైతేనేం మగువల మనసు దోచే ముత్యాల ఆభరణాలు ఈ రోజు మార్కెట్లో సరసమైన ధరలకే లభిస్తున్నాయి.

స్వచ్ఛతకు, విలువలకు సంకేతం ముత్యం..

ప్రాచీన ఈజిప్టులో ముత్యాలకు ప్రముఖ స్థానం కల్పించినట్లుగా చరిత్ర చెబుతుంది. అతి ప్రాచీనమైన ముత్యంగా ప్రసిద్ధి గాంచిన జోమాన్ జపాన్ దేశానికి చెందింది. దీనికి 5500 సంవ త్సరాల చరిత్ర ఉంది. చైనీయులు కూడా వారి అభరణాలలో ముత్యా లు వాడినట్లుగా 4000 సంవత్స రాల చరిత్ర కలిగిన వారి గ్రంథాలు చెబుతున్నాయి. ప్రాచీన చైనీయుల సంకేత భాషలో ముత్యము స్వచ్ఛతకు, విలువలకు సంకేతంగా భావించేవారు. అప్పటి ప్రభు త్వాలు ము త్యాలను పన్ను రూపంలో చెల్లించడానికి కూడా అనుమతించేవి. ధనవంతులైన వారు చని పోయినప్పుడు వాని నోట్లో ఒక ముత్యాన్ని ఉంచి ఖననం చేయడం ఆనవాయితీగా ఉండేది. ఇలా అనేక రూపాల్లో పూర్వం ఈ ముత్యాలు వాడుకలో ఉండేవి. ఇక ప్రస్తుతం బంగారం ధర చూక్కలకు ఎక్కి కూర్చుంది.



సవమాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. అందువల్ల వాటిని కొనేందుకు వెనకడుగు వేస్తున్నారు. వాటికి బదులుగా వన్‌గ్రామ్ గో ల్డ్ జ్యూవెరీని, ముత్యాలతో చేసిన ఆభరణాలను కొనుగోలుకు ఆసక్తి కనబ రుస్తున్నారు. అంతే కాదు ప్రస్తుతం పలు రంగులలో, డిజైన్లలో పెరల్స్ మార్కెట్‌లో లభిస్తున్నా యి. ధరలు కూడా అందుబాటులో ఉండటం వల్ల ఈ ఆభరణాలను ఎక్కువగా కొనుగోలుచేస్తున్నాను. దీనికి తోడు జ్యూయలరీ డిజైనర్లు మగువల డిమాండ్ మేరకు ప్రత్యేకంగా అందమైన డిజైన్లలో పెరల్స్ జ్యూయలరీని రూపొందిస్తున్నారు.

స్వాతిలో తొలకరి చినుకు పలకరిస్తే...

స్వాతి కార్తె తొలకరి చినుకు ముత్యవుచిప్పలో పడితే ముత్యంగా మారుతుందని అందరం భావిస్తుంటాం. శాస్త్రీయ భాషలో ఆయిస్టర్ అనే గుల్ల కలిగిన కవచం ఎక్కువగా సముద్రాలలో ఉంటుంది. ఈ కవచంలో నీటి బిందువు, ధూళి, ఇసుక రేణువు పడితే క్రమేనా దాని చుట్టూ గట్టిపొరలు పొరలుగా ఏర్పడుతుంది. దీన్నే మనం ముత్యంగా వ్యవహరిస్తాం.ఏదేమైనప్పటికి ప్రస్తుతం ముత్యాలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. ఇవి సహజ ముత్యాలు (నేచు రల్ పెరల్స్), సాగుచేసిన ముత్యాలు (కల్చర్డ్ పెరల్స్), అనుకరణ ముత్యాలు (ఇమిటేషన్ పెరల్స్)గా చెప్పుకోవచ్చు.

ఈ మూడింటిలో సహజ ముత్యాల విషయానికి వస్తే.. ఇవి పేరుకు తగ్గట్టుగానే ఇవి ఎవరిచేతనైనా పెంచబ డకుండా వాటంతట అవే తయారవుతాయి. ఇప్పటికీ చాలా చోట్ల ము త్యాలు సహజంగానే ఏర్పడుతుం టాయి. కానీ వీటిని కనుగొనాలంటే ఎక్కడో సముద్రవు అడుగు భాగాన వెతకాల్సిందే. ఇప్పట్లో సహజ ముత్యాలను సంపాదించి ఓ హారాన్ని తయారుచేయాలంటే దాదావు అసా ధ్యమైన పని. సముద్రాలలో సహ జంగా తయారైన ముత్యాలు సాధా రణంగా నిర్ధిష్ట ఆకారాన్ని కలిగి ఉండవు. ఇంకా ధర కూడా చాలా ఎక్కువగా ఉంటాయి. ధనిక కుటుం బాలు కూడా ప్రస్తుతం ఆర్టి ఫిషియల్ పెరల్స్‌పైనే మక్కువ చూవుతున్నారు.

అందరికి అందుబాటులో...అనేక రంగులలో

ముత్యాలను ధరించాలనే ఆసక్తి ఎక్కువైన సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సహజ పద్ధతికి దగ్గరగా వాణిజ్య స్థాయిలో ముత్యాల సాగు అందుబాటులో తీసుకొచ్చారు. 1914 వ సంవత్సరం నుంచి రైతులు మంచినీటి గుంటల్లో కూడా ముత్యాలను పెంచడం ప్రారంభించారు. ఇక అప్పటి నుంచి మధ్యతరగతి, సామాన్యులకు కూడా ఇవి అందుబాటులోకి వచ్చాయి. ఇవి కల్చర్డ్ పెరల్స్. తరువాత ఫ్యారీల్లో తయారుచేసే



ముత్యాలు మా ర్కెట్‌లోకి వచ్చాయి. ప్లాస్టిక్, ఫైబర్ వంటి పదార్థాలతో తయారుచేసే అను కరణ ముత్యాలూ వచ్చాయి. ఎక్కడి నుంచి వచ్చినా ఎలా ఏర్పడినా ఇవి తయారయ్యేది మాత్రం కాల్షియం కార్బోనేట్ అనే పదార్థంతోనే. ఇవి గుండ్రంగా, కొన్ని ద్రవ బిందువుల ఆకారంలోనూ, కొన్ని అండాకారంలోనూ ఉంటాయి. వీటిలో గుండ్రంగా ఉన్నవి, బిందువు ఆకారంలో ఉన్నవి ఎక్కువ ధర పలుకుతాయి. సహజంగా లభించే ముత్యాలు తెలువు రంగులోనే ఉం టాయి. కానీ ఇప్పుడు రైతులు పసువు, ఆకుపచ్చ, నీలం, నలువు, గులాబీ, బ్రౌన్ ఇంకా పర్పుల్ కలర్‌లలో రూపొందిస్తున్నారు. దాంతో ముత్యాల తో ఆభరణాలను తయారుచేసే వారికి కొత్త కొ త్త డిజైన్లతో తయారు చేసేందుకు ఎక్కువ అవకాశాలు కలిగాయి. సరికొత్త మోడల్స్‌తో నగలను రూపొందిం చేందుకు మార్గం సులువయ్యింది. ముత్యాలతో హారాలు, ఇయర్‌రింగ్స్ వంటి ఆభరణాలే కాకుండా బ్రేస్‌లేట్స్, బ్రూచ్, చేతి ఉంగరాలు, వాచీలు, లాకెట్ వంటి యాక్సరీస్‌ను కూడా తయారుచేస్తున్నారు. ఇంతకు మునువు అతివలు ధరించేందుకు వీలుగా ఉండేవాటినే తయారు చేసేవారు. ఇప్పుడు మగవారు కూడా ధరించేందుకు వీలైన ఆభరణాలను, డిజైన్లను కొత్తగా రూపొందిస్తున్నారు. వాచీలు, ఉంగరాలు, లాకెట్, బ్రేస్‌లేట్స్ వంటి వాడిని ఎంతో నూతనంగా డిజైన్ చేస్తున్నారు. చీరలు పార్టీవేర్ దుస్తులకు అనుగుణంగా కూడా ఇవి తయారవుతున్నాయి. దీంతో రోజు రోజుకు వీటికి మగువల్లోనే కాదు పురుషుల్లోను ఆదరణ పెరిగి పోతోంది. ప్రపంచంలో ఆభరణముల అతి పెద్ద ఎగుమతిదారులలో భారత దేశం కూడా ఒకటిగా ప్రఖ్యాతి పొందింది. భిల్ల ఆభరణాలు, పూళ్ళు, ఆకులు, తీగెలు పండ్లు, లోహం మరియు చెక్కలను ఉపయోగించి సొగసైన వస్తువుల విన్యాసాలను వేసే కుశలతకు మన దేశం పేరుగాంచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భిల్ల ఆభరణాలను చేసేం దుకు ఉపయోగించే ముఖ్యమైన లోహాలలో వెండి కూడా ఒకటి. ఇక్కడ వెండిని ఎక్కువగా వాడతారు. చిత్తూరు లోని పాపనాయుడుపేటకు చెందిన స్థానిక కళాకారులు అనేక ఛాయలలో గాజు కంకణాలను పూసలను తయారుచేస్తారు. ఇక్కడ తయారయ్యే వెండి, బంగారవు ఆభరణాలు కొన్ని మొఘలుల నాటి పోలికలను కల్గి ఉంటాయి.





క్రీములు వాడుతున్నారా?

హల్లో ఫ్రెండ్స్.. మీరు టూత్ ఫేస్టలు, ముఖానికి క్రీములు, పెదాలకు లిప్‌స్టిక్‌లు వాడుతున్నారా? మీరు అందం కోసం, ఆరోగ్యం కోసం అని వాడుతున్న వాటి వల్ల మీకు తెలయకుండానే వ్యాధులు వస్తున్నాయని మీకు తెలుసా? అయితే ఈ సమాచారం మీకోసమే. మన దైనందిన జీవితంలో నిత్యం ఎన్నో వస్తువులను వాడుతుంటాం. అందులో శరీరానికి పూసుకునే క్రీములు, దంతాలను తోముకునే టూత్‌పేస్టులు, కాస్మొటిక్స్ ఇలా చాలా ఉంటాయి. అయితే పూర్తిగా సహజ సిద్ధమైన పద్ధతిలో తయారు చేసే వాటితో ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉండవు. కాని కృత్రిమ పదార్థాలు, రసాయనాలతో తయారు చేసే వాటినే ఎక్కువగా వాడుతున్నాము. వాటితోనే వచ్చిన చిక్కల్లా. మనం నిత్యం వాడే క్రీములు, టూత్ ఫేస్టల వల్ల వ్యాధులు వస్తున్నాయి. ఈ విషయం పరిశోధనల ద్వారా వెల్లడైన సత్యం. అంటే మనం జబ్బులను కొనుక్కుంటున్నామన్న మాట.

టూత్ ఫేస్ట్.. పూర్వం మనం ఉదయం లేవగానే వేపపుల్లతో దంతదావనం కావించేవారం. వేప పుల్ల చేదులో రోగకారక క్రిములను నాశనం చేసే గుణం ఉండేది.దీంతో మన దంతాలు మెరవడంతో పాటు, నోటి దుర్వాసన నుంచి మనకు రక్షణ లభించేది కాని రోజులు మారాయి. ఇప్పుడు ఉదయం లేవగానే మన దినచర్య టూత్



ఫేస్ట్‌తో ప్రారంభమవుతుంది. బ్రష్ మీద టూత్ ఫేస్ట్ తీసుకుని దంతాలు తోముకుంటాం. అయితే ప్రస్తుతం తయారు చేస్తున్న చాలా టూత్‌ఫేస్ట్‌లలో ఫ్లోరైడ్స్ తదితర కెమికల్స్ ఎక్కవగా ఉంటున్నాయి. దీని వల్ల నోటి క్యాన్స్ వచ్చే ప్రమాదం ఉందట.

లిప్‌స్టిక్..కొందరు మహిళలు పెదాలకు లిఫ్టస్టిక్ లేనిదే ఇంట్లోంచి బయటకు రారు. పెదాలకు నిండుగా లిప్‌స్టిక్ పూసుకుంటారు. అయితే లిప్‌స్టిక్ తయారులో తార్, పెట్రోలియం డిస్టిలేట్స్, ఫార్మాల్‌డిహైడ్, ప్రొపైల్‌పారాబెన్, పాలీప్రొపిలీన్ వంటి కెమికల్స్ ఉంటున్నాయట. వీటివల్ల లిప్ స్టిక్ వాడే మహిళలకు క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సన్‌స్క్రీన్‌లోషన్లు.. మనం వాడే సన్‌స్క్రీన్ లోషన్ల తయారీలో రెటినైల్‌పాల్మిటేట్, జింక్ వంటి కెమికల్స్ ఉపయోగిస్తారు. వీటి మోతాదు మించితే వాటిని వాడిన వారికి చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు.

మాశ్చరైజర్స్... ఇక పొడిబారి చర్మం, తడిబారిన చర్మం కోసమంటూ మనకు నానా రకాల మాశ్చరైజర్స్ మార్కెట్లోకి వస్తున్నాయి. వాటి ప్రకటనల మాయలో పడి మనం వాటిని ముందూ వెనకా ఆలోచించకుండా వాడుతుంటాం. శరీరం మృధువుగా ఉండేందుకు వాడే ఈ మాశ్చరైజర్స్ తయారు చేసే ప్రక్రియలో భాగంగా వినియోగించే కెమికల్స్ వల్ల చర్చవ్యాధులు వచ్చే ప్రమాదం ఉంగంటున్నారు నిపుణులు, ముఖ్యంగా వాటి తయారు చేసేటప్పుడు కెమికర్స్ మోతాదు పెరిగితే మాత్రం చర్మంపై దద్దుర్లు, చర్మంపై వాపు వస్తుందట, అందుకే వాటికి బదులు సహజ సిద్ధమైన నూనెలు చర్మానికి వాడితే మంచిదంటున్నారు సైంటిస్టులు.

ఫెయిర్‌నెస్ క్రీములు.. మన ముఖారవిందాన్ని మరింత అందంగా చేసుకునేందుకు వాడె ఫెయిర్‌నెస్ క్రీములు ప్రమాదకరమే అంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ క్రీములను వాడడం వల్ల మన శరీరంలోకి రసాయనాలు ప్రవేశించి ఆరోగ్యానికి తీరని హాని చేస్తాయట. కాబట్టి శర్మ సౌందర్యం కోసం వాడే క్రీముల విషయంలో సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవడం, లేదంటే సహజసిద్ధమైన పద్దతులు పాటించడమే బెటరట.

హెయిర్ స్ప్రే... షెల్లాక్, ఫార్మాల్డిహైడ్, డినాచుర్డ్ ఆల్కాల్, ప్రొపిలీన్ గ్లైకాల్ వంటి కెమికల్స్ హెయిర్ స్ప్రేల్లో ఎక్కువగా ఉంటాయట. వీటి వల్ల అత్యంత విషపూరితమైన మన తలద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆకెమికల్స్ వల్ల మనకు క్యాన్సర్ వచ్చె ప్రమాదం ఉందంటున్నారు సైంటిస్టులు.

టాల్కం పౌడర్.. మెగ్నిషియం సిలికేట్, ఆస్బెస్టాస్ వంటి కెమికల్స్ మనం వాడే టాల్కం పౌడర్లలలో ఉంటాయి. వీటి వల్ల అండాశయ క్యాన్సర్, శ్వాసకోష వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

జ్యూసులతో తేజస్సు..

కొందరి చర్మం మెరిసిపోతూ ఆరోగ్యంగా వుంటుంది. మరి కొందరిది పాలిపోయినట్లు నిర్జీవంగా వుంటుంది.ఎన్ని చిట్కాలు పాటించినా కూడా ఫలితం రాకపోగా మరిన్ని సమస్యలు కొనితెచ్చుకోవడం అవుతుంది. దీనికి కారణం బయటి సమస్య మాత్రమే కాదు.. లోపలిది కూడా.. కాబట్టి పైపై రంగులు, మేకప్ మాత్రమే కాకుండా అంతర్గతంగా కూడా కాస్త జాగ్రత్త వహించాలి.ముఖ్యంగా మెరిసే చర్మం కోసం జ్యూసులు ఎక్కువగా తీసుకోవాలి. జ్యూసులు వాడితి మీ శరీరం తేజోవంతంగా ఉంటుంది మరి..

టమాటా జ్యూస్... ...

టమాటాలను మిక్సీలో వేసుకుని జ్యూస్‌లాగా చేసుకుని అందులో కొద్దిగా ఉప్పు లేదా చక్కెర వేసుకుని తీసుకుంటే చర్మానికి నిగారింపు వస్తుంది.అలాగే ఇది రక్తా న్ని శుద్ధి చేస్తుంది. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. విటమిన్స్ కూడా లభి స్తాయి.

క్యారెట్ జ్యూస్....

తినడానికి ఎంతో రుచిగా వుండే క్యారెట్‌లో పోషకాలు కూడా ఎక్కువే. ఇది రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. ఇందులో వుండే విటమిన్ ఏ, సిలు చ ర్మానికి తేజస్సును ఇస్తాయి. కళ్లకు కూడా ఎంతో మంచిది.

జామకాయ జ్యూస్...

జామకాయలో వుండే పో షకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తా యి.



ఆరోగ్య సంబంధిత వ్యాధులు నయమవుతాయి. క్రమంగా చర్మం నిగారింపు సంతరించుకుంటుంది.

ఆపిల్ జ్యూస్...

రోజూ ఒక ఆపిల్ తీసుకోవ డం వల్ల అనారోగ్యానికి కారణమయ్యే వాటిని చాలా వరకు దూరం చేసుకోవచ్చు. యాపిల్‌లోని గుణాలు చర్మానికి మృదుత్వాన్ని ఇచ్చి మెరిసేలా చేస్తాయి.

బీట్‌రూట్ జ్యూస్...

ఈ జ్యూస్ లివర్‌కు మంచిది. కిడ్నీ లను శుద్ధి చేస్తుంది. రక్తంలోని మలినాలను తొలగిస్తుంది. ఎర్రరక్త కణాల సంఖ్యని పెంచుతుంది. చర్మాన్ని మెరి సేలా చేస్తుంది. రుచికి కాస్త భిన్నంగా వున్నప్పటికీ ఇది ఎంతో మేలు చేస్తుంది.

వుచ్చకాయ జ్యూస్...

90 శాతం నీరు వుండే కాయ వుచ్చకాయ. దాహార్తిని తీర్చడం తోపాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి చలువను ఇస్తుంది. అందాన్ని ఇనుమడింపజేస్తుంది. వుచ్చకాయ జూసును తీసుకోవడం వల్ల చర్మం మరింత తేటగా మారుతుంది. సో మనం చర్మ సౌందర్యం కోసం కృత్రిమ పద్దతులు కన్నా, ఈ సహజసిద్ధమైన జ్యూస్ తీసుకుంటే అందానికి అందం ఆరోగ్యం.

బాలయ్యబాబు అభిమానులకు శుభవార్త



✦ శ్రీయ, ముస్కాన్, కైరాదత్ కథానాయికలు. నిర్మాణానంతర క్యాక్రమాలు జరువుకుంటున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 1న విడుదల చేస్తున్నారు.

✦ ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నంద మూరి అభిమానులు కోరుకునే అంశాలన్నీ ఈ చిత్రంలో వుంటాయి.

✦ బాలకృష్ణ ఫుల్ ఎనర్జిటిక్ పాత్రలో నటించారు. పోరాట ఘట్టాల్లో ఎలాంటి డూప్ లేకుండా ఆయన నటించిన సన్నివేశాలు ఆకట్టుకుంటాయి.

సూపర్ డూపర్ డైలాగులతో అభిమానుల్ని ఉర్రూతలూగించిన బాలయ్యబాబు తాజ చిత్రం విడుదల తేదీ ఖరారైంది. మూవీ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు దర్శకుడు తీపికబురు అందించారు. బాలకృష్ణ నటిస్తున్న తాజా చిత్రం పైసా వసూల్. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనందప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీయ, ముస్కాన్, కైరాదత్ కథానాయికలు. నిర్మాణానంతర క్యాక్రమాలు జరువుకుంటున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 1న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నందమూరి అభిమానులు కోరుకునే అంశాలన్నీ ఈ చిత్రంలో వుంటాయి. బాలకృష్ణ ఫుల్ ఎనర్జిటిక్ పాత్రలో నటించారు. పోరాట ఘట్టాల్లో ఎలాంటి డూప్ లేకుండా ఆయన నటించిన సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఇప్పటి వరకు బాలకృష్ణను చూపించని కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నాను. తొలిసారి ఆయనతో కలిసి పనిచేస్తున్నందుకు గర్వంగా వుంది అని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన స్టంపర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నది. తమ్ముడూ... నేను జంగిల్ బుక్ సినిమా చూడలే. కానీ అందులో వులి నాలాగే వుంటుందని చాలా మంది చెప్పారు. అది నిజమో కాదో మీరే చెప్పాలి అంటూ బాలకృష్ణ చెప్పిన డైలాగ్‌లు అభిమానులను అలరిస్తున్నాయి. సినిమా కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటుంది. త్వరలో ఆడియోను విడుదల చే స్తాం అన్నారు. కబీర్‌బేడీ, ఆలీ, పృథ్వీ, పవిత్రా లోకేష్, విక్రమ్‌జిత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్.

ఈ సినిమా అలా ఉండదు



మూణ్నెల్ల కిందట రిలీజైన సాహో టీజర్లో ముగింపులో వచ్చే దఎశ్యాలు చూస్తే ఇదో సైంటిఫిక్ థ్రిల్లర్ లాగా అనిపించింది. ప్రభాస్ ఇందులో సూపర్ మ్యాన్ తరహా పాత్రేమైనా చేస్తున్నాడేమో అన్న సందేహాలు కలిగాయి. ఐతే అలాంటి డౌట్లేమీ పెట్టుకోవద్దని అంటున్నాడు ప్రభాస్. సాహో సైంటిఫిక్ థ్రిల్లర్ కాదని ప్రభాస్ స్పష్టం చేశాడు. ఓ నేషనల్ డైలీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సాహో విశేషాలపై ప్రభాస్ మాట్లాడాడు.

బాహుబలితో పోలిస్తే సాహో పూర్తి భిన్నంగా ఉంటుంది. ఈ సినిమా వర్తమానంలో నడుస్తుంది. ఐతే టీజర్ చూసి చాలామంది ఇది సైంటిఫిక్ థ్రిల్లర్ అనుకుంటున్నారు. అది వాస్తవం కాదు. ఇది యాక్షన్ ప్రధానంగా సాగే హైటెక్ మూవీ. ఇందులోని యాక్షన్ ఘట్టాల్ని హాలీవుడ్ కొరియో గ్రాఫర్లు డిజైన్ చేస్తున్నారు. యాక్షన్ ద్వారా సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాలని చూస్తున్నాం. సుజీత్ చక్కటి స్క్రిప్టుతో వచ్చాడు.

బాహుబలి తర్వాత అదే స్థాయిలో ఎక్కడైనా రిలీజ్ చేయగలిగే యూనివర్శల్ సినిమా కోసం చూశాం. సాహో అలాంటి సినిమానే. ఇది మరీ మోడర్న్ గా ఉంటుందని అనను. కానీ సినిమాను చాలా స్టైలిష్ గా.. ఈ తరం ప్రేక్షకులు మెచ్చేలా తీర్చిదిద్దుతాం. అని ప్రభాస్ చెప్పాడు. సాహో సినిమాను యూరప్.. దుబాయ్.. అబుదాబి.. ముంబయి.. హైదరాబాద్ ప్రాంతాల్లో చిత్రీకరించ నున్నట్లు ప్రభాస్ తెలిపాడు. ప్రభాస్ స్నేహితులైన వంశీ- ప్రమోద్ యువి క్రియేషన్స్ బేనర్ మీద సాహోను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు-హిందీ-తమిళ భాషల్లో తెరకెక్కుతోంది. మలయాళంలోకి కూడా అనువాదం కానుంది.



దర్శకుడు ప్రీ రిలీజ్


కుమారి 21 ఎఫ్ సెన్సేషనల్ హిట్ తర్వాత బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ నిర్మాతగా సుకుమార్ రైటింగ్స్ పతాకంపై బీఎన్‌సీ ఎస్‌పీ విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తిలతో కలిసి నిర్మిస్తున్న చిత్రం 'దర్శకుడు'. అశోక్, ఈషా జంటగా నటిస్తున్నారు. హరిప్రసాద్ జక్కా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 4న విడుదలవుతుంది. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకల్లో అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వీడియో ప్రోమో సాంగ్స్ విడుదల చేశారు.

సుకుమార్ మాట్లాడుతూ - "దిల్‌రాజుగారికి ఈ సినిమా నచ్చడంతో రైట్స్ తీసుకుని డిస్ట్రిబ్యూట్ చేయడానికి ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆయనకు నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు. డైరెక్టర్ హరిప్రసాద్ నా వెనుక ఉండేవాడు. తన ఆలోచనలు నుండి వుట్టిన కథే ఇది అందుకనే తనే డైరెక్ట్ చేయమని చెప్పాను.

అల్లు అర్జున్ మాట్లాడుతూ - "దర్శకుడు ఏం చేస్తాడు అని ఎవరైనా అంటే నేను చెప్పే ఒకే మాట్, అందరికీ లైఫ్ ఇస్తాడని. సాధారణంగా ఓ సినిమా కోసం 24 శాఖలు పని చేస్తుందని అంటారు కానీ నాకు తెలిసి 25 శాఖ్లుంటాయి. ఆ 25వ శాఖ మరేదో కాదు, ఈగో మేనేజ్‌మెంట్. సినిమా శాఖల్లోని ఈగోస్‌ను దర్శకుడు మేనేజ్ చేస్తాడు. అది దర్శకత్వం చేయడం కంటే కష్టం. దర్శకులందరిలో నాకు సుకుమార్ చాలా ఇష్టం. ఒక దర్శకుడిగానే కాదు, నేను మగాళ్లలో ఇద్దరి ముగ్గురికి ఐ ల్వ్ యూ అని చెప్పాలనుకుంటే అందులో సుకుమార్ ఉంటాడు. తను నాకంతగా క్లోజ్.దర్శకుడు హరి, హీరో అశోక్, హీరోయిన్ ఈషా, వూజిత్, కెమెరామెన్ సహా నటీనటులు, టెక్నిషియన్స్‌కు ఆల్ ది బెస్ట్. సుకుమార్ నా పర్సనల్. తను సినిమా తీస్తున్నాడంటే నాకు చాలా పర్సనల్ అయిన విషయం. తను నిర్మించిన కుమారి 21 ఎఫ్ చూడగానే నాకు పిచ్చి లేసింది. అంత బాగా సినిమా నచ్చింది అన్నారు.

దిల్‌రాజు మాట్లాడుతూ - "14 ఏళ్ల క్రితం ఓ కుర్రాడు నాతో దిల్ సినిమాకు పనిచేశాడు. ఓ రోజు తను చెప్పిన లైన్‌తో తీసిన సినిమాయే ఆర్య. అలా చెప్పిన కుర్రాడే సుకుమార్. నాకు, బన్నీకి, సుకుమార్‌కి ఆర్య సినిమానే టాప్. మేం ఎంత ఎదిగిన మేం వేసిన మొదటి అడుగు ఆర్య మాకు ఎప్పటికీ తీపి గుర్తే. ఈ దర్శకుడు సినిమాకు ముగ్గురం కలవడం ఆనందంగా ఉంది.

కళ్యాణ్‌రామ్ కొత్త చిత్రం ప్రారంభం



కల్యాణ్ రామ్ హీరోగా ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్, కూల్ బ్రీజ్ సినిమాస్ కొత్త చిత్రం ప్రారంభం

నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్ పతాకం సమ ర్పణలో కూల్ బ్రీజ్ సినిమాస్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న కొత్త చిత్రం ఆదివారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో లాంఛంగా పూజా కార్యక్రమాలను జరువు కుంది. ముహూర్తవు సన్నివేశానికి ఎన్టీఆర్ క్లాప్ కొట్టారు. శ్యామ్ ప్రసాద్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేయగా, క్రిష్ గౌరవ దర్శకత్వం వహించారు. హరికృష్ణ స్క్రిప్ట్‌ను డైరెక్టర్‌కు అందించారు. అనంతంర జరిగిన పాత్రికేయుల సమావేశంలో...

దర్శకుడు జయేంద్ర మాట్లాడుతూ - "కల్యాణ్ రామ్‌గారితో రొమాంటిక్ మూవీ చేయడం ఎగ్జయిటింగ్‌గా ఉంది. కల్యాణ్‌రామ్‌గారు సరికొత్త మేకోవర్‌లో కనపడ తారు. ఆయనతో పనిచేయడానికి చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఐశ్వర్య లక్ష్మిని హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నాం అన్నారు.

కిరణ్ ముప్పవరవు మాట్లాడుతూ - "ఈ సినిమాలో అసోసియేషన్ కావడం ఆనందంగా ఉంది. జయేంద్ర గారు, పి.సి.శ్రీరాంగారితో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియెన్స్. ఈ సినిమా స్ట్రయిట్ తెలుగు సినిమా. ప్రతి ఒక్కరికీ నచ్చే సినిమాను అందిస్తామనే నమ్మకం ఉంది" అన్నారు.

నందమూరి కల్యాణ్ రామ్ మాట్లాడుతూ - "మహేష్ కొనేరు నా కుటుంబ సభ్యుడు. మాతో గత రెండేళ్లుగా కలిసి ప్రయాణి స్తున్నారు. గత 13 సంవత్సరాలుగా డిఫరెంట్ సిని మాలు చేస్తూనే ఉన్నాను. ఎంత డిఫరెంట్ సినిమా చేసినా అందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటూనే ఉన్నాయి. కానీ తొలిసారి జయేంద్రగారి స్క్రిప్ట్ విన్న తర్వాత కొత్తగా అనిపించింది. మంచి రొమాంటిక్ కామెడి సినిమాలో చేయాలని చాలా రోజులుగా కోరిక ఉండేది. ఈ సినిమాతో కోరిక తీరనుంది. పి.సి.శ్రీరాంగారితో కలిసి పనిచేయడం గౌరవంగా ఉంది. అందరికీ కొత్త కల్యాణ్‌రామ్ కనపడతాడని భావిస్తున్నాను. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు. అందరినీ అలరించే ఎంటర్‌టైనర్ అవుతుందని భావిస్తున్నాను" అన్నారు.

దర్శకుడు బ్యాక్‌డ్రాప్‌లో సాగే అందమైన ప్రేమకథ - అశోక్



సుకుమార్ రైటింగ్స్ పతాకంపై బీఎన్‌సీఎస్‌పీ విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తిలతో కలిసి సుకుమార్ నిర్మిస్తున్న చిత్రం 'దర్శకుడు'. హరి ప్రసాద్ జక్కా దర్శకుడు. అశోక్, ఇషా జంటగా నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్ట్ 4న గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో అశోక్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..

జర్నీ అలా మొదలైంది... నేను 'వన్ నేనొక్కడినే' సినిమాకు సుకుమా ర్‌గారి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. హరి ప్రసాద్ గారు, సుకుమార్‌గారు మంచి స్నేహితులు. హరిప్రసాద్‌గారు ఈ 'దర్శకుడు' సిని మా కథను తయారు చేసు కుని సుకుమార్ గారికి వినిపిం చారు. ఆయన నెరేషన్ నచ్చడంతో హరిప్రసాద్‌గారినే డైరెక్ట్ చేయమని అన్నారు. అలా 'దర్శకుడు' సినిమా ప్రారంభం అయ్యింది. సినిమా చేయాలనుకోగానే హరిప్రసా ద్‌గారు అశోక్‌తో ఈ సినిమా చేస్తానని అనగానే ముందు సుకుమార్‌గారు షాకయ్యారు. 'వాడు కొత్త వాళ్ల ముందు నిలబడాలంటేనే సిగ్గుపడతాడు.. వాడితో ఎందుకులే కొత్తవాళ్లతో చేద్దాం' అని సుకమార్‌గారు అంటే హరి ప్రసా ద్‌గారు 'లేదు, నేను అశోక్‌తోనే ఈ సినిమా చేస్తాను. నేను తనతో చేయిం చుకుంటాను' అనడంతో హీరోగా నా జర్నీ మొదలైంది.

ఆయనపై నమ్మకంతో సరేనన్నాను... సుకుమార్‌గారు నా దగ్గరకు వచ్చి 'నేను, హరిప్రసాద్‌గారు నిన్ను హీరోగా పెట్టి సినిమా చేస్తున్నాం' అని అన్నారు. నేను ఓ రోజు టైం కావాలని అడిగి ఆలోచించాను. నాకు ఇప్పుడు వచ్చిన అవకాశం కూడా సినిమాకు సంబంధించే కావ డం, అవకాశం వెతుక్కుని రావడంతో హీరోగా చేయాలని నిర్ణయించుకు న్నాను. అయితే హరిప్రసాద్‌గారిని కలిసి 'నాకు కాస్తా మోహమాటం ఎక్కువ. మీరు నాతో చేయించుకుంటాననే నమ్మకం ఉంటే నేను కూడా చేస్తాను' అని అన్నాను. నువ్వు ఒకే అంటే నేను చూసుకుంటానని హరిప్రసాద్‌గారు చెప్ప డంతో నేను కూడా సరేనని చెప్పేశాను.

వాళ్లను ఫాలో అయిపోతానంతే... హీరోగానే కొనసాగుతానా.., దర్శత్వం వైపు అడుగులేస్తానా... అని ఇప్పుడే చెప్పలేను. సుకుమార్, హరిప్రసాద్‌గారితో ట్రావెల్ అవుతున్నాను కాబట్టి వారేం చెబితే అది ఫాలోఅయిపోతానంతే. కాకపోతే ఎప్పటికైనా దర్శకత్వం చేస్తాను.

కథ గురించి.. సినిమా బ్యాక్‌డ్రాప్‌లో సాగే అందమైన ప్రేమకథ. హీరోయిన్ ఈషా ప్యాషన్ డిజైనర్. ఇద్దరి మధ్య సాగే ప్రేమకథలో సినిమా షూటింగ్ సీన్స్ ఉంటాయి.

బాగా చేశానని మెచ్చుకున్నారు.. సినిమా చాలా వచ్చింది. డైరెక్టర్ హరిప్రసాద్‌గారికి ఏం కావాలో దాన్ని చేసేశాను. సినిమా ఫస్ట్ కాపీ చూసేటప్పుడు నేను కూడా బాగా చేసేశాననిపించింది. సుకుమార్‌గారు సినిమా చూశారు...హ్యాపీ. 'నాకు ఫోన్ చేసి బాగానే చేశావ్ రా, వాయిస్ కూడా బావుంది' అని అన్నారు.

క్రేజ్‌ను క్యాష్ చేసుకోలేను - సాయిపల్లవి



వరుణ్ తేజ్ హీరోగా, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఫిదా. ఈ చిత్రంతో తెలుగువారందరినీ ఫిదా చేసిన హీరోయిన్ సాయిపల్లవి. ఫిదా సినిమాలో భానుమతి పాత్ర విపరీతంగా ఆదరణ పొందింది. అయితే ఫిదా సినిమాను ఇతర భాషల్లో రీమేక్ చేసినా తను మాత్రం భానుమతి పాత్రలో నటించేది లేదని ఆమె తేల్చి చెప్పింది. దీనిపై ఆమె స్పందిస్తూ.. రీమేక్ సినిమాలో నటించడానికి నేను ఇష్టపడను. ఎందుకంటే ఒరిజినల్‌లో ఉండే ఫీల్ రీమేక్ సినిమాలో ఉండదు. నేనైతే ఒక్కసారి ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ మళ్లీ ఇవ్వలేను. ఒరిజినల్ కథలో నటించడం, ఛాలెంజింగ్ రోల్స్ చేయడమే నాకిష్టం. అప్పుడే ఆ పాత్రపై మనదైన ముద్ర వేయగలం. అందుకే నేను రీమేక్‌లో నటించనని ఆమె స్పష్టం చేసింది. కాగా, 'ఫిదా' సినిమా హిట్‌తో సాయిపల్లవి క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఆమెతో సినిమాలు చేయడానికి దర్శక నిర్మాతలు ఉత్సాహాన్ని చూవుతున్నారు. తమ ప్రాజెక్టును ఓకే చేయమంటూ భారీ మొత్తంలో అడ్వాన్స్ ఇవ్వడానికి సిద్ధపడుతున్నారని సమాచారం. కానీ సాయిపల్లవి మాత్రం కొత్తగా ఒక్క సినిమాను కూడా ఒప్పుకోలేదట. తనకి డబ్బే ప్రధానమని అనుకుంటే మలయాళంలో ఈ పాటికే చాలా సినిమాలు చేసి వుండేదానిననీ, పది కాలాల పాటు తీపి జ్ఞాపకంగా మిగిలిపోయే సినిమాలు మాత్రమే చేయాలనుకుంటున్నానని తన సన్నిహితుల వద్ద చెవుతోంది. అలాంటి పాత్రలు వస్తే చేయడానికి తానే ఆసక్తి చూవుతానని తెలిపింది. పారితోషికమనేది తనకి ఎప్పటికీ ప్రధానం కాదని స్పష్టం చేసింది. క్రేజ్‌ను క్యాష్ చేసుకోవాలనే ఆలోచన లేని ఈ అమ్మాయి వ్యక్తిత్వాన్ని చూసి దర్శక నిర్మాతలు ఆశ్చర్యపోతున్నారట.

ఫిలిమ్ ఛాంబర్ నూతన అధ్యక్షులు పి.కిరణ్ కు చిరంజీవి అభినందనలు



జెమిని కిరణ్ గా మీడియాకి సినీవర్గాలకి సుపరిచితుడైన పర్వతనేని కిరణ్ గారు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులుగా ఎన్నికైన సంద ర్భంగా మెగాస్టార్ చిరంజీవిగారు ఆయన్ని వూల బొకేతో సత్కరించారు.

పరిశ్రమ మంచి చెడులపై వూర్తి అవ గాహన ఉన్న పి.కిరణ్ వంటి వ్యక్తి ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్ష పదవిలో ఉండ డం పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడు తుందని చిరంజీవి ఆకాంక్షించారు.

నెహ్రూ, ఎడ్వినా మధ్య ఉన్నది అనురాగమే.. శారీరక సంబంధం కాదు

న్యూఢిల్లీ : భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తన తల్లి ఎడ్వినా మౌంట్‌బాటెన్ మధ్య ఉన్నది పరస్పర అనురాగ బంధం మాత్రమేనని, వారిద్దరి మధ్య శారీరక సంబంధం లేదని ఎడ్వినా కుమార్తె, భారత చిట్టచివరి వైస్రాయ్ లూయిస్ మౌంట్‌బాటెన్ కుమార్తె పమేలా హిక్స్ స్పష్టం చేశారు. తన తండ్రి భారత్‌కు వైస్రాయ్‌గా వచ్చినప్పుడు తనకు 17 ఏళ్లని, అప్పుడే నెహ్రూ, తన తల్లి మధ్య బంధం బలపడుతున్నట్లు గుర్తించానని పమేలా తెలియజేశారు. నెహ్రూలో ఎడ్వినా సాహచర్య మాధుర్యాన్ని, మేధో సౌందర్యాన్ని చూశారన్నారు. నెహ్రూ తన తల్లికి రాసిన లేఖల ద్వారా ఆయన అంతరంగాన్ని, తన తల్లిపై ఆయనకు ఉన్న భావాలను అర్థం చేసుకున్నానని తెలిపారు. వారిద్దరి మధ్య శారీరక సంబంధం ఉందా? లేదా? అన్న విషయం తెలుసుకోవాలని తనకు ఉండేదని పమేలా పేర్కొన్నారు. అయితే, నెహ్రూ లేఖలను చదివిన తరువాత వారి మధ్య అటువంటి సంబంధం లేదని అర్థమైందని ఆమె తెలిపారు. నిజానికి వారి మధ్య ఏకాంతానికి సమయమే ఉండేది కాదని వివరించారు. వారి చుట్టూ ఎప్పుడూ పోలీసులతో పాటు ఎవరో ఒకరు ఉండేవారని తెలిపారు. దేశాన్ని విడిచి వెళుతున్నప్పుడు నెహ్రూకు తన తల్లి మరకతపు ఉంగరాన్ని ఇవ్వాలనుకున్నారని, అయితే, నెహ్రూ అది తీసుకోవడానికి అంగీకరించబోరని తెలిసి దానిని ఆయన కుమార్తె ఇందిరకు ఇచ్చారని పమేలా తెలియజేశారు. జీవితంలో అనుకోని ఆర్థిక సమస్యలు ఎదురైనప్పుడు ఆ ఉంగరాన్ని విక్రయించుకోవాలని ఇందిరకు తన తల్లి సూచించారన్నారు. 'డాటర్ ఆఫ్ ఎంపైర్: లైఫ్ యాజ్ ఎ మౌంట్‌బాటెన్' అనే పుస్తకంలో పమేలా ఈ విషయాలను ప్రస్తావించారు. 2012లో తొలిసారి బ్రిటన్‌లో ప్రచురించిన ఈ పుస్తకాన్ని హ్యాచెట్ సంస్థ భారత్‌లో విడుదల చేసింది.

ప్రధాని పదవిపై ఇమ్రాన్ కన్ను

ఇస్లామాబాద్ : పాక్ ప్రధాని పదవి నుంచి నవాజ్ షరీఫ్ తప్పుకోవడంలో కీలక పాత్ర పోషించిన మాజీ క్రికెటర్, పాకిస్తాన్ తెహ్రీక్-ఎ- ఇన్సాఫ్ (పీటీఐ) చీఫ్, మాజీ క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్ దృష్టి ప్రధాని పీఠంపై పడింది. వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా పదవిని అధిష్ఠించాలని ఆయన ఉవ్విళ్లూరుతున్నారు. కాగా, షరీఫ్‌ను గద్దె దింపడంలో కృతకృత్యుడైన ఇమ్రాన్ దేశవ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం ఇస్లామాబాద్‌లో భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు.

మళ్లీ హద్దు దాటిన చైనా

- చైనా దుస్సాహసం
- ఉత్తరాఖండ్‌లోకి చొచ్చుకొచ్చిన డ్రాగన్ సైన్యం
- గతంలోనూ ఇదే తీరు

న్యూఢిల్లీ : చైనా సైన్యం మరోసారి భారత సరిహద్దులను దాటింది. సిక్కిం, భూటాన్, చైనాల సరిహద్దుల్లోని ట్రై జంక్షన్ డోక్లామ్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో మరో సారి చైనా దళాలు భారత్‌లోకి దూసుకువచ్చాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా బారాహౌతి ప్రాంతంలో జూలై 25న పది మంది చైనా సైనికులు అక్రమంగా ప్రవేశించినట్టు సమాచారం. నెల రోజులకు పైగా డోక్లామ్‌లో ఇరు సేనలు భారీ ఎత్తున మోహరించిన సంగతి తెలిసిందే. డోక్లామ్ సమస్య పరిష్కారం కాక ముందే చమోలీ జిల్లాలోకి చైనీయులు చొచ్చుకురావడంపై సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాఖండ్, చైనాకు మధ్య దాదాపు 350 కి.మీ. సరిహద్దు ఉంది. అప్పుడప్పుడు భారత్‌లోకి రావడం తిరిగి వెళ్లడం తదితర చర్యలకు పూనుకోవడం ద్వారా చైనా మైండ్ గేమ్‌కు పాల్పడుతోందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చైనా పర్యటనలో ఉండగా ఈ ఘటన సంభవించడం గమనార్హం.

కొద్ది రోజుల క్రితం బారాహౌతి ప్రాంతంలోకి చైనా సైన్యం రావడంతో స్థానిక జిల్లా యంత్రాంగం, ఐటీబీపీ దళాలు రంగంలోకి దిగి వెళ్లిపొమ్మని కోరాయి. కొన్ని రోజుల చర్చల అనంతరం చైనీయులు వెనక్కు వెళ్లిపోయారు. ఇటీవలే చైనా ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఒక హెలికాప్టర్ భారత గగనతలంలోకి వచ్చి చక్కర్లు కొట్టింది. కొంతసేపటికి వెళ్లిపోయింది. కాశ్మీర్‌లోని లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు చైనాతో సుదీర్ఘమైన సరిహద్దు ఉంది. కేవలం సిక్కింలోనే ఇరు దేశాలు సరిహద్దును అధికారికంగా గుర్తించాయి. బ్రిటిష్ పాలనలో చైనా, బ్రిటిష్ ఇండియా మధ్య మెక్‌మోహన్ రేఖను సరిహద్దుగా గుర్తించారు. 1950 తరువాత చైనా ఆ రేఖను గుర్తించడం లేదు. ఏకంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని ఎక్కువ భాగం తమదేనని వాదిస్తుండడం విశేషం. చైనా సరిహద్దుల్లో రోడ్ల నిర్మాణంతో పాటు సైనిక స్థావరాలను నెలకొల్పి అధునాతన ఆయుధాలను నిల్వ చేయాలని రక్షణ రంగ నిపుణులు సూచిస్తున్నారు.

ఓ వైపు సిక్కిం సరిహద్దుల్లోని డోక్లాం ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ చైనా మరో దుస్సాహసానికి తెగించింది. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా బారాహోటీ ప్రాంతంలోకి చైనా బలగాలు మరోసారి చొచ్చుకు వచ్చాయి. ఈ ఘటన ఈ నెల 25న చోటు చేసుకుంది. ఈ నెల 19న కూడా చమోలీ జిల్లా సరిహద్దుల వద్ద చైనా సైన్యం ఉద్రిక్తతలు పెరిగేలా ప్రవర్తించింది. సరిహద్దుల



వద్ద ఆయుధాలతో కూడిన సైన్యం క్యాంపు వేసింది. ఓ సర్వే నిమిత్తం అక్కడకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అధికారులు, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ బలగాలు అప్పుడు వారిని వెనక్కి పంపించేశాయి. ఆ సందర్భంగా ఈ భూభాగం తమదే అని చైనా బలగాలు వాదించాయి. చైనాతో ఉత్తరాఖండ్ రాష్ట్రం 350 కిలో మీటర్ల సరిహద్దును పంచుకుంటోంది.

అవినీతి తిమింగలాలపై మోడీ ప్రభుత్వం ఉక్కుపాదం

తయారవుతున్న చిట్టా



న్యూఢిల్లీ : అవినీతిని అంతమొందించాలని ప్రధాని నరేంద్ర మోడీ కృత నిశ్చయంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో, అవినీతిపై ఉక్కు పాదం మోపే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అవినీతికి పాల్పడ్డ, అవినీతి మచ్చ పడ్డ అధికారుల జాబితాను సిద్ధం చేసే పనిలో మోడీ ప్రభుత్వం నిమగ్నమైంది. ప్రతి శాఖలో ఉన్న అవినీతి అధికారుల చిట్టాను తయారుచేసే పనిలో ఆయా శాఖల్లోని విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే తలమునకలై ఉంది. ఈ జాబితాల్లో ఉండే అధికారులపై ఆగస్టు 15 తరువాత కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అధికారుల సర్వీస్ రికార్డుల ఆధారంగా సదరు అవినీతి అధికారుల జాబితాను కేంద్ర హోమ్ శాఖ తయారు చేయిస్తోంది. పలు శాఖలకు, పారా మిలిటరీ దళాల విభాగాలకు ఇప్పటికే కేంద్ర హోమ్ శాఖ లేఖలు రాసింది. ఆగస్టు 5 లోగా అవినీతి అధికారులు చిట్టాను తయారు చేయాలని ఆదేశించింది. తన వద్దకు వచ్చిన అవినీతి అధికారుల చిట్టాను కేంద్ర హోమ్ శాఖ సీబీఐ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు పంపనుంది. ఈ ఏజెన్సీలు వీరిపై విచారణ జరిపిన అనంతరం అవినీతి తిమింగలాలపై కఠిన చర్యలు తీసుకోనున్నారు.

వెంకయ్య నాయుడికి వోట్లు వేయబోము

దోస్తీ కుదుర్చుకున్న మూడు రోజులకే బీజేపీకి షాకిచ్చిన నితీశ్



పాట్నా : మహాఘటబంధన్‌ను బద్దలు కొట్టి, ఆర్జేడీ, కాంగ్రెస్‌లకు టాటా చెప్పి, బీజేపీతో జత కలసి తన పీఠాన్ని కాపాడుకున్న జేడీ (యూ) అధినేత ముచ్చటగా మూడు రోజుల తరువాత ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే తరఫున నిలబడిన వెంకయ్య నాయుడికి తమ పార్టీ మద్దతు ఇవ్వబోదని, కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ తరఫున నిలబడిన గోపాలకృష్ణ గాంధీకే తమ పార్టీ సభ్యులు వోట్లు వేస్తారని జేడీ (యూ) తేల్చి చెప్పింది. కూటమి నుంచి విడిపోవడానికి ముందే తాము గాంధీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని, దానిలో మార్పు ఉండరాదని నితీశ్ కుమార్ నిర్ణయించారని, పార్టీ అధికార ప్రతినిధి కేసీ త్యాగి సోమవారం మీడియాకు వెల్లడించారు. ఇదే విషయాన్ని బీజేపీకి కూడా స్పష్టం చేయనున్నామని త్యాగి వెల్లడించారు.

2 గంటల్లో 245 కి.మీ.లు

త్వరలో ఫలించనున్న భారతీయ రైల్వే ప్రయత్నం



న్యూఢిల్లీ : ఉత్తరాదిలో అత్యంత రద్దీగా ఉండే ఢిల్లీ, చండీగఢ్ మధ్య ఉన్న 245 కి.మీ. రైల్వే మార్గాన్ని 2 గంటల్లో ప్రయాణించే సదుపాయం కల్పించేందుకు భారతీయ రైల్వే చేస్తున్న ప్రయత్నం త్వరలో ఫలించనుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఫ్రెంచ్ రైల్వే సహకారం కోరిన భారతీయ రైల్వేకు వారు అన్ని రకాల వివరాలతో ప్రాథమిక నివేదికను పంపించారు. అక్టోబర్‌లోగా ఖర్చు, డిజైన్‌కు సంబంధించిన తుది నివేదికను పంపనున్నట్లు సమాచారం. దేశంలో మొదటి హై-సెమీ స్పీడ్ రైలు తీసుకురావడం కోసం ఢిల్లీ - చండీగఢ్ మార్గాన్ని భారతీయ రైల్వే ఎంచుకుంది. ఈ మార్గంలో 32 కి.మీ. మేర మలు పులు ఉన్నాయి. మొదట వాటిని సరి చేయడానికి భూసేకరణ చేపట్టాల నుకుంది. అందువల్ల జాప్యం జరిగే అవకాశం ఉండడంతో ఆయా మలుపుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం ఫ్రెంచ్ రైల్వే సహకారం కోరింది. వారు ఈ మార్గాన్ని అధ్యయనం చేసి భూ సేకరణ అవసరం లేకుండానే రైలు మార్గాన్ని అభివృద్ధి చేసే మార్గాలు సూచించారు. ఇందుకు సంబంధించిన నివేదికల్లో ప్రాథమిక నివేదికను అందజేయడంతో ఏడాదిలోగా ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

అమెరికా మెప్పు కోసం ఉత్తర కొరియాను హెచ్చరించిన పాక్



ఇస్లామాబాద్ : ఉగ్రవాదుల నిరోధంలో తీవ్రంగా నిరాశపరిచిన పాకిస్తాన్‌కు నిధుల మంజూరును అమెరికా నిలిపివేసిన సంగతి తెలిసిందే. మరో వైపు అమెరికా భారత్‌ను నమ్మదగిన దేశంగా పేర్కొంది. అదే సమయంలో చైనా తమ ప్రత్యర్థి అని ప్రకటించింది. ఈ నేపథ్యంలో అమెరికాతో వివాదం మంచిది కాదని భావించిన పాకిస్తాన్ ఆ దేశాన్ని మచ్చిక చేసుకునేందుకు సరికొత్త మార్గం ఎంచుకుంది. అమెరికాతో కయ్యానికి కాలు దువ్వుతున్న ఉత్తర కొరియాను హెచ్చరించింది. ఐక్యరాజ్య సమితి తీర్మానాలకు విరుద్ధంగా ఉత్తర కొరియా నడుచుకుంటోందని మండిపడింది. తద్వారా ప్రపంచ శాంతి, సుస్థిరతలకు విఘాతం కలిగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరి కాను అనవసరంగా రెచ్చగొట్టవద్దని, అమెరికా సహనం కోల్పోతే వచ్చేది యుద్ధమేనని పాకిస్తాన్ హోమ్ శాఖ కార్యాలయం హెచ్చరించింది. న్యూక్లియర్ క్షిపణి పరీక్షలను కూడా నిరోధించాలని సూచించింది. కొరియన్ ద్వీపకల్పంలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తం కానున్నాయని, అందుకే ఉత్తర కొరియా వెనక్కు తగ్గాలని పాక్ కోరుతున్నట్టు 'పాకిస్తాన్ టుడే' దినపత్రిక ఒక కథనం ప్రచురించింది.

సరిహద్దుల్లో 20 మంది తీవ్రవాదులు హతం



బాగ్దాద్ : ఇరాక్, సిరియా సరిహద్దుల్లో సోమవారం జరిగిన సైనిక చర్యలో 20 మంది ఐఎస్ తీవ్రవాదులు చనిపోయారు. సిరియా సరిహద్దుల్లో తల్‌సుఫౌగ్ సైనిక స్థావరంపై తీవ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అయితే, ఇరాక్ సైన్యం దాడులను తిప్పికొట్టింది. హెలికాప్టర్ గన్‌షిప్‌లు సైన్యానికి అండగా నిలిచాయి. ఈ పోరులో సుమారు 20 మంది ఐఎస్ తీవ్రవాదులు హతమయ్యారని సైన్యం వెల్లడించింది. ఇరాక్, సిరియా సరిహద్దుల్లో ఐఎస్ తీవ్రవాదుల కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు మే 29 నుంచి సైన్యం ప్రత్యేక చర్యలు ప్రారంభించింది.

ఇరాక్ ఎంబసీపై కారు బాంబు దాడి

అఫ్గానిస్తాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. కాబూల్‌లోని ఇరాక్ ఎంబసీ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకొని కారు బాంబు పేల్చారు. సెంట్రల్ కాబూల్‌లోని ఇరాక్ రాయబార కార్యాలయం ఎదుట సోమవారం కారు బాంబు ప్రయోగించిన తీవ్రవాదులు అనంతరం కార్యాలయ భవనంలోకి చొచ్చుకొని వెళ్లి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఏదైనా ప్రాణ నష్టం సంభవించిందా అన్నది అధికారులు స్పష్టం చేయలేకపోతున్నారు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం కూడా కాల్పుల శబ్దం వినిపిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ దాడికి తమదే బాధ్యత అని ఐసిస్ ప్రకటించుకుంది.

మౌనం వీడిన నితీశ్... 'భరించలేకపోయా'

పాట్నా : ప్రధాని నరేంద్ర మోడీపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రశంసల వర్షం కురిపించారు. మోడీ పెద్ద నాయకుడని, ఆయనను ఓడించేవారే ఇప్పట్లో లేరని అన్నారు. అలాగే, బీహార్‌లో జరిగిన పరిణామాలపై ఎట్టకేలకు నితీశ్ కుమార్ మౌనం వీడారు. మహాకూటమి బద్ధలయిన తరువాత తొలి సారి ఆయన దాని గురించి నోరు విప్పారు. ఇక ఓపిక పట్టలేని పరస్థితి ఏర్పడడం వల్లే తాను ఆర్జేడీ నుంచి దూరంగా జరగాల్సి వచ్చిందని అన్నారు. అప్పటి వరకు చాలా విషయాలను భరించానని, అలాంటి పరిస్థితిని ఇక ఏ మాత్రం కొనసాగించడం వీలు కాకపోవడం వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఆర్జేడీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్ అనూహ్యంగా తమ బంధానికి గుడ్‌బై చెప్పిన ఆయన బీజేపీతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నుంచి పొరుగు పార్టీల నుంచి పలు రకాలుగా విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'మహాఘట్‌బంధన్‌తో సహా నేను ప్రతి ఒక్కటి సహనంతో భరిస్తూ వచ్చాను. కానీ, చివరకు విడిపోవడం తప్ప వేరే మార్గం కనిపించలేదు' అని నితీశ్ చెప్పారు. తాను ఎవరినీ రాజీనామా చేయాలని అడగలేదని, అయితే, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌పై వచ్చిన అవినీతి ఆరోపణల విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని మాత్రం లాలూ ప్రసాద్ యాదవ్‌ను



కోరానని చెప్పారు. కానీ, ఈ విషయంలో వారు సంసిద్ధత వ్యక్తం చేయలేదని అన్నారు. ఇప్పటి వరకు ఏ మాత్రం అవినీతిని భరించలేని తాను తేజస్వీ విషయంలో తన నిబంధనలతో ఎలా రాజీ పడాలని తనను తాను ప్రశ్నించుకున్నానని తెలిపారు. తన ఓపిక నశించడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తా కథనాలు వెలువరించిన మీడియాకు ధన్యవాదాలని నితీష్ తెలిపారు.

కన్నడ భాషను కించపరిస్తే ఊరుకునేది లేదు

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



బెంగళూరు : కర్నాటక రాష్ట్రానికి వచ్చేవారు తమ సంస్కృతికి అలవాటు పడాలే కానీ కించపరచకూడదని, అలా చేస్తే ఊరుకునేది లేదని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ఆ రాష్ట్ర అధికార కాంగ్రెస్ ప్రభుత్వం యూట్యూబ్‌లో పోస్ట్ చేసిన 14 నిమిషాల వీడియోలో ఆయన ఈ మాటలు అన్నారు. ఈ వీడియోలో కన్నడ ప్రజల నాయకుడిగా సిద్ధరామయ్యను చూపించారు. 'మా పొరుగు రాష్ట్రాల ప్రజలను మేం సోదరుల్లా భావిస్తాం. అది మా బాధ్యత. అలా అని మా భాష, నీరు, భూమిని కించపరిస్తే ఊరుకుంటామని అనుకోవద్దు. మన భాష పట్ల కన్నడిగులంతా గర్వపడాలి' అని సిద్ధరామయ్య వీడియోలో పేర్కొన్నారు. భాషపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఉండే గౌరవాన్ని వ్యక్తం చేయడానికే 'కర్నాటక నమ్మ హెమ్మె (కర్నాటక, మా గౌరవం)' అనే పేరుతో ఈ వీడియోను రూపొందించినట్లు ప్రసార మంత్రిత్వశాఖ అధికారులు తెలియజేశారు.

ట్రంప్‌తో సెల్ఫీలు దిగాను... మా ఆయన వదిలేశాడు

చీర్ లీడర్ వెల్లడి



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో దిగిన సెల్ఫీలు తన కాపురాన్ని కూల్చాయని బాధపడుతోంది ఓ చీర్ లీడర్. ఆయనపై అభిమానంతో సెల్ఫీలు దిగితే, తన భర్తతో గొడవలు వచ్చాయని వాపోయింది. ఇంకాస్త లోతైన సమాచారానికి వెళితే, గతంలో అమెరికన్ ఫుట్‌బాల్ జట్టు మియామి డాల్ఫిన్స్‌కు చీర్ లీడర్‌గా పని చేసిన లిన్ అనే యువతి, ఫ్లోరిడాకు చెందిన డేవ్ రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. అధ్యక్షుడు కాక ముందు నుంచే లిన్‌కు డొనాల్డ్ ట్రంప్ అంటే ఎంతో ఇష్టం. తన పెంపుడు కుక్కకు ట్రంప్ కూతురు ఇవాంకా పేరు పెట్టుకుని ముద్దుగా సాకేది. ఇక ట్రంప్ అధ్యక్షుడైన తరువాత కూడా పలు మార్లు ఆయన్ను కలిసి సెల్ఫీలు దిగింది. ట్రంప్‌ను తన భార్య పదేపదే కలవడం డేవ్‌కు ఇష్టం లేకపోగా, తరచు వారి మధ్య గొడవలు జరిగేవి. దీంతో ఇద్దరూ కోర్టుకు ఎక్కగా, విడాకులు మంజూరయ్యాయి. తాము విడిపోవడానికి కారణం ట్రంపేనని అంటోంది లిన్.

ఇండియాలో తొలిసారి

- 'సూసైడ్ సెల్ఫీ' కావాలని ఆన్‌లైన్ గేమ్‌లో టాస్క్
- ఆలోచించకుండా దూకేసిన ముంబయి బాలుడు మృతి

ముంబయి : ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, క్లిష్టతరమైన టాస్క్‌లు ఇస్తూ, ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకున్న అండర్‌గ్రౌండ్ ఆన్‌లైన్ గేమ్ 'బ్లూ వేల్' ఆడుతూ, అందులో 'సూసైడ్ సెల్ఫీ' టాస్క్ కోసం నాలుగు అంతస్తుల భవంతిపై నుంచి దూకేశాడో తొమ్మిదో తరగతి బాలుడు. ఈ ఘటన ముంబయిలో జరగగా, ఇండియాలో ఇటువంటి సంఘటన జరగడం ఇదే తొలిసారని పోలీసు వర్గాలు వెల్లడించాయి. మరిన్ని వివరాల్లోకి వెళితే, ముంబయి అంధేరీ ప్రాంతంలో 14 ఏళ్ల బాలుడు ఈ గేమ్‌ను ఆడుతున్నాడు. దీన్ని లోడ్ చేసుకున్న వారు 50 టాస్క్‌లను పూర్తి చేస్తూ, అందుకు సంబంధిం చిన సెల్ఫీలను అప్‌లోడ్ చేస్తుండాలి. భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవాలని ఓ టాస్క్‌లో చెప్పడంతో, ఎంత మాత్రమూ ఆలోచించకుండా సదరు బాలుడు దూకేశాడు. ఘటన స్థలికి చేరుకుని విచారణ చేపట్టిన పోలీసులు కేవలం గేమ్ కారణంగా బాలుడు మరణించాడా? లేక ఇతర కారణాలు ఉన్నాయా? అన్న విషయాలు తెలియాల్సి ఉందని చెప్పారు. కాగా, ఈ గేమ్‌ను ఓ రష్యన్ తయారు చేసి నిర్వహిస్తుండగా, అతన్ని అరెస్ట్ కూడా చేశారు. ఈ గేమ్ ఆడుతూ పలు దేశాల్లో ఎంతో మంది ప్రాణాలను కోల్పోయారు. ఇండియాలో 'బ్లూ వేల్' ఆడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని, దీనిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టామని పోలీసు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.


బిజెపి అధ్యక్షుడిగానే ఉంటా

- మంత్రి పదవిపై స్పష్టత ఇచ్చిన అమిత్ షా
- కేంద్ర కేబినెట్‌లోకి అమిత్ షా
- రక్షణ మంత్రిగా బీజేపీ అధ్యక్షుడు?
- 44 మంది ఎమ్మెల్యేలను రిసార్ట్‌లో ఎందుకు పెట్టారు?
- కాంగ్రెస్‌ను నిలదీసిన అమిత్ షా

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా అమిత్ షా కేబినెట్‌లోకి వస్తారంటూ వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడిగా తాను చాలా సంతృప్తిగా ఉన్నానని, ఇలాగే కొనసాగాలనుకుంటున్నానని ఆయన స్పష్టం చేశారు. రాజ్యసభకు ఎన్నికైనా కూడా ఇదే పదవిలో ఉండడానికి ఇష్టపడతానని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆయనకు మంత్రివర్గంలో కీలకమైన రక్షణ శాఖ మంత్రి పదవిని ఇస్తారని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. గుజరాత్ నుంచి అమిత్ రాజ్యసభకు పోటీ చేస్తున్న నేపథ్యంలో ఈ వార్తలు వచ్చాయి. అలాగే కేశవ్ ప్రసాద్ మౌర్య మీద వస్తున్న ఊహాగానాలకు కూడా ఆయన తెర దించారు. కేశవ్ కూడా యూపీ ఉప ముఖ్యమంత్రి పదవిలోనే కొనసాగుతాడని స్పష్టం చేశారు. దీంతో గుజరాత్ ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను, బీహార్ మహాకూటమి విచ్ఛిన్నం గురించి వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. నితీశ్ రాజీనామా చేసిన తరువాతే బిజెపి ఆయనకు మద్దతు ఇచ్చిందని అమిత్ షా స్పష్టం చేశారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా త్వరలో కేంద్ర కేబినెట్‌లో చేరబోతున్నారా? రక్షణ శాఖ మంత్రి పదవి కూడా ఆయనకు సిద్ధంగా ఉందా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది. గుజరాత్ నుంచి ఐదు సార్లు శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన ఆయన అదే గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కానున్నారు. అనంతరం అక్కడి నుంచి కేంద్ర మంత్రి పదవిని అధిష్ఠించనున్నట్టు తెలుస్తోంది. షాకు హోమ్ శాఖ, లేదంటే రక్షణ శాఖ మంత్రి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. ఆయనకు పదవి కట్టబెట్టేందుకే రాజ్యసభకు తీసుకువస్తున్నట్లు ఢిల్లీ నేతల భోగట్టా. మరో వైపు గుజరాత్ నుంచే రాజ్యసభకు ఎన్నిక కానున్న స్మృతి ఇరానీకి సమాచార, ప్రసార శాఖల మంత్రిగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించే అవకాశం కనిపిస్తోంది.


కాంగ్రెస్ పార్టీపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ధ్వజమెత్తారు. గుజరాత్‌లోని 44 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు బెంగళూరుకు తరలించిందని, రిసార్ట్‌లో పెట్టి ఎందుకు తాళం వేసిందని ఆయన ప్రశ్నించారు. సొంత ఎమ్మెల్యేలను కూడా ఆ పార్టీ ఎందుకు స్వేచ్ఛగా తిరగనివ్వడం



లేదనిఆయన అడిగారు. గుజరాత్‌లోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ అక్రమంగా కొనుగోలు చేస్తోందని, రాజ్యసభ ఎన్నికలు ముంచుకు వస్తున్న తరుణంలో తమను దెబ్బ తీసేందుకు ఈ పని చేస్తోందని కాంగ్రెస్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్కరు ఎవరికి వారే ప్రధానిగా భావించుకుంటారని, కానీ, ఏ ఒక్కరినీ ప్రధానిని చేసే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి ఉండదని అమిత్ షా ఎద్దేవా చేశారు.

ముస్లిం మంత్రి నోట 'జై శ్రీరామ్'

తరువాత క్షమాపణలు చెప్పిన మంత్రి



పాట్నా : తమ నేత తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఆనందంలో ఓ ముస్లిం మంత్రి 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలను ముస్లిం మత పెద్దలు తప్పు పట్టారు. ఆయణ్ని ఇస్లాం నుంచి బహిష్కరిస్తూ ఫత్వా జారీ చేశారు. ఇక చేసేది లేక సదరు మంత్రి క్షమాపణలు కోరారు. బీహార్ ముఖ్యమంత్రి పదవికి నితీశ్ రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ మద్దతుతో తిరిగి ముఖ్యమంత్రి ఎన్నికైన సందర్భంగా జేడీ (యూ)కు చెందిన ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ అందరితో కలిసి 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేశాడు. అంతే కాకుండా హిందువులు చేతికి వేసుకునే కంకణాలను ధరించి మీడియాకు చూపించారు. ప్రజల మంచి కోసం ఏ పని చేయడానికైనా సిద్ధమని చెప్పారు. దీంతో నితీశ్ మంత్రివర్గంలో ఖుర్షీద్‌కు మైనారిటీ శాఖ మంత్రిగా పదవి దక్కింది. కానీ ఆయన చేతలను ముస్లిం మత పెద్దలు తప్పుబట్టారు. పలు మాటలతో విమర్శించారు. ఈ సమస్యను జటిలం చేయడం ఇష్టం లేక ముఖ్యమంత్రి నితీశ్ సలహా మేరకు ఖుర్షీద్ క్షమాపణలు తెలిపారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
1 ఆగస్టు 2017

సూర్య స్పోర్ట్స్

నెట్టింటి అభిమానిపై జ్వాల ఆగ్రహం



ముంబై : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ క్రీడాకారిణి గుత్తా జ్వాల... ఓ అభిమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొద్దిరోజుల క్రితం జ్వాల ఓ వీడియోను తన ట్విటర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ వీడియోలో జ్వాల తన సోదరితో కలిసి పాట పాడుతూ ఉండగా... వారి తల్లి ఇన్ని గుత్తా కూడా వీడియోలో కనిపిస్తారు. తాజాగా ఓ అభిమాని మీ తల్లి చైనా నుంచి వచ్చారు కనుకే... మీరు ఎల్లప్పుడూ ప్రధాని నరేంద్ర మోడీ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారు కదా? అని ప్రశ్నించారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచింది. జ్వాల తీవ్ర ఆగ్రహంతో 'ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకో' అని ఘాటుగా సమాధానం ఇచ్చారు. నీపై ఉన్న గౌరవం పోయింది. ఇకపై నా నుంచి నీకు ఎలాంటి సమాధానం లభించదు. నువ్వు ఏదైనా అడగదలుచుకుంటే నేరుగా ప్రశ్నించు. మన మధ్య సంభాషణల్లో నా తల్లిదండ్రుల గురించి ప్రస్తావన తీసుకువస్తే... నాలో మరో కోణాన్ని చూస్తావు. గుర్తుపెట్టుకో అని పేర్కొన్నారు. జ్వాల తల్లితో కలిసి ఉన్న వీడియోను పోస్టు చేసినప్పటి నుంచి పలువురు నెటిజన్లు... యాంటీ మోడీ, యాంటీ నేషనల్ అంటూ జ్వాలను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.



మైమైతియాలిని చైనా ప్రోడక్ట్...

- అతన్ని ఓడించేందుకు 45 సెకన్లు చాలు
- భారత్ ప్రొ బాక్సర్ విజేందర్ సంచలన వ్యాఖ్యలు

ముంబై : ఎన్నో విమర్శల మధ్య ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో అడుగుపెట్టిన భారత్ స్టార్ బాక్సర్ విజేందర్ సింగ్ ఈ నెల 5న జరుగనున్న బిగ్‌బైట్ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశాడు. "నేను తలపడనున్న ప్రత్యర్థి ఎంతకైనా... చైనా ఉత్పత్తి కాదా..? అతన్ని ఓడించేందుకు కేవలం 45 సెకెండ్లు చాలు" అని అన్నాడు.

అది చైనా ఉత్పత్తి కదా

ప్రత్యర్థిని 45 సెకన్లలో ఓడించేందుకు ప్రయత్నిస్తా. ఎందుకంటే చైనా ఉత్పత్తులు ఎక్కువ కాలం మన్నికగా ఉండవు మరి! అని విజేందర్ అన్నాడు. డబ్ల్యూబీవో ఆసియా పసిఫిక్ మిడిల్ వెయిట్ ఛాంపియన్ విజేందర్ గెలుపోటముల రికార్డు 8-0. డబ్ల్యూబీవో ఓరియెంటల్ సూపర్ మిడిల్ వెయిట్ ఛాంపియన్ జుల్ఫికర్ మైమైతియాలి సైతం ఓటమి ఎరుగని వీరుడే. దీంతో వీరిద్దరూ తలపడే పోరుపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఈ ఫైట్‌లో ఎవరో ఒక్కరే గెలుస్తారు కాబట్టి తొలి ఓటమి ఎవరికి ఎదురవుతుందని బాక్సింగ్ ప్రియుల్లో ఆసక్తి మొదలైంది.

రెండో టెస్టుకు చండీమాల్!

కొలంబో : భారత్‌తో టెస్టు సీరీస్‌కు ముందే శ్రీలంక గాయాల బారిన పడింది. తొలి టెస్టుకు ముందే ఇద్దరు కీలక ఆటగాళ్లు దూరం కాగా... మ్యాచ్ జరుగుతున్న క్రమంలో కూడా పలువురు శ్రీలంక ఆటగాళ్లు గాయపడిన సంగతి తెలిసిందే. అంతేదుకు ఘోర పరాజయం పాలవుతున్న క్రమంలో కూడా... గాయాల కారణంగా ఇద్దరు ఆటగాళ్లు బ్యాటింగ్ కూడా చేయలేకపోయారు. టెస్టు ప్రారంభానికి ముందే ఆ జట్టు సారథి దినేశ్ చండీమాల్ అనారోగ్యంతో దూరమయ్యాడు. న్యుమోనియాతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అయితే తాజాగా... అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్న చండీమాల్ రెండో టెస్టులో ఆడేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆగస్టు 3న ప్రారంభం కానున్న రెండో టెస్టుకు కొలంబో ఆతిథ్యమివ్వనుంది. ఈ సందర్భంగా శ్రీలంక క్రికెట్ జట్టు మేనేజర్, సెలెక్టర్ ఆసంక గురుసిన్హా మాట్లాడుతూ... తదుపరి టెస్టులో ఆడేందుకు దినేశ్ చండీమాల్ సిద్ధమౌతున్నాడు. గత రెండు రోజుల నుంచి బ్యాటింగ్ సాధన చేస్తున్నాడు. చండీమాల్ స్థానంలో బాధ్యతలు అందుకున్న రంగన హెరాత్ గాయం కారణంగా రెండో టెస్టులో ఆడేది... లేనిదీ అనుమానమేనని అన్నారు. తొలి టెస్టులో వేలికి గాయం కారణంగా హెరాత్ బ్యాటింగ్‌కి దిగలేకపోయిన విషయం తెలిసిందే. తదుపరి టెస్టు ప్రారంభానికి సమయం ఉండటంతో... హెరాత్ ఆడేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

నా తండ్రే విమర్శకుడు



నిలకడైన బ్యాటింగ్‌పై పుజారా కామెంట్

గాలె : భారత క్రికెటర్ ఛతేశ్వర పుజారా అరుదైన ఘనతకు చేరువయ్యాడు. 3 మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక మధ్య కొలంబోలో ఆగస్టు 3 నుంచి రెండో టెస్టు ప్రారంభంకానుంది. ఈ టెస్టు పుజారాకి 50వది కావడం విశేషం. ఇరు జట్ల మధ్య గాలెలో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో పుజారా అద్భుతంగా ఆడి 153 పరుగులు సాధించాడు. ఈ టెస్టులో భారత్ ఆతిథ్య లంకపై 304 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. సౌరాష్ట్ర రంజీ మాజీ ఆటగాడు అరవింద్ పుజారా కుమారుడు ఛతేశ్వర పుజారా. 50వ టెస్టు ఆడబోతున్న పుజారా తన క్రికెట్ కెరీర్‌లోని అనుభవాలను ఇటీవల పంచుకున్నాడు. నా ఆటతీరు వివరించడంలో నా తండ్రే నాకు మంచి విమర్శకుడు. ఆట పట్ల అతను ఎంతో అంకిత భావం కలవాడు. కొన్నిసార్లు నా పట్ల కఠినంగా వ్యవహరించేవాడు. అప్పుడు ఎందుకు అంత కఠినంగా వ్యవహరించేవాడో అర్థమయ్యేది కాదు. ఇప్పుడు అర్థమౌతోంది. మేము ఎల్లప్పుడు ఆట గురించే చర్చించుకుంటాం. చివరికి ఏదో ఒక నిర్ణయానికి వస్తాం అని తెలిపాడు. అనంతరం తన క్రికెట్ కెరీర్ గురించి మాట్లాడుతూ.. సుదీర్ఘ ప్రయాణం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నా. దేశం తరఫున త్వరలో 50వ టెస్టు ఆడబోతున్నాను. ఎంతో గర్వంగా ఉంది. ఈ ప్రయాణంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నాను. కానీ, ఇప్పుడు రాణిస్తోన్న తీరుతో వాటన్నింటినీ మర్చిపోగలిగాను. 50వ టెస్టులో మరిన్ని ఎక్కువ పరుగులు సాధించేందుకు ప్రయత్నిస్తా అని పుజారా అన్నాడు.

2011 కఠినంగా సాగింది

నా కెరీర్‌లో 2011 ఎంతో కఠినమైనది. గాయం కారణంగా ఆరు నెలలు దూరమయ్యా. ఆ తర్వాత వెంటనే జట్టులోకి రాలేకపోయా. అలా సుమారు ఏడాది పాటు క్రికెట్‌కి దూరంగా గడిపా. ఆ ఏడాది నాకు ఎంతో కష్టంగా గడిచింది. గాయాల కారణంగా ఆటకు దూరమైన సమయంలో మన ఆటలోని రిథమ్ మారిపోతోంది. తిరిగి దాన్ని సంపాదించుకోవాలంటే చాలా సమయం పడుతోంది. నా విషయంలో అదే జరిగింది అని పుజారా వివరించాడు. 2015లో శ్రీలంకపై శతకం సాధించడంతో నా కెరీర్ మొత్తం మారిపోయింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్‌లోనూ పరుగులు రాబట్టాను. దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాక నాలో పట్టుదల పెరిగింది. సులువుగా పరుగులు సాధించగలుగుతున్నాను. ఒక్కోసారి మార్పులకు అనుగుణంగా ఆడాల్సి ఉంటుంది. అలాంటప్పుడు మన ఆటలోనూ మార్పు ఉండాలి. దేశవాళీ క్రికెట్‌లో ఆ విధంగా ప్రయోగాలు చేశా. అదే నాకు ఇప్పుడు కలిసి వచ్చింది అన్నాడు.

ద్రవిడ్‌ని సంప్రదించా

కొన్ని మార్పులు చేస్తూ నా ఆటతీరును మార్చుకున్నాను. దీని గురించి రాహుల్ ద్రవిడ్‌తో చర్చించా. అతను నా బ్యాటింగ్ శైలిని అలాగే కొనసాగించమన్నాడు. ఆటపై పట్టు సాధించు. బాగా సాధన చేయమనే సలహా ఇచ్చాడు. ఆట కోసం కష్టపడటం సచిన్, ద్రవిడ్ నుంచే నేర్చుకున్నా. యువ ఆటగాళ్లకు వారు ఎంతో స్ఫూర్తినిస్తారు అని పుజారా తెలిపాడు.

అదో మధురమైన ఇన్నింగ్స్

హైదరాబాద్ వేదికగా న్యూజిలాండ్‌పై శతకం సాధించాను. అదే నా మొదటి శతకం. ఆ అనుభూతిని మర్చిపోలేను. అలాగే ఇటీవల బెంగళూరులో ఆసీస్‌పై జరిగిన టెస్టులో 92 పరుగులు చేశాను. మ్యాచ్ విజయానికి ఈ పరుగులు ఎంతో అవసరమయ్యాయి.

దక్షిణాఫ్రికా టూర్ ఎంతో స్పెషల్

నా మొదటి పర్యటన దక్షిణాఫ్రికా. ఇది ఎంతో ప్రత్యేకం. 2011లో దక్షిణాఫ్రికాపై అరంగేట్రం చేశాను. డేల్ స్టెయిన్, మోర్నీ మార్కెల్‌ను ఎదుర్కోవడం నా కెరీర్‌లో ఎంతో కఠినమైనది. 2013లో మళ్లీ దక్షిణాఫ్రికా వెళ్లాను. అప్పటికి పరిస్థితులు అన్ని మారిపోయాయి.

ఇంతటి అభిమానమా..!

సొంతగడ్డపై తమకు లభించిన స్వాగతంపై హర్మన్ స్పందన



మోగా : మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భారత్ ఫైనల్ చేరుకోవడంలో కీలక పాత్ర పోషించిన హర్మన్‌ప్రీత్ కౌర్ ఇంగ్లాండ్ పర్యటన ముగించుకుని స్వదేశం చేరుకున్న తరువాత తన సొంతింటికి చేరుకుంది. పంజాబ్‌లోని మోగాలో ఆమెకు ఊహించని విధంగా ఘనస్వాగతం లభించింది. మోగా శివారులో నివసించే హర్మన్ కుటుంబం ఆమె రాక కోసం ఎంతగానో ఎదురుచూసింది. హర్మన్ వచ్చిన అనంతరం సోదరుడు గుర్జీందర్ ఆమెను ప్రేమతో కౌగిలించుకున్నాడు. అన్నాయ్యా... ఎలా ఉన్నావు అంటూ హర్మన్ అతన్ని ఆప్యాయంగా పలకరించింది. అనంతరం కుటుంబసభ్యులతో హర్మన్ సరదాగా గడిపింది. ఈ సందర్భంగా హర్మన్ మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ ఈ తరహాలో నాకు స్వాగతం దక్కలేదు. నా సారథ్యంలో ఆసియా కప్ (టీ20 టోర్నీమెంట్) గెలిచిన సమయంలో కూడా ఇంత స్పందన లేదు. నాకు అంతా కొత్తగా ఉంది. అభిమానులు బ్రహ్మరథం పడతారని నేను అసలు వూహించలేదు. ఇప్పుడు చాలా గర్వంగా ఉంది. నా సొంత గ్రామంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమాన్ని నేనెప్పటికీ మర్చిపోలేను. విమానాశ్రయం నుంచి మోగా వచ్చే దారిలో పలువురు నన్ను గుర్తుపట్టారు. నా వాహనాన్ని ఆపి సెల్ఫీలు దిగాలని కోరారు. ఇప్పుడు నన్ను అందరూ గుర్తుపడుతున్నారు. మోగాలో ఉంటూ ఎన్నో టోర్నీలు ఆడాను. కానీ ఎన్నడూ ఇలా లేదు. ఇలాంటి అనుభూతి నా ఒక్కదానికే కాదు. ప్రపంచకప్ ఆడి వచ్చిన మహిళా క్రికెటర్లందరూ ఇలాంటి అనుభూతినే పొందుతున్నారు. చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం నా దృష్టి అంతా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్‌పైనే. దీన్ని మేము గెలవాలి. ఇది మా కల అని హర్మన్ వివరించారు. హర్మన్‌ను చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు.

హర్మన్ రాకను పురస్కరించుకుని స్థానికులు, రాజకీయ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రపంచకప్ టోర్నీలో భాగంగా సెమీఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆసీస్‌పై హర్మన్ 171 పరుగులతో అజేయంగా నిలిచి భారత ఫైనల్ చేరడంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అనంతరం ఫైనల్లో ఆతిథ్య ఇంగ్లాండ్ చేతిలో 9 పరుగుల తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. ఫైనల్లో ఓడిపోయినప్పటికీ మిథాలీ సేన అద్భుత పోరాట ప్రదర్శన కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది.

చెక్ బాక్సింగ్‌లో ఐదు స్వర్ణాలు





న్యూఢిల్లీ : భారత బాక్సర్లు పసిడి పంట పండించారు. చెక్ రిపబ్లిక్‌లో జరిగిన 48వ గ్రాండ్ ప్రి ఉస్తీ నద్ లబెమ్ టోర్నీలో ఐదు స్వర్ణాలు, రెండు రజతాలతో పాటు ఒక కాంస్య పతకం కూడా భారత్ ఖాతాలో చేరాయి. ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత శివ థాప (60 కిలోలు), కామన్వెల్త్ స్వర్ణ విజేత మనోజ్ కుమార్ (69 కిలోలు), అమిత్ ఫంగల్ (52 కిలోలు), గౌరవ్ బిధురి (56 కిలోలు), సతీశ్ కుమార్ (91 కిలోలు) వారి వారి విభాగాల్లో బంగారు పతకాలు కైవసం చేసుకొన్నారు. కవిందర్ బిష్ట్ (52 కిలోలు), మనీశ్ పన్వర్ (81 కిలోలు) రజత పతకాలు సాధించారు. సుమిత్ సంగ్వాన్ (91 కిలోలు) కాంస్యం కైవసం చేసుకున్నారు. శివ థాప ఫైనల్ పోరులో స్లొవేకియా బాక్సర్ ఫిలిప్ మెస్‌జరాస్‌ను 5-0తో తేడాతో చిత్తుచేశాడు. మనోజ్ కుమార్ సైతం 5-0 తేడాతో స్థానిక ఆటగాడు డేవిడ్ కొత్రక్‌ను చిత్తు చేశాడు. కేంద్ర క్రీడల మంత్రి విజయ్ గోయెల్ విజేతలను అభినందించారు.

అప్పట్లో రైనాను, ఇప్పుడు కోహ్లీని ముద్దాడా



కొలంబో : ఎక్కడ భారత క్రికెట్ మ్యాచ్ జరిగినా.. ఆ స్టేడియంలో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తూ క్రీడాకారులు, అభిమానులను ఉత్సాహపరుస్తాడు సుధీర్ గౌతమ్. తాజాగా భారత్-శ్రీలంక మధ్య ముగిసిన తొలి టెస్టులో భారత జాతీయ పతాకాన్ని చేతపట్టుకుని సుధీర్ ఎలా దర్శనమిచ్చాడో.. అదే రీతిలో శ్రీలంక తరఫున పెర్సీ అబేశేఖర ఆ దేశ జాతీయ జెండాతో కన్పించాడు. అంకుల్ పెర్సీగా అతను అభిమానులకు సుపరిచితమే. 81 ఏళ్ల పెర్సీకి భారత క్రికెట్ జట్టు సారథి కోహ్లీ అంటే ఎనలేని ప్రేమ. తాజాగా భారత జట్టు శ్రీలంకలో పర్యటనలో తొలి విజయం సాధించడంతో పెర్సీ సంబరపడిపోయాడు. అంతేకాక తన పుట్టిన రోజుకి ఒక రోజు ముందే తన అభిమాన క్రికెటర్ కోహ్లీ నుంచి పెర్సీ అద్భుతమైన కానుకను అందుకున్నాడు. ఆదివారంతో ముగియాల్సిన టెస్టు ఒక రోజు ముందు శనివారానికే ఫలితం వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా పెర్సీ.. కోహ్లీని ముద్దాడిన విషయాన్ని అభిమానులతో పంచుకున్నాడు. గాలెలో మ్యాచ్ అనంతరం కోహ్లీ, శిఖర్ ధావన్ నా వద్దకు వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాదు కోహ్లీ ఎంతో ఆప్యాయంగా నా ఎడమ బుగ్గపై ముద్దు పెట్టాడు. అనంతరం నేను కోహ్లీ రెండు బుగ్గలపై ముద్దు పెట్టాను. నాకు 81 సంవత్సరాలు అంటే కోహ్లీ నమ్మలేకపోయాడు. నిజమేనా అని ప్రశ్నించాడు. అప్పుడు నేను వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు సర్ గ్యారీ సోబెర్స్ కంటే రెండు రోజులు మాత్రమే చిన్న వాడిని అని చెప్పాను. నేను కోహ్లీని ముద్దాడుతుంటే... మైదానంలో ఉన్న అభిమానులు నవ్వులు చిందించారు అని పెర్సీ వివరించాడు. 2015లో భారత జట్టు లంకలో పర్యటించిన సమయంలో ఒక రోజు బాగా వర్షం వచ్చింది. వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాత కోహ్లీ, రోహిత్ శర్మ నన్ను తమ డ్రస్సింగ్ రూమ్‌కి ఆహ్వానించారు. ఐసీసీ నుంచి కొన్ని నిబంధనలు అమల్లో ఉన్నందున వారి వద్దకు నేరుగా వెళ్లలేకపోయా. అనంతరం బీసీసీఐ, లంక బోర్డు కలగజేసుకోవడంతో నేను వారిని కలుసుకోగలిగా. ఆ రోజు డ్యాన్స్ చేస్తూ చాలా ఎంజాయ్ చేశాం. నా డ్యాన్స్ చూసి కోహ్లీ పగలబడి నవ్వాడు. ఆ సమయంలో సురేశ్ రైనాను ముద్దాడాలని కోరారు. డ్యాన్స్ మధ్యలో రైనాను నా వద్దకు తీసుకురావడంతో అతన్ని ముద్దాడాను అని పెర్సీ తెలిపాడు.

ఒలింపిక్స్‌లో క్రికెట్ : మోకాలడ్డుతున్న బీసీసీఐ



న్యూఢిల్లీ : విశ్వక్రీడా వేదిక ఒలింపిక్ క్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టాలని ఐసీసీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. అయితే అందుకు ప్రపంచ క్రికెట్‌కు పెద్దన్నగా వ్యవహరించే బీసీసీఐ మాత్రం ఆ ప్రయత్నాలను సాగనీయడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వార్తలు బీసీసీఐ వర్గాల నుంచే వినిపిస్తున్నాయి. ఓవైపు ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలని ఐసీసీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. ఐతే అన్ని అగ్రశ్రేణి జట్లు, ఆటగాళ్లు ఆడితేనే ఈ అంశం పరిశీలిస్తామని అంతర్జాతీయ ఒలింపిక్ మండలి (ఐఓసీ) బదులిచ్చింది. దీంతో ఈ ప్రతిపాదనను ఎప్పట్నుంచో వ్యతిరేకిస్తున్న బీసీసీఐని ఒప్పించాలని ఐసీసీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. క్రికెట్ ఒలింపిక్ క్రీడ కాదన్నది బీసీసీఐ అభిమతం. ఐసీసీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా బీసీసీఐ మద్దతు తప్పనిసరి. సెప్టెంబర్‌లోగా బిడ్ వస్తే కానీ కొత్త క్రీడల గురించి ఐవోసీ పరిశీలించదు. ఈ నేపథ్యంలో తమకు సహకరించాలని ఐసీసీ కోరుతున్నా భారత్ మాత్రం ఆ విషయంలో ఆసక్తి కనబర్చడం లేదు. ఒలింపిక్స్‌లో క్రికెట్ సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని బీసీసీఐ పాలకుల కమిటీ అధినేత వినోద్ రాయ్ సీఈవో రాహుల్ జోహ్రీని కోరారు. పాలనాధికారుల నుంచి ఆయన అభిప్రాయాలు కోరగా ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెడితే ఐఓసీ చెప్పినట్టే నడుచుకోవాలని, బీసీసీఐకి పూర్తి స్వేచ్ఛ ఉండదని చెప్పినట్టు తెలిసింది. గడువు దగ్గర పడుతుండటంతో ఏం జరుగుతుందో చూడాలి మరి!

శాప్ ఎండీని మర్యాదపూర్వకంగాకలిసిన క్రికెటర్ కల్పన



విజయవాడ, సూర్యప్రతినిధి : భారత మహిళా క్రికెట్ తాజా మాజీ వికెట్ కీపర్ రావి కల్పన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)వీసీ అండ్ ఎండీ ఎన్ బంగారు రాజును సోమవారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. స్వతహాగా క్రికెట్‌టరైన శాప్ ఎండీ బంగారురాజు ,ఆంధ్రప్రదేశ్, పైగా విజయవాడ అమ్మాయి అందులోనూ భారత జట్టు వికెట్ కీపర్‌గా ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉన్న కల్పనతో కొద్ది సేపు ముచ్చటించారు. ప్రస్తుత పెరఫార్మెన్స్ ఎలాఉంది నీప్లేస్‌లో భారత్ జట్టులో ప్రస్తుతం ఎవరు వికెట్ కీపింగ్ చేస్తున్నారు,ఎక్కడ ఉద్యోగం చేస్తున్నావంటూ యోగ క్షేమాలు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·